27-6Pg1exHMNWJQEBPRCK.qxd OK:27-6Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 7:49 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

27-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 148 పేజీలు: 12 వెల: 6.50

ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల 2లో

కేజ్రివాల్‌కు మూడు రోజుల సిబిఐ కస్టడీ 4లో



బుధవారం స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాను అభినందిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో రాహుల్, కిరణ్ రిజుజు ఉన్నారు.

## స్పీకర్‌గా ఓంబిర్లా 2.0

### మూజువాణి ఓటుతో బిర్లా ఎన్నికైనట్లు ప్రకటించిన ప్రోటెం స్పీకర్

### ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్ సహా అందరి అభినందనలు అందుకున్న ఓంబిర్లా

**న్యూఢిల్లీ,జూన్ 26:** 18వ లోక్‌సభ స్పీకర్‌గా బిజెపి ఎంపి ఓం బిర్లా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంనుంచి అప్రతిహతంగా ఎన్నికవుతూ వస్తున్న ఓంబిర్లా రెండోసారి స్పీకర్‌పదవిని చేపట్టారు. బుధవారంజరిగిన ఎన్నికలప్రకియలో ఇండియా కూటమి అభ్యర్థిపై ఆయన ఘన విజయం సాధించారు. >>2

ఎమర్జెన్సీపై రగడ
లోక్‌సభ నేటికి వాయిదా 2లో

## పేదరిక నిర్మూలన కుప్పం నుంచే శ్రీకారం

### సాధారణ ప్రభుత్వం, సమర్థవంతమైన పాలనే నా విధానం

### అధికారులు భౌతిక, వాస్తవ పని విధానాలకు సిద్ధపడాలి

### చిత్తూరు జిల్లా ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు

**కుప్పం, జూన్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుడుతున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్తూరు జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం నియోజకవర్గ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని గ్రామం, పేదరికం లేని మండలం పేదరికం లేని నియోజకవర్గంగా కుప్పాన్ని ముందుగా తయారు చేస్తామన్నారు. ఇందుకు ఓ ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సాధారణ ప్రభుత్వం, సమర్థవంతమైన పాలనే తన విధానమని స్పష్టం చేశారు.

గత పాలనకు ఇప్పటి పాలనకు చాలా వ్యత్యాసం ఉండబోతుందన్నారు. అధికారులు కూడా భౌతిక, వాస్తవ పనివిధానాలకు సిద్ధపడాలని సూచించారు. బలవంతపు జనసమీకరణతో పెద్దపెద్ద మీటింగ్‌లు.. భారీ కాన్వాయ్‌లతో సైరన్ల మోతతో తమ ప్రభుత్వంలో హంగామాలు ఉండవని పేర్కొన్నారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు సైతం ఇదివరకే తాను సూచించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అధికారులు కూడా సమస్యలపై వేగంగా స్పందించి సమర్థవంతంగా కార్యక్రమాలు ఉండేలా చూడాలన్నారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు సిద్ధం చేసి పనులు పనులు ప్రారంభించాలని దేశించారు.



బుధవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**ప్రభుత్వ వ్యవస్థలు నాశనంపై చాలా బాధపడ్డా :** 2019వరకు నాపై ఒక్కకేసుకూడా లేదు.. కానీ గత ఐదేళ్లలో అక్రమ కేసులు అనేకం >>2

## స్వచ్ఛాంధ్ర నిధులు ఏమయ్యాయి?

### దారి మళ్లించిన గత ప్రభుత్వం

### నిధులపై అధికారులను వివరణ కోరిన డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర నిధులను సైతం గత ప్రభుత్వం వదిలి పెట్టలేదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు.ే కంద్రప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎక్కడాలని అధికారులనుఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ ఆర్దిక సంవత్సరం కేవలం అయిదునెలల జీతాలచెల్లింపుంనకు రూ.7.04 కోట్లు మిగలడమేమిటని ఆశ్చర్యంవ్యక్తం చేసారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య >>2

## మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్టు



**నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త :** మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఘర్షణలకు సంబంధించి ఆయనపై కేసులు నమోద య్యాయి. ముఖ్యంగా పోలింగ్ రోజున ఇవిఎంల ధ్వంసం కేసులో ఆయన నిందితునిగా ఉన్నారు. గత నెల 13వతేదీ నుండి ఆయన కోర్టు ఇచ్చిన బెయిల్‌తో బయట ఉన్నారు. కోర్టు సూచనల మేరకు ప్రతి రోజూ ఎస్పీ కార్యాలయంలో ఆయన సంతకం చేసి వస్తున్నారు. బుధవారం హైకోర్టు ఆయనను కేసుకు సంబంధించి బెయిల్ పిటీషన్‌లను డిస్ మిస్‌చేసింది. ముందస్తు బెయిల్‌కు కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన అరెస్ట్ అనివార్యంగా మారింది. హైకోర్టు తీర్పుతో పల్నాడు జిల్లా పోలీసులు ఆయన ఉంటున్న నివాసం వద్దకువెళ్లి వారు అదుపులోకి తీసుకునేందుకు బలగాలను మోహరించారు. కోర్టు తీర్పును ఆయనకు వివ రించి విచారణకు సహకరించాలని పోలీసులు కోరారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులతో పాటు ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్ సమాచారంతో నిరసన కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. హైకోర్టులో పిన్నెల్లికి గట్టి ఎదురుదెబ్బ తగలడంతో ఆయనను విచారణ అనంతరం కోర్టులోహాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.



బుధవారం విశాఖలో జరిగిన అవేర్నెస్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభించిన హోంమంత్రి అనిత

## డ్రగ్స్ రహిత సిటీగా విశాఖి 2లో




27-6pg2exHMNWJQE.qxd:27-6pg2exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1





బుధవారం కుప్పం ఆర్ అండ్ బి అతిథిగృహంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు

# స్పీకర్‌గా ఓంబిర్లా 2.0

>> స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం 48 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారికావడం విశేషం.సభాపతి పదవిపై అధికార విపక్షాలమధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక అనివార్యమయింది. బుధవారం లోక్‌సభప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నికప్రక్రియ చేపట్టారు. సభాపతిగా ఓంబిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్రమోదీ తీర్మానంప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్‌తోపాటుగా ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. అటు ఇండియా కూటమి తరఫున కె.సురేష్‌పేరును శివసేన ఉద్ధవ్‌ఠాక్రే ఎంపి అరవింద్ సావంత్ తీర్మానం ప్రతిపాదించారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపరిచారు. మూజువాణీ విధానంలో జరిగిన ఓటింగ్‌లో ఓంబిర్లా విజేతగా నిలిచినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌ప్రకటించారు. అనంతరం ప్రధానిమోదీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికిరణ్‌రిజిజు ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ వెంటరాగా ఓం బిర్లా సభాపతి పీఠంపై ఆసీనులయ్యారు. ఆయనకు మోదీ, రాహుల్ సహ లోక్‌సభ సభ్యులు అభినందనలు తెలిపారు. స్పీకర్ పదవిని వరుసగా రెండుసార్లు చేపట్టిన ఐదో వ్యక్తిం బిర్లా, ఆయనకంటే ముందు ఎం.ఎ అయ్యంగార్; జీఎస్‌ధిల్లాన్, బలరాం జాఖడ్, జీఎంసి బాలయోగి వరుసగా రెండు విడతలు ఈపదవికి ఎన్నికయ్యారు. వీరిలో బలరాం జాఖడ్ ఒక్కరే పదేళ్ల పదవీకాలం పూర్తిచేసారు. 61 ఏళ్ల ఓంబిర్లా రాజస్థాన్‌లోని కోటా నియోజకవర్గం నుంచి మూడుసార్లుఎంపీగా గెలిచారు. 20ఏ14లో ఎన్నికైన ఆయన లోక్ సభలో 86శాతం హాజరు నమోదుచేసుకున్నారు. 671 ప్రశ్నలడిగారు. 2019లో గెలిచాక అనూహ్యంగా స్పీకర్ అయ్యారు.

# కుప్పం నుంచే శ్రీకారం

>>పెట్టారు. చివరకు తనపైనే హత్యాయత్నం కేసు పెట్టారని, ప్రభుత్వ వ్యవస్థలు వైఎస్సార్సీ పాలనలో నాశనం అవ్వడంపై తాను చాలా బాధపడినట్లు సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గత ఐదేళ్ల అధికారులు మనసు చంపుకుని పనిచేశారని, వైఎస్సార్సీ నేతల పైశాచికత్వానికి, ఆనందానికి కొంతమంది అధికారులు సహకరించారని పేర్కొన్నారు. తన సొంత నియోజకవర్గం కుప్పంలో రాలేనివిధంగా తాను మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీషీట్లు ఎత్తివేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశించారు. కుప్పంలో రౌడీయిజం ఓ, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కూడా కన్పించరాదని స్పష్టంగా పేర్కొన్నారు. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలని సిఎం చంద్రబాబు అన్నారు.

**నెలలోనే మార్పు కన్పించాలి..ప్రణాళికలు సిద్ధం చేయాలి:** కుప్పం నియోజకవర్గంలో నెల వ్యవధిలోనే మార్పు కన్పించాలని అందుకు అధికారులు తగు పక్కా ప్రణాళికలు అధికార యంత్రాంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. రైతులకు రాయితీలు ఇవ్వడంపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. నియోజకవర్గంలో కొన్ని సమస్యలు నవ్వుల వినబడుతున్నాయన్నారు.హం డ్రీ-నీవా కాలువల పని పూర్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్టీఆర్ సుజల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ రంగంలో మెరుగైన విధానాలు తేవాల్సిన అవసరం ఉందని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. డెయిరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తెస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుతామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు, వారికి అవకాశాలు కల్పించేందుకు, నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. అంతకుముందు కుప్పం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సిఎం చంద్రబాబునాయుడు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజలనుంచి నేరుగా తానే వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ గంధం సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, అనంతపురం డిఐజి డా॥షిమోషి, జిల్లా ఎస్పీ మణికంఠ చ దరేలు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ రగడ

**న్యూఢిల్లీ,జూన్ 26:** అత్యవసరపరిస్థితిపై లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా తీర్మానం ప్రవేశపెట్టి ఆనాటి అమరులకోసం రెండునిమిషాలు మౌనం పాటిద్దామని ప్రకటించడంతోనే విపక్షాలు, అధికారపక్షం మధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసింది. ఇండియా కూటమి ఎంపిలందరూ ఒక్కసారిగా లేచి నిరసన నినాదాలుచేశారు. దీనితోసభను మరునటిరోజుకు స్పీకర్ వాయిదా వేసి తొలిరోజు కార్యక్రమాలను ముగించారు. అయితే ఎన్డీయేపక్షం కూడా పార్లమెంటు బయట ప్లకార్డులతో పెద్ద ఎత్తున నిరసనప్రదర్శన చేసింది. ఎన్డీయేనేతలు పార్లమెంటు మెట్లు ఎక్కి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలుచేసారు. పార్టీ జాతీయ ప్రతినిధి సంబిట్ పాత్రా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిసానతమని చెపుతున్న వారికి ఒకసారి అద్దం తిప్పి చూపించాలని, వారి చేతుల్లో రాజ్యాంగ ప్రతులను పట్టుకుని మరీ నిరసన చేస్తున్నారని, అయితే ఎమర్జెన్సీ గురించి నోరుమెదపరెందుకని ప్రశ్నించారు. వారే రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించారని, అందువల్లనే ఇపుడు మేం నినాదాలుచేస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ వెంటనే దేశానికి క్షమాపణలు చెప్పాలని పాత్రా అన్నారు. జెడియు ఎంపి కేంద్రమంత్రి లలన్ సింగ్‌కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసిన ఎమర్జెన్సీని ప్రకటించి వారని చెప్పారు. ప్రస్తుతనేత తాముగురించిని ఇందిరా నాడు ఎమర్జెన్సీ ప్రకటించారని ఇపుడు వారికి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు ఎక్కడుందని మండిపడ్డారు. మాజీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్ ఎమర్జెన్సీపై స్పీకర్ తీర్మానం తీసుకురావడాన్ని ప్రశంసించారు. అలాగే సభలో ఎమర్జెన్సీ ప్రస్తావన తీసుకురావడంపై హోం మంత్రి అమిత్‌షా సంతోషం వ్యక్తంచేసారు. బిర్లాను అభినందిం చారు. సభలో తీర్మానం చేయడంద్వారా ఓం బిర్లా కాంగ్రెస్ ప్రభుత్వ అణిచివేత దోపిడీకి వ్యతిరేకంగా గళం విప్పిన సత్యాగ్రహుల పోరాటాన్ని గౌరవించారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు.




బుధవారం విశాఖలో జరిగిన అవేర్నెస్ మార్చ్‌లో పాల్గొన్న హోంమంత్రి అనిత

# డ్రగ్స్ రహిత సిటీగా విశాఖ

## 100 రోజుల సత్వర ప్రణాళిక అమలు

## రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

**విశాఖ క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నియంత్రించడానికి ఆదునిచేస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఆర్.కె.బీచ్ వద్ద నిర్వహించిన అవేర్నెస్ మార్చ్‌కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి మాట్లాడుతూ విశాఖను అద్భుత నగరంగా అభివర్ణిస్తారని, అటు వంటి విశాఖ నగరాన్ని డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేద్దామన్నారు. దానికి పోలీసులతో పాటుగా ప్రతి ఒక్కరిగా సహకరించాలన్నారు. పోలీసులకు టోల్ ఫ్రీ నెం.14500 ద్వారా తగు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థి దశనుంచి యువతకు డ్రగ్స్ దుష్పరిణామాలు పట్ల పూర్తి అవగాహన చేయాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ వారి భవితకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నియంత్రణకు100 రోజుల సత్వర ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ మాట్లాడుతూ హోం మంత్రి ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో నగర వ్యాప్తంగా గంజాయి ఇతర డ్రగ్స్‌ను సమూలంగా అరికట్టే చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. అవేర్నెస్ మార్చ్ ప్రారంభ కార్యక్రమంలో వరుసగా ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, పల్లా శ్రీనివాస రావు తమ సందేశాలను అందజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ (ఇన్‌ఛార్జి) మయూర్ అశోక్, తమ సందేశం తెలిపారు. అనంతరం అవేర్నెస్ మార్చ్ చేయబోవు సుమారు 1000 మందితో హోం మంత్రి అనిత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి అవేర్నెస్ మార్చ్‌ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జాయింట్ సీపీ ఈ కె.ఫకీరప్ప, డి.సిపి (క్రైమ్) పి.వెంకటరత్నం, డా.ఎస్.విజయ కుమారి, ఎడి(డ్రగ్స్), నగర పోలీసు ఉన్నతాధి కారులు, మహిళా పోలీసులు, హోంగార్డ్స్, పలు కళాశాల విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

## ఫలితాలను ఆన్‌లైన్‌లో విడుదల చేసిన విద్యామంత్రి లోకేష్

## జనరల్ కేటగిరిలో 80శాతం,ఒకేషనల్‌లో 78శాతం ఉత్తీర్ణత

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి,విద్యామంత్రి నారాలోకేష్ వీటిని ఆన్‌లైన్‌లో విడుదల చేసారు. నిర్దేశిత అధికారిక వెబ్‌సైట్ ఫలితాలను చూసుకోవచ్చునని ఇంటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు.ఈ పరీక్షలో కొందరు కొన్ని సబ్జెక్ట్‌ల్లో ఫెయిల్ అయి పరీక్షలు రాసారని,మరి కొందరు ఇంప్రూవ్‌మెంట్ కోసం రాసారని తెలిపారు.మొత్తం మొదటి సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంట్‌కు 3.40లక్షల మంది హాజరయ్యారు,వారిల 80శాతం ఉత్తీర్ణత సాధించారు.78శాతంవ వోకేషనల్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారరు.ఉత్తీర్ణులైన అభ్యర్థుల మార్కుల మెమోలన జూలై 1వ తేదీ నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు.

# వైకాంగ్రెస్‌పార్టీ భవనాల కూల్చివేతపై హైకోర్టు స్టేటస్‌కో

## విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ కార్యాలయాల కూల్చివేతపై గురువారం లోపల సమగ్ర సమాచారం ఇవ్వాలని, అప్పటి వరకు ఈ భవనాలకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని ఎపి హైకోర్టు ఆదేశించింది. స్టేటస్‌కో విధించింది.రాష్ట్రంలో తమ పార్టీ కార్యాలయాలు కూల్చివేస్తున్నారంటూ వైకాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం దీనిపై ప్రభుత్వన్యాయవాదిని ప్రశ్నించగా ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తీసుకున్న తరువాత సమగ్ర సమాచారం ఇస్తానని తెలిపారు.అయితే ఈ అంశంపై రేపటికల్లా సమాచారం అందివ్వాలని న్యాయస్థానం కోరింది.ప్రభుత్వం ఈ భవనాలకు సంబంధించి నోటీసులు మాత్రమే ఇచ్చిందని ప్రభుత్వన్యాయవాది తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకుందని వైకాంగ్రెస్ పార్టీ నేతల తరుపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు.ఈ నేపథ్యంలో హైకోర్టు విచారణకు రేపటికి వాయిదా వేసింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 977983
2nd Prize Rs.7000/- 00102
3rd Prize Rs.3500/-
18808 23639 35606 43784 67034
67209 68178 71303 85909 86829
4th Prize Rs.200/-
1299 1881 2300 6552 6733 8059 8102
9110 9458 9975
5th Prize Rs.100/-
0673 1230 2097 2499 2754 3628 6070
6610 7654 7840
6th Prize Rs.50/-
0106 1109 2221 3838 5622 6810 9376
0123 1159 2443 3922 5633 6812 9407
0127 1162 2510 3925 5634 6900 9417
0160 1236 2618 4056 5699 7133 9575
0404 1341 2625 4206 5818 7173 9633
0470 1447 2654 4374 5839 7337 9720
0487 1576 2863 4597 5906 7381 9742
0520 1589 2932 4947 6091 7462 9761
0546 1625 3116 4974 6358 7683 9826
0595 1669 3341 5214 6417 7791 9967
0648 1792 3358 5236 6557 7886
0665 1994 3478 5459 6662 8117
0676 2021 3724 5494 6663 8375
0826 2109 3756 5548 6748 8560
1075 2158 3798 5604 6778 8702

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 627150
2nd Prize Rs.7000/- 16514
3rd Prize Rs.3500/-
06907 23582 30712 30841 37794
42231 49834 56068 59197 77917
4th Prize Rs.200/-
0262 3795 4731 5844 6634 7979 8070
8235 8287 8923
5th Prize Rs.100/-
0413 0659 3935 6173 6306 7275 8061
9717 9754 9933
6th Prize Rs.50/-
0012 1346 3318 4505 6295 7698 9322
0018 1476 3326 4612 6356 7722 9348
0104 1556 3341 4774 6584 7848 9352
0141 1659 3413 4875 6695 8182 9465
0316 1706 3522 4938 6766 8367 9470
0384 1712 3550 5066 6813 8485 9772
0395 1732 3633 5228 6986 8542 9792
0428 2098 3651 5346 6994 8553 9802
0536 2111 3737 5364 7100 8680 9845
0681 2120 4047 5377 7197 8685 9932
0693 2201 4111 5634 7210 8911
0875 2217 4324 5741 7248 8978
1075 2370 4371 5924 7364 9077
1077 2570 4390 5962 7435 9207
1295 2986 4451 6027 7625 9313

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 292847
2nd Prize Rs.7000/- 46582
3rd Prize Rs.3500/-
11538 29380 49701 54949 59845
66762 68441 81709 86034 87366
4th Prize Rs.200/-
1058 3437 3467 4327 4730 5988 7489
7962 8292 8702
5th Prize Rs.100/-
4224 4443 5531 6251 6608 7089 7388
7974 9240 9485
6th Prize Rs.50/-
0053 2186 3269 4451 6029 6986 8910
0072 2238 3300 4623 6103 7040 9014
0085 2265 3366 4656 6149 7104 9025
0204 2465 3447 5139 6156 7171 9037
0341 2562 3502 5222 6318 7192 9049
0517 2618 3507 5247 6396 7433 9495
0616 2645 3687 5400 6423 7882 9554
0680 2655 3730 5443 6496 8031 9600
0700 2662 3781 5584 6538 8035 9640
0765 2848 3915 5649 6564 8274 9968
0919 2969 4098 5654 6625 8288
1285 3006 4206 5699 6697 8532
1498 3021 4228 5765 6723 8546
1988 3103 4274 5776 6840 8710
2015 3184 4323 5991 6845 8733

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 166492
2nd Prize Rs.7000/- 28339
3rd Prize Rs.3500/-
05283 20079 20969 42952 51394
63169 73259 76814 93635 99321
4th Prize Rs.200/-
0671 1180 1814 3175 4044 4537 4840
5200 6001 8869
5th Prize Rs.100/-
0021 0164 1232 1569 1782 2766 3466
4369 5264 8836
6th Prize Rs.50/-
0068 1914 3451 4995 6207 7209 8917
0167 1984 3582 5141 6303 7343 8966
0241 2116 3601 5154 6454 7383 9011
0443 2172 3645 5225 6486 7556 9158
0517 2213 3908 5300 6550 7599 9307
0569 2219 3919 5386 6679 7641 9381
0613 2497 3966 5443 6782 7729 9404
0676 2608 4086 5614 6791 7835 9574
0694 2690 4148 5770 6867 8069 9628
1278 2787 4234 5818 6876 8466 9983
1357 2937 4457 5935 6883 8620
1492 2961 4518 5987 6894 8645
1537 3197 4546 6078 6942 8735
1609 3209 4754 6137 7065 8761
1893 3404 4756 6165 7089 8901

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 254271
2nd Prize Rs.7000/- 48444
3rd Prize Rs.3500/-
01414 07614 15989 18557 35224
39094 59674 68912 79155 90714
4th Prize Rs.200/-
0587 3954 4231 4476 6144 6432 7689
8383 8482 9631
5th Prize Rs.100/-
0148 3138 3495 3901 4826 5318 8008
8542 8905 9526
6th Prize Rs.50/-
0132 1314 2703 4624 6303 8097 9134
0172 1482 2793 4663 6509 8102 9187
0178 1565 3124 5188 6516 8108 9223
0595 1646 3451 5324 6713 8132 9241
0700 1684 3634 5372 6817 8471 9556
0752 1685 3692 5471 6908 8529 9829
0769 1694 3862 5476 7071 8555 9851
0832 1784 3897 5536 7163 8701 9862
0845 1872 3909 5624 7328 8712 9879
0936 1902 4009 5752 7357 8734 9929
0937 1981 4260 5796 7386 8754
0996 2168 4303 5884 7656 8964
1042 2445 4312 5939 7674 9040
1058 2514 4411 5986 7687 9068
1300 2680 4619 6196 7818 9132

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 574353
2nd Prize Rs.7000/- 26480
3rd Prize Rs.3500/-
19145 31924 33962 38427 41910
58884 64184 69021 92028 92335
4th Prize Rs.200/-
0710 3013 3710 4420 5109 5462 6704
7817 8312 8797
5th Prize Rs.100/-
1201 2269 3213 3518 5239 6148 6165
7642 8140 8870
6th Prize Rs.50/-
0009 1835 3052 4975 6436 7741 9136
0291 1884 3121 5043 6814 7917 9163
0351 1909 3129 5191 7039 7953 9168
0407 2058 3246 5223 7060 7970 9284
0427 2104 3395 5284 7098 8155 9415
0512 2169 3396 5315 7226 8184 9613
0981 2172 3458 5332 7230 8201 9619
1272 2362 3548 5440 7377 8443 9844
1279 2577 3562 5517 7395 8561 9917
1506 2611 4058 5555 7401 8622 9930
1544 2652 4316 5598 7463 8766
1602 2748 4494 5709 7509 8880
1696 2812 4742 5762 7578 8894
1714 2939 4856 6106 7587 8950
1791 3009 4932 6316 7736 8976

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 749924
2nd Prize Rs.7000/- 20419
3rd Prize Rs.3500/-
25517 27548 30820 51414 57182
57506 85775 98809 98820 99700
4th Prize Rs.200/-
2596 3614 4263 4276 6824 7086 7521
7749 8062 9399
5th Prize Rs.100/-
0080 0154 0328 0886 1840 3892 5472
6084 6398 9617
6th Prize Rs.50/-
0046 1555 3100 4420 5783 6951 8936
0102 1581 3111 4445 5784 7047 9022
0363 1672 3330 4558 5809 7112 9149
0445 1690 3357 4662 5871 7320 9341
0516 1795 3501 4778 5886 7413 9516
0590 2071 3576 4910 5951 7545 9747
0697 2094 3693 4975 5986 7623 9771
0804 2131 3805 5048 6080 7774 9787
0938 2178 3837 5317 6269 7811 9844
0978 2217 3868 5379 6342 8003 9873
1301 2464 3898 5400 6440 8060
1317 2553 3911 5423 6521 8106
1430 2685 4177 5581 6730 8681
1506 2760 4256 5691 6744 8804
1520 2836 4301 5762 6947 8875

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 417288
2nd Prize Rs.7000/- 17677
3rd Prize Rs.3500/-
09418 20892 21694 29671 77085
77163 77664 83250 95432 97089
4th Prize Rs.200/-
0614 1167 1479 5700 6418 7977 8606
8621 8723 9305
5th Prize Rs.100/-
0217 2836 3369 3853 3862 4341 5116
5211 7472 8483
6th Prize Rs.50/-
0157 1595 2431 4784 6517 8016 9590
0230 1624 2578 4905 6561 8066 9614
0323 1639 2680 4948 6588 8241 9688
0633 1685 2878 4950 6603 8252 9710
0646 1757 2939 5206 6703 8425 9799
0666 1810 3213 5462 6768 8428 9809
0701 1867 3361 5473 6784 8475 9881
0949 1868 3365 5737 7037 8666 9899
1058 1927 3535 5749 7057 8680 9912
1141 2041 3684 5904 7314 8688 9993
1173 2043 3731 5972 7717 8690
1278 2083 3892 6213 7719 8812
1381 2112 3943 6380 7817 8937
1567 2280 4126 6386 7865 8961
1593 2347 4592 6493 7901 9396

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 823685
2nd Prize Rs.7000/- 83771
3rd Prize Rs.3500/-
12836 24987 27657 30607 32790
32899 45308 74962 85790 98519
4th Prize Rs.200/-
0495 0991 3536 4109 6346 6370 6980
8134 9002 9975
5th Prize Rs.100/-
1922 3912 4051 4650 5772 6683 7818
8300 8528 9537
6th Prize Rs.50/-
0024 2174 3562 4524 6196 7877 9198
0196 2179 3565 4663 6321 7881 9204
0252 2297 3568 4868 6501 7890 9306
0275 2338 3841 4975 6605 8007 9451
0347 2363 3981 5125 6644 8033 9489
0819 2490 4080 5254 6748 8055 9607
0867 2508 4097 5458 6997 8164 9642
0916 2767 4101 5561 7070 8680 9818
1455 2842 4232 5562 7078 8760 9963
1523 2855 4246 5577 7225 8764 9968
1612 2878 4262 5702 7241 8818
1852 3035 4339 5706 7314 8856
1983 3457 4341 5741 7660 8869
1994 3492 4349 5861 7715 9024
2144 3533 4457 6039 7738 9080

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 942428
2nd Prize Rs.7000/- 46979
3rd Prize Rs.3500/-
00384 03674 03691 08055 16099
17012 34802 63427 74684 95192
4th Prize Rs.200/-
3383 4874 5750 6206 6564 6570 6823
7511 7528 9228
5th Prize Rs.100/-
1424 2647 3173 3915 4955 5709 8160
8166 8831 9160
6th Prize Rs.50/-
0021 1479 2744 4963 6747 7884 9362
0353 1483 2755 5000 6754 7962 9396
0383 1635 2862 5156 6837 8089 9490
0439 1727 2938 5189 6839 8197 9500
0449 1923 3015 5267 6912 8251 9510
0626 1974 3077 5678 6970 8280 9523
0904 2211 3414 5720 6976 8406 9560
1049 2215 3752 5729 7091 8812 9564
1095 2249 4090 5775 7097 8920 9631
1100 2379 4200 5827 7248 8960 9802
1292 2391 4244 6001 7306 9010
1348 2424 4275 6121 7325 9118
1363 2457 4292 6278 7402 9195
1393 2633 4809 6355 7459 9256
1441 2708 4816 6426 7764 9309

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 697204
2nd Prize Rs.7000/- 86442
3rd Prize Rs.3500/-
18238 18594 29600 29969 31611
42387 42873 53373 53720 75232
4th Prize Rs.200/-
1264 1319 3355 5008 5644 7447 7797
7937 8770 8948
5th Prize Rs.100/-
3266 3365 4444 5395 6494 7151 7523
8273 8702 9159
6th Prize Rs.50/-
0220 1665 3191 4663 6077 7897 9275
0289 1923 3260 4776 6164 8027 9433
0480 1939 3512 4829 6206 8044 9437
0487 2075 3671 4918 6458 8061 9578
0566 2185 3945 4961 6469 8177 9640
0577 2199 4010 5058 6563 8261 9720
0882 2418 4032 5083 7027 8356 9721
1011 2461 4037 5225 7113 8463 9829
1081 2666 4086 5241 7481 8550 9868
1163 2695 4125 5315 7499 8558 9877
1256 2718 4126 5385 7595 8761
1361 2876 4335 5502 7691 8812
1528 2879 4363 5575 7707 8931
1529 2918 4523 5836 7810 9113
1620 3051 4615 5943 7864 9183

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 574732
2nd Prize Rs.7000/- 17329
3rd Prize Rs.3500/-
17729 28520 39639 41361 52702
63416 74481 74866 85249 96113
4th Prize Rs.200/-
1546 1863 2822 3968 4207 4596 6188
7320 8051 9429
5th Prize Rs.100/-
1964 2163 2666 6908 7203 7711 7998
8674 8865 9299
6th Prize Rs.50/-
0007 1609 2921 4312 5595 7581 8917
0163 1676 2926 4317 5629 7661 8961
0186 1762 2927 4320 5928 7667 9002
0249 1801 2999 4332 6061 7806 9042
0272 1859 3020 4464 6127 7828 9191
0843 1946 3066 4542 6285 7892 9252
1072 1965 3091 4624 6403 8224 9359
1107 2164 3140 4686 6529 8241 9381
1216 2177 3163 4871 6668 8419 9397
1362 2292 3256 4991 6680 8423 9572
1402 2387 3472 5113 6747 8565
1446 2459 3670 5480 6814 8642
1528 2464 3746 5509 7029 8743
1530 2604 3747 5532 7376 8850
1539 2657 3767 5543 7419 8878

# స్వచ్ఛాంధ్ర నిధులు ఏమయ్యాయి?



>> పరిస్థితుల్లో అనుహ్యమైన మార్పులు చోటు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు.పారిశుద్ధ్యపరిస్థితుల్లో మెరుగుదల, మంచి నీటిసరఫరా అనే కీలకంశాలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు.కేంద్రం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నప్పుడు సంబంధిత పనులు ఎందుకు సరిగ్గా జరగలేదనే విషయంలోను ఆలోచన, పరిసి ్ధతులను చక్కదిద్దడం మంచిదన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ,సాంకేతిక విద్య తదితర శాఖలను నిర్వహిస్తున్న పవన్ కల్యాణ్ ఆయా శాఖలపై దాదాపు ప్రతి రోజు సమీక్షలు నిర్వహిస్తున్నారు. సమీక్షలకు హాజరయ్యే ముందు ఆయా శాఖల నిర్వహణ,నిధులు,ఇతర పరిస్థితుల గురించి ముందస్తు సమాచారాన్ని సేకరించు కుంటున్నారు. అందులో భాగంగానే బుధవారం ఆయన తన కీలక శాఖల పరిధిలోని స్వచ్ఛంధ్రా కార్పోరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్‌కు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఎక్కడెక్కడ ఏ కార్యక్రమం చేపట్టామో,కార్పోరేషన్ పరిధిలో ప్రజారోగ్యం లక్ష్యంగా చేపట్టిన పనులను వివరించారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కార్పోరేషన్‌కు 2092.65 కోట్లు నిధులు ఉంటే ఇప్పుడు కేవలం రూ.7కోట్లు ఉండటమేమిటన్నారు.ఇవి కేవలం అయిదునెల జీతాలకు మాత్రమే ఈనిధులు సరిపోతాయన్నారు. 2020-21లో రూ.728కోట్లు మాత్రమే వినియో గించింది. 2021-22లో రూ.508కోట్లు ఖర్చు చేసారు.అయితే 2022-23 నాటికి రూ.3కోట్లు మాత్రమే ఉన్నాయి. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రూ.70కోట్లు నిధులు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20కోట్లు అందించింది. రూ.46కోట్లు ఖర్చుచేసింది. 2023- 24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన రూ.239కోట్లు సమకూరాయి. ఖర్చు రూ.209కోట్లు చేసారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి మిగిలినవి రూ.7.04 కోట్లు జీతాలకు మిగిలాయి,గత అయి దేళ్ల ఈ కార్యక్రమానికి కేంద్రం రూ.1,066కోట్లు విడుదల చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇక్కడా పరిస్థితి లేదేమిటని పవన్ అధికారులను ఆరా తీసారు.

**29వ తేదీన కొండగట్టుకు పవన్ కల్యాణ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఈ నెల 29వ తేదీన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. స్వామి వారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహిస్తారు. కొండగట్టు అంజనేయ స్వామిపై పవన్ కల్యాణ్ పూర్తి విశ్వాసంతో ఉంటారు.ప్రతి కార్యక్రమాన్ని ఆయన ఇక్కడ నుంచే ప్రారంభించేందుకు ప్రారంభిస్తారు. ఎన్నికల సందర్భంలోనే ఆయన కొండగట్టు స్వామికి మొక్కుఉన్నారు.వారాహి దీక్షలోనే ఆయన స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.ఇక ఆయన జులై 1వ తేదీ నుంచి తన పిఠాపురం నియోజక వర్గంలో పర్యటించనున్నారు. అదే రోజు సాయంత్రం పిఠాపురంలో వారాహి సభ నిర్వహిస్తారు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలో

# నడిపేందుకు కృషిచేయాలి

## సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కుమారస్వామి: ఎంపి పురందేశ్వరి

**విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త:** వైజాగ్ స్టీల్‌పా ్లంట్‌ను లాభాల బాటలోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రి కుమారస్వామికి విజ్ఞప్తి చేసారు.

ఒక యాక్షన్‌ప్లాన్‌ను తయారు చేసి కేబినెట్ మంత్రి కుమారస్వామితో ఆమె సమావేశమై వినతిపత్రం సమరి ్పంచారు.గతంలో ఇచ్చిన వినతుల ఆధారంగా కుమారస్వామి అధి కార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని కుమారస్వామి ఎంపి పురందేశ్వరి, ప్రతినిధి బృందానికి వివరించారు. ఎంపి పురందేశ్వరి జరిపిన చర్చలతో కేంద్రమంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. అధికారులతో కూలంకుశంగా చర్చలు జరిపిన తర్వాత ఇదే విషయంపై రెండు నెలల్లో మరో మారు సమావేశం నిర్వహించుకుందామని ఎంపి పురందేశ ్వరికి హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 27-06-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి సా.6.40,
శతభిష ఉ.11.36,
వర్జ్యం సా.5.37-7.07,
దు.ఉ.10.05-10.59, 2) మ.3.22-4.15
శుభసమయం : ఉ.7.26-8.15,
2) సా.4.30-5.15
రాహుకాలం : మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన యత్నాలు అనుకూలిస్తాయి. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృషభం:** చేపట్టిన పనులు స్వల్ప ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల, సహాయంతో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**సింహం:** ఋణాలు తీరి ప్రశాంతత పొందు తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కన్య :** బంధువుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. సంతానం నుండి శుభవార్తలు

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. విలువైన వస్తువులు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రుల ప్రోత్సాహంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందర పాటు వద్దు.

**కుంభం:** చేపట్టిన కార్యక్రమాలలో ఎదురైనా ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందును. కొత్త కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-6Pg3exHMNWJQEB.qxd:27-6Pg3exHMNWJQEB.qxd 1/1/02 7:25 AM Page 1



## వీఆర్ఎస్ తీసుకున్న సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీనివాసరాజు

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీనివాస రాజు వీఆర్ఎస్ తీసుకున్నారు కొద్దిరోజుల క్రితం వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు శ్రీనివాస రాజు..అయితే, శ్రీనివాస్ రాజు దరఖాస్తుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ అమోదం తెలిపారు. కాగా, టీడీపీ ఈవోగా సీనియర్ ఐఎఎస్ అధికారి శ్యామలరావును నియమించింది. దీంతో ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లుగా తెసుస్తోంది. కొద్ది రోజుల క్రితమే తెలంగాణ నుంచి రీలీవై ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన శ్రీనివాసరాజు..నాలుగేళ్ల పాటు తెలంగాణలో విధులు నిర్వహించారు. తెలంగాణలో రహదారులు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఇక, డిప్యూటేషన్ ముగియడంతో తిరి ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేశారు. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవోగా శ్రీనివాసరాజు సుదీర్ఘకాం పనిచేశారు. వరుసగా తొమ్మిదేళ్ల పాటు టీడీపీ జేఈవోగా వ్యవహరించారు.

## రాష్ట్ర పిసిబి చైర్మన్ పదవికి సమీర్‌శర్మ రాజీనామా

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పీసీబీ చైర్మన్ పదవికి సమీర్ శర్మ రాజీనామా చేసారు.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సమీర్‌శర్మ రిటైర్ కావడంతో ప్రభుత్వం ఆయనను తిరిగి సర్వీసుల్లోకి తీసుకుంది.ఏపీ పీసీబీ చైర్మన్‌గా నియమించింది. అయితే ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రిటైర్ అయి ఉద్యోగాల్లో కొనసాగుతున్న ఐఎఎస్‌లను ఈ రోజులోగా రాజీనామా చేయాలని ఆదేశించింది. దాంతో సమీర్‌శర్మ తన పదవికి రాజీనామా చేసి,బాధ్యతలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు అప్పగించారు. మరొకరు నియమితులయ్యే వరకు పీసీబీ బాధ్యతలను నీరబ్‌కుమార్ చూస్తారు.

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



బుధవారం తన నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్



### -'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు మంత్రి లోకేష్ భరోసా
### - సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులుతీరిన ప్రజానీకం

**అమరావతి, జూన్ 26, ప్రభాత వార్త ప్రతినిధి:** కష్టాల్లో ఉన్న వారికి అండగా నేనున్నాంటూ సమస్యల పరిష్కారం కోసం 'ప్రజా దర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భరోసా నిచ్చారు. బుధవారం ఉండవల్లి నివాసంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేష్‌ను నేరుగా కలిసి తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వచ్చిన ప్రజలకు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు. ఎవరూ అధైర్యపడొద్దని అనానరు.

ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందిని మంత్రి లోకేష్ ఆదేశించారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం:** మధ్యాహ్నభోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నమధ్యాహ్న భోజన కార్మికులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీన్ని రూ.5వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వటం లేదని , అందుకయ్యే గ్యాస్‌కూడా తమ జీతం డబ్బుల నుంచి ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందటం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. వైకాపా ప్రభుత్వంలో తమ సమస్యలు వినేవారు కూడా కరువయ్యారని, కూటమి ప్రభుత్వం ద్వారానే తమ సమస్యలు పరిషానకరం అవుతాయని భావించి ప్రజాదర్బార్‌కు వచ్చామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల సమస్యలను పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీనిచ్చారు.

**దివ్యాంగులకు పెన్షన్ అందించండి:** దివ్యాంగులైన తమకు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగఆఇంచే తాను అనారోగ్యానికి గురై ఇంటికి పరిమితం అయ్యానని, పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబిబిఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల నిధుల దుర్వినియోగం! పిసిసి చీఫ్ షర్మిలపై తీవ్ర ఆరోపణలు చేసిన సుంకర పద్మశ్రీ



**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ వర్గాలో వివాదం ముదురుతుంది.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై వర్కింగ్ ప్రెసిడెంట్లు సుంకర పద్మశ్రీ,రాకేష్‌రెడ్డిలు తీవ్ర ఆరోపణలు చేసారు. ఏపీ ఎన్నికల సమయంలో అధిష్టానం నుంచి వచ్చిన నిధుల్లో షర్మిలా,.ఏపీ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ అవినీతికి పాల్పడ్డారంటూ వారు అభియోగించారు.ఇదే అంశంపై విజయవాడ పీసీసీ కార్యాలయం వద్ద కొందరు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ఆందోళన చేసారు, సుంకర పద్మశ్రీ ఈ అంశంపై ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే,లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేసారు.ఆమె మీడియాలోను ఈ ఇద్దరి నేతలపై తీవ్ర ఆరోపణలు చేసారు.ఈ నేపథ్యంలో ఏపీసీసీ క్రమశిక్షణ కమిటీ వారం రోజులుగా వారి ఆరోపణలపైన వివరణ ఇవ్వాలంటూ పద్మశ్రీ,రాకేష్‌రెడ్డి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులకు సమాధానంగా పద్మశ్రీ. రాకేష్ రెడ్డి ఓ లేఖను పంపించారు. పీసీసీ అధ్యక్షురాలు అన్ని కమిటీలను రద్దు చేసినట్లు ఈనెల20న ప్రకటించారన్నారు.

## వ్యవసాయ పరికరాల మంజూరులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వస్తామని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు.వ్యవసాయరంగంలో తీసుకుని వచ్చే ప్రతి మార్పు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. వ్యవసాయ కమిషనరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, సహకారశాఖ అధికారులతో ఆయన పలు అంశాలపై సమీక్షను నిర్వహించారు.గత ప్రభుత్వం రైతు సంక్షేమం పేరిట వారికి తీరని ద్రోహం చేసిందన్నారు.ఆ ప్రభుత్వ హయాంలో రైతు సంఘాల పేరుతో వ్యవసాయ యంత్రపరికరాల పంపిణీలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని.. వాటిపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. గత ఐదేళ్లలో రైతులకు వ్యక్తిగతంగా ఒక్క యంత్ర పరికరం కూడా అందించలేదని విమర్శించారు. రంగుల పేరుతో వృథా ఖర్చులు చేయవద్దని ఈ సందర్భంగా ఆదేశించారు. అన్ని జిల్లాల్లో భూసార పరీక్షలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎరువులు తీసుకునే రైతులు ముందుగా డబ్బు చెల్లించాల్సిన పనిలేదని పేర్కొన్నారు. ఉద్యాన రైతులకు రాయితీ మొత్తాన్ని సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కె.అచ్చెన్నాయుడు అధి కారుల్ని ఆదేశించారు. గత అయిదేళ్లలో రాయితీలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన పేర్కొ న్నారు. మత్స్య విశ్వవిద్యా లయంలో ఫిషర్‌మెన్ కోటా కింద మత్స్యకారుల పిల్లలకు ప్రాధాన్యమివ్వాలని... అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విజయవాడలోని పశుసంవర్ధకశాఖ డైరెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం ఆయన అధికారులతో సమావేశం అయ్యారు. ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెంచడంతోపాటు అంతర పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. మత్స్యకారులకు రాయితీపై కోల్డ్‌స్టోరేజి యూనిట్లు, బోట్లు, ఇతర పరికరాలు అందించాలని, ప్రధాని మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని వందశాతం వినియోగించుకోవాలని చెప్పారు.

## పోలవరం నిర్వాసితులకు ఎంత మేరకు పునరావాసం కల్పించారు?

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, కేంద్ర జలశక్తి వనరుల ప్రధాన కార్యదర్శులకు జాతీయ ఎస్టీ కమిషన్‌నోటీసులు

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో ప్రభుత్వ ఎంత వరకు తగిన చర్యలు తీసుకుంది.వారికి పునరావాసం కల్పించారా? కల్పిస్తే ఎంత వరకు అని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు,కేంద్ర జల్‌శక్తి కార్యదర్శికి జాతీయ ఎస్టీ కమీషన్ నోటీసులు జారీ చేసింది.ప్రాజెక్టు నిర్వాసితులకు ఇంతవరకు ఎంత మేరకు పునరావాసం కల్పించారా?అనే అంశంపైన,ఈ విషయంలో పురోగతిపైన నోటీసు అందుకున్న 15 రోజుల్లోగా స్వయంగా తమ వద్దకు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.ఈ ప్రాజెక్టు నిర్వాసితులకకు పరిహారం చెల్లించడం లేదు,వారికి పునరావాసం కల్పించడం లేదంటూ విశాఖ పట్టణానికి చెందిన న్యాయవాది రమేష్ చంద్రవర్మ ఎస్టీ కమీషన్ ఫిర్యాదు చేసారు.దీనిపై స్పందించిన జాతీయ ఎస్టీ కమీషన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసు ఇచ్చింది.పోలవరం ప్రాజెక్టు పరిధిలో గత అయిదేళ్ళ నిర్వాశితులకు పునారావాసం కల్పించడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుందంటూ పలు ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.ఇప్పటికి రాష్ట్రంలో 10 ఏళ్ళకాలంలో నిర్వాసితుల విషయంలో తగిన నిధుల కేటాయింపును చేయలేదనే విమర్శలున్నాయి.ఈ అంశంపై కొందరు జాతీయ మానవహక్కుల సంఘాన్ని గతంలో ఆశ్రయించారు. ఆ సంఘం కుడా గత ప్రభుత్వ హయంలో పోలవరం నిర్వాసితుల అంశం పరిష్కారంపై నోటీసులు జారీ చేసింది.తాజా జాతీయ ఎస్టీ కమీషన్ 15 రోజుల కాల వ్యవధిలో పోలవరం నిర్వాశితులకు ఎంత మేరకు పునరావాసం కల్పించారనే అంశంపై సంజాయిషీ కోరుతూ కేంద్రజల్‌శక్తి కార్యదర్శికి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు జారీ చేసింది.

## రాష్ట్రంలోని 543గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్‌ఎంలను నియమిస్తాం: మంత్రి గుమ్మడి సంధ్యారాణి

### - ఫిర్యాదుల స్వీకరణకు డబ్బాల ఏర్పాటు - బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరిస్తాం



**విజయవాడ. జూన్ 26, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 543 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్‌ఎంలను నియమించనున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు మేలు చేకూర్చే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించ నున్నట్లు 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం లో అమలైన విధంగానే దీన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు వైటీసీ కేంద్రాలను తిరిగి వినియోగంలోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఐటీడీఏ ద్వారా గిరిజన గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయాలని నిర్ణయించామన్నారు. గిరిజన సంక్షేమశాఖపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాటాడారు.. గిరిశిఖర గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఫీడర్ అంబులెన్స్‌లను తీసుకొస్తాం' అని మంత్రి తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ఫిర్యాదుల స్వీకరణ, డబ్బాలు ఏర్పాటు చేస్తాం. ఆహార నాణ్యనత, వసతుల కొరత, భద్రత ఇతర ఏ ఇబ్బందులున్నా విద్యార్థులు ఫిర్యాదులు రాసి అందులో వేయవచ్చు. ఫిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ప్రత్యేక అధికారులను నియమించి వాటిపై విచారణ చేయిస్తాం. గిరిజన ప్రాంతాల్లో రేషన్ పంపిణీ వాహనాలు సమయానికి రావడం లేదని తెలిసింది. రేషన్ దుకాణాల ద్వారా సరకులు అందించాలని గిరిజనులు కోరుతున్నారు.


## సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి బాధ్యతల స్వీకారం



**సచివాలయం,జూన్ 26,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం,అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుందని మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.రాష్ట్ర సచివాలయం 3వ భవనం మొదటి అంతస్థులో కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంఘీక సంక్షేమ,వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ,గ్రామ సచివాలయ,వాలంటీర్ల శాఖ మంత్రిగా నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి అప్పగించిన ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.ప్రకాశం జిల్లా శింగరాయకొండలో ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల్లో 2024-25విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సిఈసి (80సీట్స్) తోపాటు ఎంపిసి 40సీట్స్,బైపిసీ 40సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ,పైలట్ ప్రాజెక్టు క్రింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాలకు సరఫరా చేయబడిన కూరగాయలు,పండ్లు,గ్రుడ్లు మొదలగు సామాగ్రి తాజాగా విద్యార్థులకు అందించేందుకు అనువుగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌ను మంజూరు చేస్తూ,అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాల్లో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్ పై మంత్రి సంతకాలు చేశారు.ఈ రెండు పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా రాష్ట్రమంతా వీటిని విస్తరింప చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.షెడ్యూలు తెగలకు చెందిన విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడంలో సాంఘీక సంక్షేమ శాఖ నోడల్ శాఖగా పనిచేస్తుందని ఆగిపోయిన ఫీజు బకాయిలను చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కృషిచేస్తానని మంత్రి అన్నారు.

## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా రెవెన్యూ సేవలు

### రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయడంలో రెవిన్యూ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశించారు. ప్రతి వ్యక్తికి జననం నుండి మరణం వరకూ పలు రకాల సేవలు అంద జేయడంలో కీలక పాత్ర పోషించే రెవిన్యూ అధి కారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు, నేర్పుతో ప్రజలకు సేవచేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు నేర్పుతో ప్రజలకు సేవ చేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ ఉద్యోగులు అంతా గుర్తించాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై పలు ప్రాధాన్యతా అంశాల అమలుతీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబంధించి ప్రజలు ఎక్కువగా సమస్యలను ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుంటుందన్నారు. అసలు ఎటువంటి అంశాలు, సందర్భాల్లో ప్రజలు సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు.

# తిరుమల సమాచారం

## సమష్టిగా భక్తులకు సంతృప్తికర సేవలందిద్దాం

### - టిటిడి పరిపాలన భవనంలో ఇఒగా శ్యామలరావు బాధ్యతలు



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్‌లో వివిధ రకాలుగా పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమిష్టిగా భక్తులకు మెరుగైన సేవలందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు కోరారు. ఇందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, చిన్నపాటి లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని సూచించారు. టిటిడి ఇఒగా జె.శ్యామలరావు 16వతేదీ ఆదివారం తిరుమలలో స్వామి సన్నిధిలో సాంప్రదాయంగా బాధ్యతలు చేపట్టిన ఈయన పదిరోజులపాటు తిరుమల లోనే ఉండి భక్తులకు దర్శనం,వసతి, లడూ ప్రసాదాలు, ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ, రద్దీ పెరిగినపుడు వెలుపల క్యూలైన్ల క్రమబద్ధీకరణ ,ఆలయంలో స్వామివారికి సేవలు నిర్వహణ, కైంకర్యాలు వాటిపై పూర్తిస్థాయిలో పట్టుసాధించారు. సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలందించినపుడే వారు గోవిందుని దర్శనం చేసుకుని సంతోషంగా తిరుగు ప్రయాణం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తిని ఉద్యోగులకు కలిగించారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకుని టిటిడి పరిపాలన భవనంలో ఇఒగా ఆయన తన విధులను నిర్వహించారు.

ఇక్కడ అధి కారులు, ఉద్యోగులు, సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి వారినుండి అభినందనలు అందు కున్నారు. ఉద్యోగుల సంక్షేమానికి తనవంతుగా పూర్తిస్థాయి సహాయసహకారాలు అందిస్తానని, సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించి,సంస్థకు మరింత మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావును టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, రామచంద్రయాదవ్, గోల్కొండ వెంకటేశ్, వంకీపురం పవన్, హేమలత, డిప్యూటీ ఇఒలు తదితరులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లలో నిత్యాన్నదానం ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలిస్తున్నారు. బుధవారం తమిళనాడు చెన్నైకు చెందిన ఇన్ఫోకైజ్ ఇండియా లిమిటెడ్ సంస్థ బాలకృష్ణసుకుమార్ 10లక్షలు రూపాయలు విరాళాలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ మొత్తాన్ని బుధవారం ఉదయం అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ ఎం.రాజేంద్రకుమార్‌కు మునివెంకటేశ్వర్లు అందజేశారు. భక్తులకు నిరంతరాయంగా లేదు అని తెలియకుండా అన్నప్రసాదాలు వడ్డిస్తుండటం దాతలు నుండి విరాళాలకు ప్రోత్సాహంగా మారింది.

## రూ.కోటి విరాళమిస్తే ఉదయాస్తమానసేవ దర్శనం

**తిరుమల, జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనేగాక విదేశాల్లోఉన్న భక్తులు ఎవరైనా ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానానికి కోటిరూపాయలు విరాళమిస్తే ఆ దాతలకు ఏడుకొండలస్వామిచెంత తనివితీరా ఆర్జిత సేవలు వీక్షించే భాగ్యంకలుగుతుంది. ఈ భారీ నిధులతో దక్షిణభారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలనిర్మాణం జరుగుతోంది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సేవా కార్యక్రమాల్లో వైద్య,విద్యరంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత అధునాతన పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను టిటిడి ఆధ్వర్యంలో 2021 అక్టోబర్‌లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరుపతిలో ప్రారంభించారు. లక్షలాదిరూపాయలు ఖర్చుతో కూడుకున్న చిన్నపిల్లల గుండె వ్యాధులకు సంబంధించిన శస్త్రచికిత్సలను టిటిడి సహకారంతో ఉచితంగా చేస్తోంది. ఇప్పటివరకు 200పైగా గుండె శస్త్రచికిత్సలను విజయవంతంగా చేశారు. శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీ వైద్యాలయంగా తీర్చిదిద్దేందుకు టిటిడి దాతల సహకారం కోరింది. తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీగా తీర్చిదిద్దేందుకు కోటి రూపాయలు, విరాళాలిచ్చిన దాతలకు అపూర్వఅవకాశం కల్పిస్తోంది. టిటిడిలో సేవా టిక్కెట్లుగా తాత్కాలికంగా నిలుపుదలచేసిన ఉదయాస్తమానసేవ టిక్కెట్లను దాతలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. టిటిడి వద్ద నిల్వ ఉదయాస్తమాన సేవ టిక్కెట్లును పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలకు కోటిరూపాయలు, ఆపైగా విరాళాలిచ్చిన దాతలకు కేటాయిస్తున్నారు.

ఈ సేవా టిక్కెట్లు పొందిన భక్తులను 25 సంవత్సరాలుపాటు అనుమ తించి, ఏడాదిలో ఒకరోజు ఆరుమంది భక్తులను సేవలన్నిటీకీ అనుమతిస్తారు. ఏడుకొండల స్వామికి ఆగమోక్తంగా ప్రతిరోజూ తెల్లవారు జామున 2.30 గంటలకు జరిగే సుప్రభాత సేవ నుంచి తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవ, డోలోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణసేవ ఇలా అన్ని సేవలతో బాటు రోజంతా అన్ని సేవలకు ఈ టిక్కెట్లు కలిగిన భక్తులను అనుమతిస్తారు. దాతలు ఆన్‌లైన్‌లో టిటిడి వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

## వెంకన్న దర్శనాలకు పెరుగుతున్న డిమాండ్

### - ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదలైన గంటలోపే బుకింగ్



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ... కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ని మరింత దగ్గరగా తనివితీరా వీక్షించేందుకు వీలుగా అందుబాటులో ఉంచుతున్న ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు సామాన్య భక్తుల నుండి భలే ఆదరణ లభిస్తోంది. శ్రీవారి దర్శనాలకు సంబంధించి 90రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో ప్రతినెల 18వతేదీ నుండి 26వతేదీ వరకు విడుదలచేసే అన్ని రకాల దర్శనాలను భక్తులు బుక్ చేసు కునేందుకు వేచిచూడటం, గంటల సమయం లోనే ఈ టిక్కెట్లన్నీ బుక్‌అయిపోవడం జరుగు తోంది. తాజాగా రానున్న సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానమ్ విడుదల చేసిన అన్ని రకాల దర్శనాల ఆన్‌లైన్ టిక్కెట్లలో పలు ఆర్జితసేవల టిక్కెట్లను 25నిమిషాల వ్యవధిలోనే భక్తులు బుక్‌చేసు కోవడం జరిగింది. ఆర్జితసేవల్లో వేకువజామున గోవిందునికి జరిగే సుప్రభాత సేవ, తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, డోలోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలం కార సేవలు ఉన్నాయి. ఇవిగాక వారపు సేవలు అష్టదళ పాదపద్మా రాధన, సహస్రకళశాభిషేకం, తిరుప్పావడ సేవలు ఉంటాయి. ఈ సేవల టిక్కెట్లన్నీ సెప్టెంబర్‌నెల కోటా బుక్ అయ్యాయి. అలాగే వేకువజామున అంగప్ర దక్షణ టోకెన్లు శుక్రవారం మినహాయించి మిగి లిన అన్నిరోజుల్లోనూ 2.30గంటల వ్యవధిలో బుక్ అయ్యాయి. వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక దర్శనాల టోకెన్లను రోజుకు వెయ్యి లెక్కన 10 నిమిషాల్లోనే బుక్‌చేసుకున్నారు. ప్రతిరోజూ 300 రపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లకు సంబంధించి రోజుకు 25వేల టిక్కెట్లు 2గంటల వ్యవధిలో బుక్ అయ్యాయి. దీన్నిబట్టి భక్తులు స్వామివారి దర్శ నాలకు ఏ మేరకు ఆసక్తిచూపు తున్నారనేది తెలుస్తుంది. టిటిడి కూడా ఎప్పటికప్పుడు భక్తు లకు సంతృప్తికర, సులభ దర్శనం చేయిం చేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతిరోజూ తిరు మలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుం టున్న భక్తులు 90వేలమంది వరకు ఉండటం విశేషం.

27-6pg5.qxd OK:27-6pg5.qxd 1/1/02 7:55 AM Page 1



# కేజ్రీవాల్‌కు 3 రోజుల సిబిఐ కస్టడీ

## • మద్యం పాలసీ కేసులో ఢిల్లీ హైకోర్టు • ఐదు రోజుల కస్టడీ కోరిన సిబిఐ



**న్యూఢిల్లీ, జూన్ 26:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టుమూడురోజుల సిబిఐ కస్టడీకి అనుమతి నిచ్చింది. మద్యం పాలసీ కేసులో సిబిఐ ఆయ నను బుధవారం తీహార్ జైలువద్ద అరెస్టుచేసి కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరిచిన సిబిఐ ఐదురోజుల కస్టడీకి కోరింది.

అయితే కోర్టు మూడురోజుల కస్టడీని మాత్రమే అనుమతించింది. ఆయనను 29న సాయంత్రం ఏడు గంటల్లోగా కోర్టులో హాజరుపరచాలని సిబిఐని కోర్టు ఆదేశించింది. కోర్టులో విచారణ సమయంలో కేజ్రీవాల్‌తన వాదనలను తానే వినిపించారు. మనీష్‌సిసోడియాపై తాను వాంగ్మూలం ఇచ్చానని సిబిఐ చెపుతోందని ఇందులో వాస్తవం లేదన్నారు. మనీష్‌సిసోడియా నిర్దోషి అని ఆమ్ ఆద్మీపార్టీసైతం ఎలాంటి తప్పుచేయలేదని తానుసైతం నిర్దోషినేనన్నారు. కేసు విచారణ సమయంలో ఆయన స్వయంగా నిలుచుని మాట్లాడారు.

సిసోడియాపై వాంగ్మూలం ఇచ్చానని మీడియాకు సిబిఐ లీకులు ఇస్తోందని అభ్యంతరం వ్యక్తం చేసారు. తాను ఎలాంటిప్రకటన వాంగ్మూలం ఇవ్వలేదని తనను ఇప్పుడే అరెస్టుచేసారని రాబోయే మూడు నాలుగురోజులు ఇవే చెపుతారని ఈ విషయం మీడియాలో ప్రస్తావించి ఎలా పరువుతీస్తున్నారో కూడా రికార్డుల్లోకి తీసుకోవాలని కోరారు. విశ్వసనీయ వర్గాలు అన్న పేరుతో సిబిఐ నకిలీ సమాచారం వ్యాప్తిచేసి సంచలనాలకు కుట్రలు చేస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను సిబిఐ ఖండించింది. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచిన తర్వాత సిబిఐ తమ వాదనలు వినిపిస్తూ మద్యం దుకాణాలను ప్రైవేటీకరించా లని కేబినెట్‌సహచరుడు సిసోడియాను ఉద్దేశిస్తూ సిఫారసుచేసినట్లు కేజ్రీవాల్ చెప్పారని కోర్టుకు నివేదించింది. అయితే ఈ అంశాన్నే కేజ్రీవాల్ ఖండించారు. ఈకేసులో తనను సిబిఐ గత ఏడాది సాక్షిగా విచారించిన అంశాన్ని గుర్తు చేసారు. మద్యం విధానానికి సంబంధించి తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అప్పుడే దర్యాప్తుసంస్థకు వివరించానని చెప్పారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఢిల్లీ మంత్రి అతిశిని పరామర్శిస్తున్న అఖిలేష్ యాదవ్ తదితరులు

# ప్రతిపక్షాన్ని అనుమతిస్తారనే భావిస్తున్నాం

## స్పీకర్ అభినందన ప్రసంగంలో రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జూన్ 26:** ఇండియా కూటమి తరపున రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైనందుకు అభినంద నలని ఎఐసిసి నాయకుడు కూటమి నేత రాహుల్‌గాంధీ స్పీకర్ ఓంబిర్లాను అభినందిం చారు. సభ ప్రజల గొంతును సూచిస్తుందని సభలోప్రజల గొంతును లేవనెత్తడానికి ప్రతిపక్షా నికి అనుమతులు ఉంటాయని ఆశిస్తున్నట్లు రాహుల్ అన్నారు. ఈసభ భారత దేశ ప్రజల గొంతును ప్రతిబింబిస్తుందని, వాస్తవానికి ప్రభుత్వానికిరాజకీయ అధికారం ఉందని, కానీ ప్రతిపక్షం కూడా భారతప్రజల స్వరానికి ప్రాతినిధ్యం వహిస్తుందని రాహుల్ అన్నారు. గతసారికంటే ఈసారి ప్రతిపక్షం భారతీయ ప్రజల్లో గణనీయమైన విస్తృత వర్గానికి ప్రాతి నిధ్యం వహిస్తుందని ఎత్తిచూపిన గాంధీ సభలోప్రతిపక్షాల వాణిని వినిపించడం చాలా ముఖ్యమని అన్నారు.

ప్రతిపక్ష గొంతును మూయించడం ద్వారా మీరు సభను సమర్థ వంతంగా నడిపించగలరనే వాదన అప్రజాస్వా మికమని ఈ ఎన్నికల్లో భారత ప్రజలు ప్రతిపక్షం ఈ దేశ రాజ్యాంగాన్ని రక్షించాలని ఆశిస్తున్నారని, ప్రతిపక్షాలను అనుమతించడం ద్వారా అది సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసి స్తున్నారన్నారు. మీరు భారత రాజ్యాంగన్ని రక్షించే మీ కర్తవ్యం నిర్వర్తించాలని కొత్తగా ఎన్నికైన స్పీకర్‌నుద్దేశించి అన్నారు. కొత్తగా రెండోసారి ఎన్నికయిన స్పీకర్ ఓం బిర్లాను విపక్ష నేతలు అందరూ కలిసి అభినం దించారు. ప్రతి పక్షాలను సభలో అనుమతించి సభా గౌరవాన్ని మరింత ఇనుమడింపచేయ గలరని భావిస్తున్నట్లు చెప్పారు.



# ఎపి ఎలక్ట్రీషియన్‌కు దుబాయిలో జాక్‌పాట్

**దుబాయి, జూన్ 26:** ఉపాధికోసం దుబాయికి వెళ్లిన ఎపికి చెందిన ఒక తెలుగు వ్యక్తిని అదృష్టం వరించింది. నెలనెలా తానుచేసిన పొదుపుతో ఏకంగా రూ.2.25 కోట్లు గెలుచుకున్నాడు. బ్యాంకుల్లో సేవింగ్స్ స్కీమ్‌చందాదారులకు ఆఫర్‌కింద లక్కీడ్రా నిర్వహించగా అందులోమనోడు విజేతగా నిలిచాడు. దీనితో 46 ఏళ్ల ఎలక్ట్రీషియన్ బోరుగడ్డ నాగేంద్రం దుబాయిలో మిలియన్ డాలర్ల అంటే సుమారు 2.25 కోట్ల రూపాయల నగదు బహుమతం సొంతంచేసుకున్నట్లు ఖలీజ్‌టైమ్స్ ప్రకటించింది. ఏపీకి చెందిన బోరుగడ్డ నాగేంద్రం ఉపాధికోసం 2017లో యుఎఇ వెళ్లాడు. దుబాయిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అలా కరెంటుపనిచేస్తున్న ఆయన 2019 నుంచి తాను సంపాదించిన జీతంనుంచి నెలనెలా కొంత డబ్బు అంటే సుమారు 100 యుఎఇ దిర్హమ్స్‌ను నేషనల్ బాండ్స్‌లో పొదుపుచేస్తూ వచ్చాడు. అయితేఈ స్కీమ్ కట్టేవారికి బ్యాంకు అధికారులు రివార్డుప్రోగ్రామ్‌కింద లక్కీడ్రా తీసారు.

ఈ డ్రాలోనాగేంద్రం రూ.2.25 కోట్లు ఆతని సొంతం అయ్యాయి. తన కుటుంబానికిమెరుగైన జీవితాన్నిచ్చి పిల్లలకు మంచి విద్యను అందించేందుకు యుఎఇకి వచ్చాననినాగేంద్రం ఖలీజ్‌టైమ్స్‌తో చెప్పాడు. ఆతనికి 18 ఏళ్లకుమార్తె 16 ఏళ్లకొడుకు ఉన్నారు. ఇంతభారీ మొత్తం గెలవడంపట్ల ఆయన హర్షం ప్రకటించాడు. ఆ డబ్బు తన పిల్లల ఉన్నత చదువులకోసం తనకు అక్కరకు వస్తుందని, వారి భవిష్యత్తు బంగారంగా ఉంటుందని నాగేంద్రం ఆనందం వ్యక్తంచేసాడు. ఇదేకోవలో ఈఏడాది మేలో నిర్వహించిన దుబాయ్ డ్యూటీఫ్రీ మిలీనియం డ్రాలో పంజాబ్‌కు చెందిన మహిళకు మిలియన్ డాలర్ల బహుమతి వచ్చింది.

# ఒకే కుటుంబంనుంచి ఎంపిలుగా ఐదుగురు ప్రమాణం



**లక్నో,జూన్ 26:** ఎన్నికల్లో గెలవడం నేటి పరిస్థి తుల్లో అంత సులువేమీ కాదు. వార్డుసభ్యుడుగా గెలవాలంటేనే అష్టకష్టాలు ఎదుర్కొంటుంటారు. అదే ఎమ్మెల్యే, ఎంపి కావడం అంటే మామూలు విషయం కాదు. కానీ ఒక కుటుంబలో ఎమ్మెల్యే, ఎంపిలుకావడం ఎంతో సులువు. ఒక కుటుంబం నుంచి ఒకరిద్దరు ఎమ్మెల్యేలు కావడడమే కష్టం. సుదీర్ఘ రాజకీయ అనుభవంనుంచి ప్రజల ఆదరాభిమానాలు పొందితేనే ఒకే కుటుంబలో ఎక్కువమంది ప్రజాప్రతినిధులు అవుతారు. ఉత్తరప్రదేశ్‌నుంచి దివంగత సీఎం ములాయం సింగ్ కుటుంబానికిచెందిన వారు ఇపుడు ఐదు గురు ఎంపిలయ్యారు.

ఈ ఐదుగురు కూడా ఎంపిలుగా లోక్‌సభలో ప్రమాణంచేసారు. వాస్తవానికి యుపి మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్ తండ్రి ములాయంగ్‌సింగ్ యాదవ్ సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నారు. మూడుసార్లుయుపి ముఖ్యమంత్రిగా పనిచేసారు. ములాయంసింగ్ రాజకీయ వారసుడిగా అఖిలేష్‌యాదవ్ సమాజ్ వాదిపార్టీ బాధ్యతలు స్వీకరించి యుపి సీఎంగా కూడా పనిచేసారు. యాదవ్‌కుటుంబానికి యుపిలో గట్టి పట్టు ఉన్నది. ఈసారి ఎన్నికల్లో అఖిలేష్‌యాదవ్ కుటుంబా నికిచెందిన ఐదుగురు ఎంపిలుగా పోటీచేసి గెలిచారు. ఎస్పీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ యుపిలోని కన్నౌజ్ నుంచి గెలిస్తే ఆయన భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి నుంచి 2.21 లక్షల మెజార్టీతో గెలిచారు.

అఖిలేష్ యాదవ్ బంధువే అయిన ధర్మేంద్ర యాదవ్ ఆజంఘుఢ్‌నుంచి అక్షయ్ యాదవ్ ఫిరోజాబాద్‌నుంచి ఆదిత్యయాదవ్ బదౌన్ నియో జక వర్గాలనుంచిగెలిచి పార్లమెంటులో ప్రవేశిం చారు. ఈ విధంగా యుపిలో ఒక బలమైన సామాజికవర్గానికి చెందిన రాజకీయ దురంధ రుల కుటుంబంనుంచి మొత్తం ఐదుగురు ఒకే సారి పార్లమెంటుకు ఎన్నికకకావడం విశేషం. అది స్వర్గీయ ములాయం సింగ్‌యాదవ్ కుటుం బానికే ఆ ఘనత దక్కింది.

# స్పీకర్ ఎన్నికలో ఓటు వేయలేకపోయిన ఏడుగురు ఎంపిలు!



**న్యూఢిల్లీ, జూన్ 26:** లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభలోని ఏడుగురు ఎంపిలు ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారు. బుధవారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నికనిర్వహించారు. మూజువాణి ఓటుతో ఎన్డీఎకూటమి అభ్యర్థి ఓంబిర్లా స్పీకర్‌గా నెగ్గినట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించారు. దాంతో ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కెసురేష్ ఓడిపోయినట్లయింది. అయితే స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభలోని ఏడుగురు ఎంపి లకు ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఎందుకంటే ఆ ఏడుగురు ఇంకా లోక్‌సభ సభ్యు లుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తొలి రెండు రోజుల్లో ప్రొటెం స్పీకర్ మొత్తం 235 మంది సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మరో ఏడుగురు మిగిలిపోయారు. ఇవాళ మిగతా ఏడుగురి ప్రమాణ స్వీకారాలు పూర్తికాకుండానే స్పీకర్ ఎన్నికల నిర్వహించారు. దాంతో ఆ ఏడుగురు ఎంపిలకు స్పీకర్ ఎన్నిక సందర్భంగా ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఈ అవకాశం దక్కని ఎంపిల్లో ఇద్దరు ప్రముఖులు కూడా ఉన్నారు.

వారిలో ఒకరు కాంగ్రెస్ ఎంపి శశిథరూర్, మరొ కరు తృణమూల్ కాంగ్రెస్ ఎంపి శత్రుఘ్నసిన్హా. వీరితో పాటు తృణమూల్ కాంగ్రెస్ పార్టీకే చెందిన దీపక్ అధికారి, నురుల్ ఇస్లామ్, సమాజ్‌వాది పార్టీకి చెందిన అఫ్జల్ అన్సారీ, మరో ఇద్దరు ఇండిపెండెంట్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారు.

# రూ.650 కోట్లతో అయోధ్యలో 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్'!



**లక్‌నవ్, జూన్ 26:** అయోధ్యలో రూ.650 కోట్లతో 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్' నిర్మాణా నికి టాటా సన్స్ చేసిన ప్రతిపాదనకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నిన్న సిఎం యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన నిర్వహిం చిన ఆ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు ఆమోదించారు. 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్'కోసం రూ.1 నామమాత్రపు అద్దె ప్రాతి పదికన టూరిజం శాఖకు సంబంధించిన స్థలాన్ని 90 ఏళ్లపాటు లీజుకు ఇవ్వనున్నామన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా టాటా సన్స్ ప్రతినిధులు గతంలోనే తమ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లగా .. యూపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలిన సూచించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా దేశంలోని ప్రముఖ ఆలయాల నమూనాలను ఇక్కడ తీర్చిదిద్దినట్లు తెలిపారు. దీంతోపాటు టెంపుల్ సిటీ అయోధ్యలో మరో రూ.100 కోట్లతో టాటా సన్స్ చేపట్టన్ను వివిధ అభివృద్ధి పనులకూ మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. పురాత చారిత్రక కట్టడాలను పర్యాటక ప్రాంతా లుగా లఖ్‌నవ్, ప్రయాగ్ రాజ్, కపిలవాస్తు ప్రాంతాల్లో పిపిపి పద్ధతిలో హెలికాప్టర్ సేవలను అందుబాలులోకి తీసుకురావాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు మంత్రి వివరించారు.

# ఉక్రెయిన్‌లోకి అమెరికా మిలిటరీ కాంట్రాక్టర్లు

## కీలక నిర్ణయం దిశగా బైడెన్ సర్కార్!



**వాషింగ్టన్, జూన్ 26:** ఉక్రెయిన్‌కు సాయంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కీవ్‌కు మద్దతుగా అమెరికా మిలటరీ కాంట్రాక్టర్లను తరలించేందుకు బైడెన్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తోంది. దీంతో ఇప్పటివరకు అమల్లో ఉన్న అప్రకటిత నిషేధాన్ని తొలగించనున్నట్లు సిఎన్ఎన్ కథ నంలో పేర్కొంది. ఉక్రెయిన్ పాలసీకి సంబంధించి అమెరికా ప్రభుత్వం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాల్లో ఇది కూడా ఒకటిగా నిలవనుంది. రష్యా సైన్యంపై కీవ్ ఆధిపత్యం సాధించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుం దని భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ఒక్కసారి ఆమోదముద్ర పడితే ఈ యేడాదే అమల్లోకి రావచ్చు. దీంతో పెంటగాన్‌లోని పలు అమెరికా కంపెనీలు ఉక్రెయిన్ సైన్యానికి మద్దతుగా అక్కడ పనిచేసేందుకు అనుమతి ఇవ్వనుంది. దెబ్బతిన్న ఉక్రెయిన్ ఆయుధ వ్యవస్థల మరమ్మతులు, నిర్వహణను వేగవంతం చేసే అవకాశం ఈ నిర్ణయంతో లభిస్తుంది.

దాదాపు రెండేళ్లుగా బైడెన్ సర్కార్ అమెరికా జాతీయులను, సైనికులను ఉక్రెయిన్ సరిహద్దు ల్లోకి పంపించేందుకు తటపటాయిస్తోంది. అంతేకాదు తమతో అమెరికా మిలటరీ నేరుగా తల పడిందన్న భావన రష్యా వారికి కలగకూడ దని ఇన్నాళ్లు వేచిచూసింది. ముఖ్యంగా విదేశాంగశాఖ కూడా ఈవిషయంలో విముఖం గానే ఉంది. దీంతో ఇన్నాళ్లు అమెరికా ఇచ్చిన ఆయుధ వ్యవస్థలు దెబ్బతిన్న సందర్భాల్లోనూ వాటిని పోలాండ్, రొమానియా లేదా సమీపం లోని ఇతర నాటో దేశాలకు తరలించాల్సి రావడంతో తీవ్ర జాప్యం చోటుచేసుకొంటోంది. ఇక అమెరికా దళాలు వీటి రిపేర్లకు ఉక్రెయిన్ సేనకు వీడియో కాల్స్ లేదా సెక్యూర్ ఫోన్ల ద్వారానే సాయం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో రష్యా దళాలు క్రమంగా ముందుకు సాగడం, ఉక్రెయిన్‌కు అందాల్సిన నిధులను కాంగ్రెస్‌లో చాలాకాలం నిలిపేయడం వంటి సమస్యలు మొదలయ్యాయి. దీంతో ప్రభుత్వ నిధులతో పనిచేసే కాంట్రాక్టర్లను అక్కడకు పంపి ఆయుధాల మరమ్మతులు చేపట్టాలని భావిస్తు న్నారు. దీనికి ఈ యేడాది చివర్లో అమెరికా ఎఫ్16 కీవ్‌కు చేరనుండడంతో వాటి నిర్వహ ణకు కూడా ఈ సిబ్బంది ఉపయోగ పడను న్నారు. తమ ఆయుధాలతో రష్యా భూభాగంపై కీవ్ దాడులు చేయవచ్చని మే నెలలో బైడెన్ సర్కార్ అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత నెల రోజుల్లోనే మిలిటరీ కాంట్రాక్టర్లను పంపే ప్రతిపాదనను పరిశీలించడం గమనార్హం. దీనిపై అమెరికా అధికారులు మాట్లాడుతూ ముందే స్పందించడం తొందరపాటవుతుందన్నారు.

# మహారాష్ట్ర సిఎం నివాసానికి ముకేశ్ అంబానీ!

**ముంబయి, జూన్ 26 :** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ బుధవారం మహారాష్ట్ర సీఎం ఎకనాథ్ షిండేను కలిశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ బుధవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేను ఆయన నివాసంలో కలిశారు. జులై 12న జరగ నున్న తన కుమారుడు అనంత్ అంబానీ వివాహానికి హాజరుకావాలని ముకేశ్ సీఎంను ఆహ్వానించారు. ఆయనతోపాటు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ శిందేను కలిశారు. కాగా అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ముంబయిలోని అజయ్‌దేవగన్ ఇంటికివెళ్లి వివాహానికి రావల్సిందిగా స్వయంగా ఆహ్వానిం చారు. రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్, వ్యవస్థాపకురాలు నీతా అంబానీ కాశీ విశ్వనాథు డిని దర్శించి తొలి వివాహ పత్రిక సమర్పించి ఆశీస్సులు పొందారు. దర్శనా నంతరం ఆమె మీడియోతో మాట్లాడుతూ 'మన సంప్రదాయం ప్రకారం ముందుగా భగవంతుడి ఆశీస్సులు తీసుకుంటాము. భగవంతుడికి వివాహ ఆహ్వాన పత్రికను సమర్పించాను. 10 ఏళ్ల తర్వాత ఇక్కడికి వచ్చాను ఇక్కడ జరుగుతున్న అభివృద్ధ కాశీ విశ్వనాథ్ కారిడార్, నమో ఘాట్, సోలార్ ఎనర్జీ ప్లాంట్లు పరిశుభ్రం చూస్తుంటే సంతోషంగా ఉంద్ధి అని తెలిపారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ చిన్నకుమారుడు అనంత్ అంబానీ పారిశ్రామిక వేత్త వీరేన్ మర్చంట్‌కుమార్తె రాధికా మర్చంట్‌ల వివాహం జులై 12న ముంబయి లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగనుంది.

# అమెరికాలో కాల్పులు అయిదుగురి మృతి దుండగుడి ఆత్మహత్య

**వాషింగ్టన్, జూన్ 26:** అమెరికాలోని లాస్‌వెగాస్ సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్లలో అయిదుగు రిని కాల్చి చంపి, 13 ఏళ్ల బాలికను తీవ్రంగా గాయపరిచిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు వెల్లడించారు. నార్త్ లాస్ వెగాస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎదురుపడ డంతో నిందితుడు ఎరిక్ ఆడమ్స్ (57) తనని తాను కాల్చుకున్నట్లు తెలిపారు. వేర్వేరు అపార్ట్‌మెంట్లలో కాల్పులు జరిగినట్లు వచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దరు మహిళలు చనిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. పోలీసులు మరింత లోపలికి వెళ్లగా 13 ఏళ్ల బాలిక తీవ్రమైన గాయాలతో ఉండడం గమనించారు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమీపంలోని మరో అపార్ట్‌మెంట్లో ఇద్దరు మహిళలు, ఓయువకుడి మృతదేహాలను గుర్తిం చారు. దుండగుడి కాల్పుల్లో మొత్తం అయిదు గురు చనిపోయారని పోలీసులు నిర్ధారించారు. దీంతో ప్రమాదకారి అయిన ఓ సాయుధుడు సమీపంలో ఉన్నాడంటూ స్థానికులను పోలీ సులు అప్రమత్తంచేశారు. అతడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఒక దుకాణం దగ్గర్లో నింది తుడు కనిపించాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకోగా దుండ గుడు తుపాకీతో సమీపంలోని ఇంటి పెరట్లోకి పరిగెత్తాడు. తుపాకీ విడిచిపెట్టి లొంగిపోవాలని కోరినప్పటికీ అతడు నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. చివరకు తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు.

# వికీలీక్స్ వ్యవస్థాపకుడు అసాంజేకు విముక్తి

## సొంతదేశం ఆస్ట్రేలియాకు పయనం



**వాషింగ్టన్, జూన్ 26:** వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజేకు విముక్తి లభించింది. గూఢచర్యం ఆరోపణలను ఎదుర్కొంటూ ఇన్నాళ్లు బ్రిటన్‌లో తలదాచుకున్న ఆయనను విడిచిపెట్టాలని అమెరికా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీంతో ప్రత్యేక విమానంలో ఆయన తన సొంత దేశం ఆస్ట్రేలియాకు చేరుకోనున్నారు. అంతకుముందు అమెరికా న్యాయ విభాగంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గూఢచర్యం చట్టానికి విరుద్ధంగా జాతీయ భద్రతకు సంబంధించిన కీలక సమాచా రాన్ని పొందడం, వ్యాప్తి చేయడం వంటి నేరా లకు పాల్పడినట్లు కోర్టులో అసాంజే అంగీకరించారు. మూడు గంటలపాటు జరిగిన విచారణలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన వాక్ స్వాతం త్ర్యాన్ని తాను విశ్వసిస్తానంటూ పరోక్షంగా తన చర్యలను సమర్థించుకున్నారు. ఒక జర్నలిస్టుగా రహస్య పత్రాలను సేకరించి ప్రచురించినట్లు వెల్లడించారు. భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగం గానే తాను ఈ పని చేసినట్లు వెల్లడించారు. కానీ అది గూఢచర్య చట్టానికి విరుద్ధమని అంగీకరిస్తున్నానని పేర్కొన్నారు.

ఈ కేసును విచారించిన యూఎస్ డిస్ట్రిక్ట్ చీఫ్ జడ్జి జస్టిస్ రమోనా వి.మంగ్లోనా అసాంజే నేరాంగీకారానికి ఆమోదం తెలిపారు. ఇప్పటికే బ్రిటన్‌లో గడిపిన నిర్బంధ కాలాన్ని శిక్షగా పరిగణిస్తూ విడుదల చేస్తున్నట్లు తీర్పు వెలువరించారు. యుకె, యూఎస్‌లోని ఆస్ట్రే లియా రాయబారులతో కలిసి ఆయన కాన్ బెర్రాకు ప్రత్యేక విమానంలో బయలుదేరారు. యూఎస్‌కు చెందిన ఉత్తర మారియానా ద్వీపం రాజధాని అయిన సైపన్‌లో ఉన్న కోర్టులో అసాంజే విచారణకు హాజరయ్యారు. అమెరికాకు రావడానికి ఆయన నిరాకరించడం వల్లే విచారణ అక్కడ చేపట్టారు. పైగా ఆ భూభాగం ఆస్ట్రే లియా సమీపంలో ఉంటుంది. అసాంజే, అమెరికా న్యాయవిభాగం మధ్య కుదిరిన ఒప్పం దాన్ని ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్ స్వాగతిం చారు.

ఇది సున్నితమైన అంశమైన నేపథ్యంలో దీనిపై మరిన్ని వ్యాఖ్యలు చేయలేమని పేర్కొ న్నారు. ఈ కేసులో ఓ సానుకూల పరిణామం కోసం ప్రభుత్వం తరపున అన్ని ప్రయత్నాలు చేశామని తెలిపారు. కేసు పూర్వాపరాలను పక్కనపెడితే విచారణ మాత్రం చాలా సుదీర్ఘంగా కొనసాగిందని అభిప్రాయపడ్డారు.

అసాంజేను మరింత కాలం బందీగా ఉంచడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టమైం దన్నారు.

# అలనాటి సహనటులు నేడు చట్టసభకు ప్రతినిధులు



**న్యూఢిల్లీ, జూన్ 26:** ఒకనాటి సహనటులు నేడు ఎంపిలుగా పార్లమెంటులోకి అడుగుపెట్టారు. వీరిలో ఒకరు కేంద్ర మంత్రి కాగా మరొకరు సినీరంగంనుంచి రాజకీయాల్లోకి అరంగేట్రంచేసి తొలిసారి పార్లమెంటులోకి ప్రవేశించిన వారు. వారే హిమాచల్‌ప్రదేశ్ మండి ఎంపి కంగనా రనౌత్, మరొకరు హాజీపూర్‌నుంచి ఎన్నికైన లోక్‌జనశక్తిపార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్. వీరిద్దరు పార్లమెంటులోకి ప్రవేశిస్తూ ఒకరినొకరు కరచాలనం చేసుకున్నారు. పలకరిం పులు పరామర్శలతో నవ్వుకుంటూ ఇద్దరూ లోపలికి ప్రవేశించడం అక్కడున్న కెమేరాలకు చిక్కారు. వీరద్దిరూ 2011లో మిలేనా మిలే హమ్ అనే చిత్రంలో నటించారు. తన్వీర్‌ఖాన్ దర్శకత్వం వహించినచిత్రంద్వారా చిరాగ్‌పాశ్వాన్ అరం గేట్రంచేసారు. నటుడిగా మారిన రాజకీయ వేత్తచిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీ అద్యక్షుడు అయ్యారు. ఆయన ఇపుడు కేబినెట్‌మంత్రిగా ఆహారశుద్ధి పరిశ్రమల పోర్టుఫోలియోకు బాద్యత వహిస్తున్నారు.

## మంచు ముసుగులో మన్యం

డుంబ్రిగుడ రూరల్, జూన్ 26, ప్రభాతవార్త



మన్యంలో బుధవారం ఉదయం పొగ మంచు తీవ్రంగా ఉండడంతో అరకు పాడేరు ప్రధాన రహదారిలో నడుస్తున్న వాహనదారులకు పొగ మంచుతో కాస్త ఇబ్బందులు ఏర్పడింది. దట్టమైన పొగ మంచు ఉండడంతో వాహనదారులు, మైదాన ప్రాంతం నుంచి వచ్చిన పర్యాటకులు లైట్లు వేసుకుని ప్రయాణం సాగించారు. మన్యంలో వింత వాతావరణం ఏర్పడుతుంది. ఉదయం మంచు, మధ్యాహ్నం ఎండ, సాయంత్రం వర్షం దీంతో వింత వాతావరణ ఏర్పడుతుంది. మైదాన ప్రాంతం నుంచి వచ్చిన పర్యాట కులకు వింతగా కనిపిస్తుంది. వాతావరణం కించమండ వారపు సంతకు కాయగూరలు విక్రయించికి వెళుతున్న రైతులు కూడా మంచుతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## పెంపుడు కుక్క కాటుకు మృతి చెందిన తండ్రి కొడుకులు

భీమునిపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



భీమిలిలో పెంపుడు కుక్క కాటు వేయడంతో తండ్రి, కుమారుడు అను ఇద్దరు మృతిచెందిన ఘటన విశాఖ జిల్లా భీమిలి లో జరిగింది. ఇందులో తండ్రి నరసింగరావు (59), కుమారుడు భార్గవ్ (27)లను వారం రోజులు క్రితం వారి పెంపుడు కుక్క కాటు వేసింది. భార్గవ్ ముక్కు మీద నరసింగ రావును కాలుపై కాటు వేసింది. ఈ ఘటన జరిగిన రెండు రోజులకు కుక్క చనిపోవడంతో వారు అప్రమత్తమై యాంటీ రేబిస్ ఇంజక్షన్ తీసుకున్నారు. అయితే అప్పటికే మెదడు, కాలేయం, ఇతర భాగాలకు రేబిస్ సోకటంతో చికిత్స పొందుతూ మరణించారు.

## విద్యావ్యవస్థ నాశనం కోరే జిఓ 117ను రద్దు చేయాలి..!

### విద్యాశాఖమంత్రికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి

భీమునిపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



విద్యా వ్యవస్థను నాశనం చేస్తూ, పల్లెలకు ప్రభుత్వ విద్యను దూరం చేసే ఆలోచనతో గత జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ నెంబర్ 117ను రద్దు చేసి ఆదుకోవాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు. ఎటువంటి మౌలిక సదుపాయాలు లేని, రవాణ సదుపాయాలు లేని గ్రామాల్లో పిల్లలు కూడా ఉన్నతవిద్యను అవలంభించాలన్న లక్ష్యంతో ప్రతీ పల్లెకు కూడా ప్రాథమిక పాఠశాలలను గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసాయని గంటా నూకరాజు అన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలు ప్రాథమిక పాఠశాలలో ఉంటారు కాబట్టి వారి సౌకర్యార్థం ఇటువంటి సౌలభ్యం కల్పించారని చెప్పారు. ఎన్నో ప్రభుత్వాలు మారాయని ఎవరూ కూడా ఈ పాఠశాలల జోలికి పోలేదని అన్నారు. కానీ గత సైకో ప్రభుత్వంలో పల్లెల ప్రజలు విద్యకు దూరంగా ఉండాలని అనుకున్నారో, వారు చదువుకుంటే పాలకులకు ఎక్కడ ఇబ్బందులు వస్తాయని భావించారో... తెలియదు గాని తెరమీదకు జిఓ 117ను తీసుకొని వచ్చారని అన్నారు. దీని కారణంగా పాఠశాలలో పిల్లలు తక్కువగా ఉన్నారన్న కారణంతో 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేశారని అన్నారు. దీని కారణంగా దూరంగా ఉండే ఉన్నత పాఠశాలలకు పిల్లలు వెళ్ళవలసి వస్తుందని, ఇబ్బందులు ఉన్నాయని తల్లిదండ్రులు, విద్యా సంఘాలు ఎంత మొత్తుకున్నా జగన్ రెడ్డి సర్కార్ పెడచెవిన పెట్టిందని చెప్పారు. దీని కారణంగా పిల్లలు, తల్లిదండ్రులు చాలా వరకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది పిల్లలకు విలువలతో కూడిన విద్యను ఎయిడెడ్ పాఠశాలలు అందించాయని అన్నారు. పేద, ధనిక అని తేడా లేకుండా ఎంతోమందికి ఆదర్శ పాఠశాలలుగా నిలిచాయని చెప్పారు. కానీ గత ప్రభుత్వ తుగ్లక్ చర్యలు కారణంగా ఎయిడెడ్ పాఠశాలలను మూసివేశారని, వాటి స్థానంలో ప్రైవేటుగా నడుపుకోవాలని అల్టిమేట్ జారీ చేశారని చెప్పారు. ఇప్పుడు కొన్ని వేలమంది పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడిందని చెప్పారు. దయచేసి ఈ ప్రజా కూటమి ప్రభుత్వంలో పల్లెప్రజలకు, ఎయిడెడ్ పాఠశాలలో చదువుకున్న పిల్లలకు మంచి జరిగేవిధంగా ఆలోచన చేసి గత ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ నెం.117 రద్దుచేసి అండగా ఉండాలని మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ బాబుకి గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.

## మత్తుని ఆపకపోతే బ్రతుకు చిత్తు అయిపోద్ది

### డైట్ ప్రిన్సిపాల్ ఎం.జ్యోతికుమారి

భీమునిపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో బుధవారం జరిగిన ప్రపంచ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యవ్వన ప్రాయంలో అనేకమంది, అనేక రకాలైన మత్తు పదార్థాలకు అలవాటు పడిపోతూ ఉన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులలో లేక స్నేహితులలో ఎవరైనా మత్తుకు అలవాటు పడినవారు ఉన్నట్లయితే, తప్పనిసరిగా వారిని సంస్కరించవలసిన బాధ్యత మనపైన ఉందన్నారు. అటువంటి వారిని కౌన్సిలింగ్ ద్వారాను, చికిత్స ద్వారాను సాధారణ వ్యక్తులుగా తయారు చేయవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన చేసుకుని, తమ కుటుంబాలలో సమాజంలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు ప్లకార్డులతో 'మత్తు వద్దు- చదివే ముద్దు', 'సే నోటు డ్రగ్స్', 'మత్తు వదలరా - జీవితమే ముద్దురా' అనే నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.మాణిక్యం నాయుడు సీనియర్ అధ్యాపకులు ఎల్.సుధాకర్, జిబిఎస్ నాగేశ్వరరావు, గొట్టేటి రవి అధ్యాపకులు సీపీ సోమయాజులు, ఎం.మహాలక్ష్మి, జే.మాధవి, ఎస్.త్రినాధరావు, పి.హరిణి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గరే సదానంద

భీమునిపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం తగరపు వలస జీవీఎంసీ 1వ వార్డు యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద తన సొంత నిధులతో యువకుల ఉపయోగపడే జిమ్ పరికరాలను అందజేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భీమిలి తెలుగుదేశం అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఈ ప్రాంతంలో ఉన్న యువకులకు జిమ్ పరికరాలు అందజేసిన తెలియజేసిన సదానంద గంటా శ్రీనివాసరావు విజయం అనంతరం తగరపువలస, గాంధీ బొమ్మ సెంటర్, రామన్నపేట, బాలాజీ నగర్, బంగ్లా మెట్ట, వెంకటేశ్వర మెట్ట, తదితర ప్రాంతాలకు చెందిన యువకులు అప్పుడు ఇచ్చిన హామీ మేరకు తన సొంత నిధులతో జిమ్ పరికరాలు అందజేశారు. ఈ ప్రాంతాలకు చెందిన యువతకు గరే సదానందను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించారు. పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న యువకుల అభ్యర్థన మేరకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూత్ అందరూ కలిసి కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితమ్మను కలిసిన టీడీపి, జనసేన, బిజెపి నాయకులు

నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మను మండలంలోని ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా నక్కపల్లిలోని క్యాంప్ కార్యాలయం వద్ద కలిశారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసినందుకు వారందరినీ ఆమె అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు మీగడ సత్యనారాయణమూర్తి, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో కలిశారు. కలిసిన వారిలో మండల బిజెపి అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ, నల్లల దొరబాబు, దేవవరపు లోవరాజు, అద్దూరి చిన్న, గూడెపు సింహాద్రి, నల్లల దొరబాబు, డీలర్ల సంఘం నాయకుడు నల్లల ఈశ్వరరావుతో పాటు పలువురున్నారు.

## అనితమ్మను సత్కరించిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు

నక్కపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ బాధ్యతలు చేపట్టి నక్కపల్లి వచ్చిన సందర్భంగా నక్కపల్లి బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయం వద్ద కలిసి ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపల్ సువర్ణ ఆధ్వర్యంలో ఆమెను కలిసి పాఠశాలకు సంబంధించిన పలు విషయాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. కొద్ది రోజుల్లో పాఠశాలకు వస్తానని విద్యార్థినులతో అన్ని విషయాలు మాట్లాడుతానని వారికి తెలిపారు.

## హోం మంత్రి దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు : యుటిఎఫ్

నక్కపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగల పూడి అనితని అనకాపల్లి యుటిఎఫ్ జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా మంగళవారం రాత్రి క్యాంప్ కార్యాలయం వద్ద కలిశారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రానికి హోమ్ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి వచ్చిన యుటిఎఫ్ నాయకులు ఆమెను అభినందించి యుటిఎఫ్ డైరీ అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.శ్రీలక్ష్మి, గొంది చినబ్బాయ్, మహిళా ఉద్యోగుల పక్షంగా ఈ క్రింది అంశాలపై వినతిపత్రం అందజేశారు. మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనిచేసే కార్యాలయా లలో లైంగిక వేధింపులు అరికట్టేందుకు తగు చర్యలు చేపట్టాలని, ప్రతీ జిల్లా స్థాయి హెచ్‌ఓడి కార్యాలయాల్లో మహిళా ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయాలని, మహిళా ఉద్యోగుల మహిళల పిర్యాదుల పరిష్కారం కోసం, ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఒక మహిళా యుటిఎఫ్‌ను నియమించాలని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. జీఓ 117 రద్దు గూర్చి, ఇటీవల ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన మైదాన ప్రాంత ఉపాధ్యాయుల గూర్చి ప్రస్తావించగా ప్రస్తావించగా స్పందించిన మంత్రి మాట్లాడుతూ తాను విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా సహాధ్యక్షులు కట్ట శ్రీను, సీనియర్ నాయకులు కృష్ణంరాజు, వెంకట్రావు, శేషకుమార్, కట్టా శ్రీరామచంద్ర మూర్తి, శ్రీను, రాజునాయుడు, సతీష్, కొండయ్య, వరప్రసాద్, బాబూరావు, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, ఎలమంచిలి, అనకాపల్లి, కోటవురట్ల మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి : నక్కపల్లి సీఐ అప్పన్న

ఎస్.రాయవరం, జూన్ 26, ప్రభాతవార్త



విద్యార్థులు మత్తు పదార్ధాలకు, చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలని నక్కపల్లి సీఐ అప్పన్న అన్నారు. బుధవారం నాడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అడ్డురోడ్డులో గల ప్రజ్ఞ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంచి భవిష్యత్తు ఉన్నటువంటి యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారి తమ జీవితాన్ని కోల్పోతున్నారని, మత్తుకు అలవాటుపడిన విద్యార్థులు జీవితాన్ని నరకప్రాయం చేసుకుంటూ తమ తల్లిదండ్రుల కలలను, ఆశయాలను నీరుగారుస్తున్నారని అన్నారు. ఇటువంటి చెడు వ్యసనాలకు యువకులు, విద్యార్థులు దూరంగా ఉండి సమాజంలో ఒక ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాక్షించారు. అనంతరం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణరావు, ప్రజ్ఞ కాలేజ్ ప్రిన్సిపాల్ రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు అక్రమ రవాణాపై అవగాహన

నక్కపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో అవగాహన సదస్సు విద్యార్థులతో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు సీఐ అంబటి విజయకుమార్ నేతృ త్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా దుర్వినియోగిస్తే జరిగే అనర్థాలను బోధించడం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిఘా ఉంచి, అట్టి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి, డ్రగ్స్ రహిత నక్కపల్లిగా ఏర్పడే విధంగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలోని గంజాయి అక్రమ రవాణా దుర్వినియోగం అరికట్టేందుకు జిల్లా ఎస్పీ నేతృత్వంలో కఠిన చర్యల్లో భాగంగా జిల్లాలో 4 స్టాటిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు 11 డైనమిక్ చెక్ పాయింట్లు గుర్తించి, ప్రత్యేక బృందాలతో రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కంట్రోల్ రూమ్ నుండి చెక్ పోస్ట్ లు దగ్గర ఉన్న కెమెరాల ద్వారా వీక్షించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికడదమన్నారు. ప్రతి ఏటా జూన్ 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ. కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నా మన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అమ్మకాలు లేదా వినియోగిస్తున్న వారి సమాచారం 14500 లేదా డయిల్ 100/112 9440796105 తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుడు ఏడిద వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## విద్య, ఆరోగ్య కార్యక్రమాలపై ప్రధానోపాధ్యాయులతో సమావేశం : ఎం.ఈ.వో.కె.నరేష్

### ముఖ్య అతిథిగా స్థానిక ఎం.పి.డి.వో శ్రీనివాసరావు, డిప్యూటి తహశీల్దార్ చైన్‌లు

నక్కపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



వర్షాకాలంలో విజృంభిస్తున్న డయేరియా నివారణ పట్ల గ్రామాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని స్థానిక మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో మండలవిద్యా శాఖాధికారి కె.నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యా కార్యక్రమాల అవగాహన సమావేశానికి పలు ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. నూతన విద్యాసంవత్సరంలో అమలు చేయవలసిన వివిధ కార్యక్రమాలను ఆయన ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. నేను బడికి పోతా విద్యాప్రకాష్ విద్యాప్రవేశ్ తదితర ప్రభుత్వ విద్యాకార్యక్రమాలతో పాటు డయేరియా నివారణా ర్యాలీలు చేపట్టి పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. డయేరియా రహితంగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ప్రజలలో చైతన్యం కలగజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.నూకరాజు నారాయణరావు, సుందరరావు తదితరులు హాజరయ్యారు.

## రేషన్ పంపిణీలో ఎలాంటి అవక తవకలకు అవకాశం ఇవ్వవద్దు

### తహశీల్దార్ మౌలానా ఫాజిల్

వి.ఆర్.పురం, జూన్ 26, ప్రభాతవార్త



ప్రభుత్వ చౌకా దుకాణాల్లో ప్రజలకు అందించే రేషన్ పంపిణీలో డీలర్లు ఎలాంటి అవక తవ్వకాలకు తావివ్వ వద్దని, తహశీల్దార్ మౌలానా ఫాజిల్ డీలర్లకు ఉద్బోధించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో, తహశీల్దార్ చౌక దుకాణాల నిర్వాహ కులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మౌలానా ఫాజిల్ నిర్వాహకులకు రేషన్ పంపిణీ, మిడ్ డే మీల్స్‌కు చేసే సరఫరా విషయమై పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎం.ఇ.ఒ లక్ష్మీనారాయణ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మడకం రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, చౌక దుకాణాల డీలర్లు గొర్రె రామారావు, రాంబాబు, శారద, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక ఎమ్మెల్యే పల్లాతో మాజీ ఎంపీ పప్పల భేటీ

గాజువాక, జూన్ 26, ప్రభాతవార్త



గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు బుధవారం గాజువాక పార్టీ కార్యాలయంలో భేటీ అయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఈనెల 27న పదవీ బాధ్యతలు చేపడుతున్న ఎమ్మెల్యేను మాజీ ఎంపీ అభినందించారు. పార్టీ సీనియర్ నాయకుల సలహాలు సూచనలు తీసుకుంటానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## నేడు అల్లూరి జిల్లా కొత్త కలెక్టర్ దినేష్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

పాడేరు, జూన్26, ప్రభాతవార్త



ఈ నెల 27న గురువారం అల్లూరి జిల్లా కలెక్టర్‌గా దినేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కలెక్టర్‌ను అల్లూరి జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేయడంతో నేడు భాధ్యతలు చేపట్టనున్నారు.

## గంజాయి రహిత ఏజెన్సీగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### పాడేరులో 1కె రన్

పాడేరు, జూన్26, ప్రభాతవార్త






గంజాయి రహిత ఏజెన్సీగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని.. విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నభ్యసిస్తూ గంజాయికి, మత్తుపదార్దాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు. చెడు వ్యసనాలకు యువత బానిసలై భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు గంజాయి, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం పాడేరు ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పాడేరు మన్యంలోని యువత ఇతర రాష్ట్ర వారు వ్యాపారాలు చేస్తూంటే స్థానిక యువత జైళ్లలో ఉంటున్నారని ఇది గ్రహించాలని ఏఎస్పీ విద్యార్థులకు అయన పిలుపునిచ్చారు. గంజాయి రవాణా, సాగు చేయడం, లావాదేవీలు చేయడం నేరమని వాటికి 10 నుంచి 20 ఏళ్ల వరకూ జైలు శిక్ష పడుతుందన్నారు. ఎక్కడైన గంజాయి నిల్వ ఉంచిన, రవాణా చేస్తున్న తమకు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కన్న కలలను యువత జల్సాలు, చెడు వ్యసనాలకు బానిసలై యువకులు దారి తప్పుతున్నారాన్నారు. చెడు అలవాట్లకులోనై సరిపడా డబ్బు లేకపోవడంతో క్షణికావేశంలో ఎంతటికైనా తెగిస్తుందన్నారు. తెలిసీ తెలియని వయస్సులోనే నేరాకు పాల్పడుతూ జైలు పాలవుతున్నారనీ ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. యువత మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై కచ్చితంగా దృష్టి పెట్టాలన్నారు అతి గారాబం, అతి నమ్మకం పనికి రాదనీ ఇంట్లో బయట వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న పిల్లల వ్యవహా శైలిని కనిపెట్టుకొని ఉండాలనీ ఎస్పీ సూచించారు. ఏఎస్పీ ధీరజ్ మాట్లాడుతూ నూ పిల్లలు అలాంటి తప్పు చేయరు అనే గుడ్డి నమ్మకంతో వదిలేస్తున్న పిల్లలే మత్తు వ్యవసనాలకు బానిసలవుతున్నారన్నారు. ప్రేమ, ఆప్యాయత, నమ్మకం ఉండాల్సిందే. దీంతో పాటు కనీస పర్యవేక్షణ చాలా అవసరం, గంజాయి, వినియోగం, విక్రయాల్లో యువత ఎక్కువ ఉంటున్నారు పిల్లల ప్రవర్తన, వచ్చే మార్పులను గమనించి ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుండాలాన్నారు. ఏఈఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడుమార్గలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాల వల్ల విద్యార్థుల జీవితం నాశనమయ్యే అవకాశముందని, వీటికి దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా పాడేరు ఏఎస్పీ దీరజ్ ఆదేశాల మేరకు పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు 1కె రవ్ కార్యక్రమం నిర్వహించారు. గంజాయి సాగు వద్దు మీ జీవితాలు నాశనం చేసుకోవద్దు అంటూ నినాదాలు చేశారు అనంతరం అంబేద్కర్ జంక్షన్‌లో మానవహారం చేసారు. పోలీస్ ఇన్ స్పెక్టర్ దేవరాపల్లి నవీన్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గంజాయి రవాణా సాగు ఎక్కువ జరుగుతుందన్నారు యువత మీ బంగారు భవిషత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమానికి పాడేరు ఎస్ఐలు జి.లక్ష్మణరావు, రంజీత్, పోలీసులు, పాడేరు పట్టణంలో ఉన్న వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గిరిజన ప్రాంతంలో సేవలందించడం అదృష్టం

### జిల్లా కలెక్టరుకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు -పక్కా వ్యూహంతో ఎన్నికలు

### విజయవంతం - అందరి సహకారంతో విధులు : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత

పాడేరు, జూన్26, ప్రభాతవార్త



స్వచ్ఛమైన గిరిజన ప్రాంతం అందమైన ప్రకృతి ఒడిలో సేవలందించడం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్ అధ్యక్షతన బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ను అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విజయం ప్రజాస్వామ్య విజయమని, ఎన్నికల సంఘం విజయమని పేర్కొన్నారు. అందరి సహకారంతో పక్కా వ్యూహంతో ఎన్నికల విధులను విజయ వంతంగా నిర్వహించామని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లా సువిశాలమైనదని అమ్మవారి ఆశీస్సులతో సేవలందించానని అన్నారు. నాలుగు నెలలు అధికారులతో పని చేశానని, ప్రజలకు సేవలందించ లేకపోయానన్నారు. పొలిటికల్ పార్టీలు, పాత్రికేయులు చక్కని సహకారం అందించారని అన్నారు. ఎన్నికల నేపధ్యంలో సామాజిక పింఛన్లు, వైద్యపరమైన సేవలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపామన్నారు. నాలుగు నెలలు నాలుగు వారాలుగా గడిచిపోయాయని చెప్పారు. జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు ఎన్నికల సమయంలో చక్కని సహకారం అందించారని పేర్కొన్నారు. అమ్మవారి జాతరను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయ వంతంగా నిర్వహించగలిగానన్నారు. జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా ఎన్నికలు నిర్వహణలో జిల్లా కలెక్టర్ అండగా నిలిచి నిరంతరం సహకారం అందించారని చెప్పారు. ఎప్పటికప్పుడు సూచనలు చేసేవారని చెప్పారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిందన్నారు. పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం రంపచోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాయకత్వంలో ఎన్నికలను విజవంతం చేశామన్నారు. రంపచోడవం సబ్ కలెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ నిరంతరం సలహాలు సూచనలు ఇస్తూ కలెక్టర్ అందించిన సహకారంతో ఎన్నికలను విజయవంతం చేసామన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ బౌగోళికంగా అతిపెద్ద జిల్లా, సెక్యూరిటీ సమస్యలున్నప్పటికి సార్వత్రిక ఎన్నికలను, మోదకొండమ్మ అమ్మవారి జాతరను విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఆర్‌డిఓ చైతన్య, ఎస్పీ ధీరజ్, డి.ఆర్.ఓ బి.పద్మావతి, ఎస్‌డిసిలు వి.వి. ఎస్. శర్మ, భవాని, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి. ఆర్.ఎం.రాజు, డి.ఆర్.డి.ఏ.పి.డి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా, జిల్లా వ్యవసాయాధికారి నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ విజయ సునీతను సత్కరిస్తున్న జిల్లా పాత్రికేయులు

పాడేరు, జూన్26, ప్రభాతవార్త




అల్లూరి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.విజయ సునీత ను ప్రభుత్వం బదిలీ చేసిన విషయం విదితమే. బదిలీపై వెళుతున్న కలెక్టర్ విజయ సునీతకు అల్లూరి జిల్లా ప్రింట్ అండ్ మీడియా ప్రతినిధులు కలిసి కలెక్టర్‌కు శాలువా కప్పి, పూలగుచ్ఛాలను అందజేసి మన్యప్రజల అరాధ్యదేవత పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుల పీ.సత్యనారాయణ, బి.నాగరాజు, పిడి చక్రవర్తి, దుర్గాప్రసాద్, మహేష్, శివకుమార్, ఎపీఓ పీ.రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే బదిలీపై వెళుతున్న కలెక్టర్ విజయ సునీతకు డీపీఆర్ఓ కార్యాలయం ఎపీఓ పి.రాములు ఆద్వర్యంలో సిబ్బందితో కలిసి కలెక్టర్‌కు శాలువా కప్పి, పూల గుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంధ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## షట్టర్ తాళాలు విరగగొట్టి దొంగతనాలకు పాల్పడిన నేరస్తులు అరెస్ట్

### 13 కేసులలో రూ.2 లక్షల 41 వేల 500లు చోరీ సొత్తు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ నగరంలో పలు ప్రాంతాల్లో షట్టర్ తాళాలు విరగగొట్టి దొంగతనాలకు పాలపడిన నేరస్తులను క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డీసీపీ వెంకటరత్నం వివరాలు తెలియయజేసారు ఈ నెల 21వ తేదీన ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐస్ క్రీమ్ షాప్, ఆయుర్వేదిక ప్రోడక్ట్స్ షాపుల షట్టర్లు విరగొట్టి నేరాలకు పాలపడ్డారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే విధంగా నగరంలోని గాజువాక, న్యూ పోర్ట్, మహారాణిపేట, కంచరపాలెం, 4 టౌన్, పెందుర్తి, మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలలో కూడా నేరాలు జరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి వెంకట రత్నం పర్యవేక్షణలో అధికారులు ఒక స్పెషల్ క్రైమ్ టీం ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు షట్టర్ తాళాలు విరగగొట్టి దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు ముద్దాయిలు పెదగంట్యాడకు చెందిన చిత్తారపు అభిషేక్ అలియాస్ అభి, (19), పశ్చిమ గోదావరి జిల్లాకి చెందిన కింగం హరి గణేష్( 18), జువ్వాల అశోక్ అలియాస్ బబ్లు(18)లను నేరస్తులను పెద గంట్యాడ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకొన్నారు. వారి నుండి 13 కేసులలో 6 సెల్ ఫోన్లు, నగదు రూ.35,400లు, కెనాన్ 80డి కెమెరా, 2 మోటార్ సైకిల్స్ , నేరం చేయడానికి ఉపయోగించిన ఇనుప రాడ్ స్వాదీనం చేసుకొన్నారు. స్వాధీనం చేసుకొన్నా చోరీ సొత్తు విలువ రూ.2,41,500లు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## ఏళ్లు గడుస్తున్న ప్రారంభం కానీ ఏకలవ్య పాఠశాల

డుంబ్రిగుడ, జూన్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలో రూ.సుమారు12 కోట్ల తో నిర్మాణం చేసిన ఏకలవ్య పాఠశాల ఏళ్లు దాటిన ప్రారంభానికి నోచుకోకపోవడంతో పలు విమర్శలకు దారి తీస్తుంది. కొంత నిర్మించినప్పటికీ కొన్ని పనులు కాంట్రాక్టు లో నిర్లక్ష్యంతో అసంపూర్తిగా దర్శనమిస్తుం దని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. పాఠశాల భవనం లేక అరకులోయ మండలంలోని నిర్వహణ కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వం హయంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ, మంత్రులు ఎమ్మెల్యేలు భవనం నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా హాస్టల్ నిర్వాహణ నిర్వహించాలని అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ గుతేందరుడు నిర్లక్ష్యంగా నిర్మాణం చేయడంతో నిర్మాణానికి నోచుకుపోవడం లేదు. తక్షణమే దీనిమీద అధికారులు దృష్టి పెట్టి భవనం పూర్తి చేసి ప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

డుంబ్రిగుడ రూరల్, జూన్ 26, ప్రభాతవార్త



అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రం లో ఎస్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల ద్వారా భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజ లు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే సమాజం తిరోగమనంలో ప్రయాణిస్తుందని గ్రామంలో తెలియని వారికి అవగాహన కల్పించవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. డ్రగ్స్ నివారణ అందరి సహకారంతోనే నివారణ సాధ్యపడుతుందని ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు.

## మత్తు మాదక ద్రవ్యాల కట్టడిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

### వి.ఆర్.పురం ఎస్.ఐ కె.నాగరాజు పిలుపు

వి.ఆర్.పురం, జూన్ 26, ప్రభాతవార్త



సమాజాన్ని పట్టి పీడిస్తున్న, మద్యం, మత్తు, మాదక ద్రవ్యాలతో భావితరాలకు ఉన్న ప్రమాదాన్ని విద్యార్థులు అవగాహన చేసు కొని, వాటి నియంత్రణలో భాగ స్వాములు కావాలని వి.ఆర్.పురం ఎస్.ఐ కె.నాగరాజు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. బుధవారం జాతీయ మత్తు, మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా, చింతూరు ఎ.ఎస్.పి కె.వి మహేశ్వర్ రెడ్డి, ఎటపాక సిఐ రామారావుల ఆదేశాల మేరకు మండల కేంద్రం విఆర్ పురంలో పోలీసులు విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిం చారు. ఎస్.ఐ నాగరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనిషిలో మత్తు అనే ఒక విష సంస్కృతి ధూమపానం తోనే ప్రారంభం అవుతుందన్నారు. విఆర్ పురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రదానోపా ధ్యాయులు చిచ్చడి బాబురావు, ఉపాధ్యాయులు కారం రాము, సున్నం చందర్‌రావు, కారం సత్తిబాబు, పాయం వెంకటలక్ష్మి, ఎ.ఎస్.ఐ రాధాకృష్ణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో భారీ ర్యాలీ

### మేము సైతం అంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీలు

అనకాపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భం గా అనకాపల్లి రింగ్ రోడ్ జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు జిల్లా అధికారులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి పట్టణంలోని కాలేజ్ విద్యా ర్థులతో ర్యాలీని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలు ఊబిలో చిక్కుకోరాదని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని గంజాయి అక్రమ రవాణా, దుర్వినియోగం అరికట్టేందుకు కఠిన చర్యల్లో భాగంగా జిల్లాలో 4 స్టాటిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు 11 డైనమిక్ చెక్ పాయింట్లు గుర్తించి, ప్రత్యేక బృందాలతో రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న 7 గురు నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని తెలి పారు. జిల్లా అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, ఇన్‌ఛార్జ్ ఆర్డిఓ రమణి, డీఈవో లక్ష్మమ్మ, సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కె.జె సింహా చౌదరి, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్ మెంట్ సూపరిం టెండెంట్ శైలజా రాణి, లక్ష్మణరావు, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ మనోహర్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ అండ్ హెల్త్ సంబంధిత అధికారులు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్. అప్పలరాజు, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్రబాబు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ శంకర రావు, అనకాపల్లి రూరల్ సిఐ ధనుంజయ రావు, కసింకోట ఇన్స్పెక్టర్ వినోద్‌బాబు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షైపయ్య నాయుడు, ఆర్.ఐ సంజీవరావు, అనకాపల్లి ఎస్సైలు సత్యనారాయణ, అలీ షరీఫ్ తదితర అధికారులు, పోలీసు, ఎస్.ఈ.బి సిబ్బంది, సీడ్ ఆర్గనైజేషన్ ఇంచార్జ్ సూర్యప్రకాష్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, సంయుక్త జూనియర్ కాలేజ్, శ్రీ కన్య జూనియర్ కాలేజ్, శ్రీ చైతన్య, నారాయణ, సర్వేపల్లి రాధాకృష్ణ జూనియర్ కాలేజ్ విద్యార్థులు సుమారు 800 మంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన

పీఎం పాలెం, జూన్ 26, ప్రభాతవార్త



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వి నియోగ అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డా.పి.జగదీశ్వరరావు వారి అధ్యక్షతన వెంకట శేషమ్మ, జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్, విశాఖపట్నం వారు ముఖ్య అతిథిగా మానసిక ఆరోగ్య వైద్యాలయం, పెదవాల్తేర్ నందు సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు వెంకట శేషమ్మ వారు మాట్లాడుతూ ఈ మత్తు పదార్థాల వినియోగించడమనేది ఎక్కువగా క్లబ్‌లలో జరిగేదని కానీ ఈ రోజుల్లో స్కూల్స్, కాలేజీలలో, అవగాహన లేని పిల్లలు మత్తు పదార్థాలు వినియోగించి తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారన్నారు. డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం గురించి 1987లోనే యునైటెడ్ అసెంబ్లీలో తీర్మానం చేశారని, రాష్ట్రం, దేశంలోనే మత్తు పదార్థాలు తీసుకోకుండా చేసేలా ప్రజ లకు అవ గాహన కలుగచేయాలని తెలిపారు. డా.పూర్ణేంద్రబాబు, డాల్ఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ మానసిక వైద్యాల యం వారు, సమిధ ఎన్జీవో వారు సహకారంతో ఈ మత్తు పదార్థాలు తీసుకోరాదని ఉంటాలని తెలిపారు. ఈ సంవత్సరం నినాదం "ది ఎవిడెన్స్ ఇస్ క్లియర్ : ఇన్వెస్ట్ ఇన్ ప్రివెన్షన్"తో అవగాహన కలుగ చేశారు. డా.రామిరెడ్డి, సూపరింటెండెంట్, ప్రభుత్వ మానసిక వైద్యాలయం డీ-అడిక్షన్ సెంటర్ అలాంగ్ విత్ ఓ.ఎస్.టి సెంటర్, డా.విజయలక్ష్మి, నోడల్ ఆఫీసర్ ఓ.ఎస్.టి సెంటర్, కెజిహెచ్ శైలజ, డిపిఎం ఐద్రి, డిఎస్ ఆరోగ్య సిబ్బంది, సమిధ ఎన్జీవో ప్రజలు, నాగభూషణం ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు మత్తుమందులకు వ్యతిరేకంగా ర్యాలీ

భీమునిపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



భీమిలి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు సుమారు 300 మంది, ప్రిన్సిపాల్ సూర్య ప్రసాద్, లెక్చరర్స్ సహ కారంతో భీమునిపట్నం స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో సబ్ ఇన్స్పెక్టర్ వి.చిన్నంనాయుడు, కాని స్టేబుల్ వీరభద్ర రావు, రమేష్, వహీదా మత్తు మందులకు, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు వ్యతి రేకంగా పెద్దఎత్తున భీమిలి పట్టణంలోని పెద్ద బజార్, బస్టాండ్ వద్ద ర్యాలీ చేసి, మానవహారం నిర్వహించారు. పట్టణంలోని ప్రజలందరికి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు.

## ఎస్సై గోపాలరావు ఆధ్వర్యంలో ర్యాలీ

మోతుగూడెం, జూన్26, ప్రభాతవార్త



అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారంనాడు చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిం చారు. గ్రామస్తులలో అవగాహన కల్పించే విధంగా ర్యాలీ చేశారు. గంజాయిని పండించడం గంజాయిని అమ్మడం గంజాయి అక్రమ రవాణాకు ఎవరు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి వద్దు వ్యవసాయమే ముద్దు, అంటూ స్లోగన్స్ చెస్తూ మోతుగూడెం సివిల్ పోలీసులు ఏపీఎస్పీ బెటాలియన్ జెన్ కో సెక్యూరిటీ అధికారులు డివిఏ స్కూల్ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేస్తూ మార్కెట్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఏపీఎస్పీ ఆర్ఎస్ఐ సురేష్ కుమార్ ఏపీజెన్ రాజేశ్వర్రావు సూర్య నారాయణరావు హెడ్ కానిస్టేబుల్ రవిచంద్ర రాజు సన్నీ ఏపీ జెన్కో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు స్కూలు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనితమ్మకు అభినందనల వెల్లువ..

నక్కపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలకు 62సం.గా ఎదురుచూసి ఎప్పుడైనా మంచి జరుగుతుందని కలలగన్న టిడిపి నాయకులకు ఆ కోరికను మీ ద్వారా మాకు సాధ్యమైందని ఆ దేవుడు అన్ని విధాలుగా ఆశీర్వదించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అని తమ్మను టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తున క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా సత్కరిస్తున్నారు. మంగళవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయం వద్ద రాష్ట్ర టిడిపి నాయకులు వి.వినోద్ రాజు, నవీన్ రాజు, బ్లూ వాటర్ ప్లాంట్ అధినేత చంటి రాజు, పినపాత్రుని గణేష్, సోమిరెడ్డి రాజు తదితరులు ఉన్నారు.

## ముంచంగిపుట్టులో నకిలీ వందరూపాయల నోటు

ముంచంగిపుట్టు, జూన్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలో వంద రూపాయల నకిలీ నోటు దర్శనం ఇచ్చింది. దీంతో స్థానిక వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక వ్యాపారస్తుడు సన్యాసిరావు బుధవారం తనకు వచ్చిన వంద రూపాయల నోట్లలో ఒక నోటు కొంచెం విచిత్రంగా ఉండడం గుర్తించి దానిని క్షుణ్ణంగా పరిశీలించగా వంద రూపాయలు నోటు నకిలీదిగా గుర్తించి షాక్‌కు గురయ్యాడు, దీంతో జరిగిన విషయం తోటి వ్యాపారస్తులకు తెలిపాడు. అందరూ వంద నోట్ల విషయం అప్రమత్తంగా ఉండాలని కోరారు. నకిలీ వంద నోట్లు మార్కెట్లో వస్తుండడం వల్ల మండల కేంద్రంలో వ్యాపారస్తులు అంతా ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై పోలీసుశాఖ అధికారులు ప్రత్యేక దృషి పెట్టాలని వారంతా కోరుతున్నారు. ఈ విషయంను స్థానిక ఎస్ఐ రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లగా వ్యాపారస్తులతో మాట్లాడి నకిలీ వంద నోట్లపై ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన అన్నారు.

## ఘనంగా విజయోత్సవ ర్యాలీ

### అడుగడుగునా పూలమాలతో స్వాగతం పలికిన అభిమానులు

రంపచోడవరం, జూన్ 26 ప్రభాతవార్త



రంపచోడవరం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి బుధవారం తొలిసారి రంపచోడవరం విచ్చేసినా మిర్యాల శిరీష దేవి మొదటగా కూటమి పార్టీ శ్రేణులకు ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. ఇంతటి విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మొదటిగా సీతపల్లి బాపనమ్మ తల్లి ఆలయం వద్ద ఎమ్మెల్యే దంపతులు శిరీష దేవి విజయభాస్కర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడనుండి భారీ ర్యాలీగా రంపచోడవరం చేరుకున్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత 15సం.ల ఏజెన్సీలో టిడిపి జెండా ఎగరలేదని ఇప్పుడు మీ అందరి సహకారంతో తెలుగుదేశం జెండా ఎగరవేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చేయాలని అభివృద్ధి తాను చేసి చూపిస్తానని తెలిపారు. అన్నివేళలా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తెలియజేయవచ్చని తక్షణమే ప్రజల సమస్యలు నెరవేరుస్తారని హామీ ఇచ్చారు.

## మంత్రి కందుల దుర్గేష్ యువతకు ఆదర్శనీయం

### మంత్రి కందుల దుర్గేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన హైవే వెంచర్స్ అధినేత డా.చింతాడ హేమారావు

మాధవధార, జూన్ 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చిన కందుల దుర్గేష్ ఎంతోమంది యువతకు ఆదర్శప్రాయమని ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తరించిన ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ హైవే వెంచర్స్ అధినేత డా. హేమరావు చింతాడ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్ని కల్లో కూటమి నుండి జనసేన అభ్యర్థిగా బరిలో దిగిన కందుల దుర్గేష్ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన విషయం తెలిసిందే. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రాష్ట్ర మంత్రిగా కందుల దుర్గేష్‌కు అవకాశం కల్పించడం అభినందనీయ మన్నారు. ఇందులో భాగంగా హైవే వెం చర్స్ అధినేత చింతాడ హేమారావు మంత్రి క్యాంపు కార్యాలయానికి వెళ్లి దుశ్శాలువాతో సత్కరించి, గజమాలవేసి శుభాకాంక్షలు తెలియ జేస్తూ తన అభిమానాన్ని చాటుకున్నారు. నిత్యం ప్రజా సంక్షేమం కోరుతూ సామాజిక సేవలో ముందుం డే మీలాంటి వ్యక్తి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు చేసుకోవడం వల్ల ప్రజలకు మరింత సేవ చేసే అదృష్టం కలుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలి

### సుందరపు విజయ్ కుమార్‌ను సాదరంగా ఆహ్వానించిన మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి కౌన్సిల్ సభ్యులు

యలమంచిలి, జూన్ 26, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ మొట్టమొదటిసారిగా పాల్గొన్నారు. సాదరంగా ఆహ్వానించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి చైర్మన్లు కౌన్సిల్ సభ్యులు. అనంతరం ఏర్పాటుచేసిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే సుందర్ విజయ కుమారును కౌన్సిల్ సభ్యులందరూ పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. అనంతరం మున్సిపాలిటీలో జరుగుతున్న పనులను అభివృద్ధి పనులను ఎమ్మెల్యేకు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి మున్సిపల్ డిఈ వీరయ్య పూర్తిగా వివరించారు. అనంతరం కౌన్సిల్ ఉద్దేశించి నూతన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు ఏదో ఒక పార్టీ నుండి గెలుపొందుతారని ఎన్నికల్లో మాత్రమే పార్టీలు చూసుకోవాలని అభివృద్ధి సంక్షేమ విషయాల్లో పార్టీలకు అతీతంగా ప్రజల కోసం అందరూ కష్టపడాలని కృషి చేయాలని అన్నారు. మేము రాజకీయాలు చేస్తాం అలా చేస్తాం అంటూ ఉంటే తాను మాత్రం ప్రజల కోసమే పని చేస్తానని తెలిపారు ఈ మొట్టమొదటి సమావేశంలో తాను మరి ఎక్కువగా మాట్లాడదలచుకోలేదని ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతానని ప్రజలకు ప్రజాప్రతినిధులకు ఒక్కటే రూల్ ఉంటుందని ప్రజలకు వేరు ప్రజాప్రతినిధులకు వేరు ఉండదని అందరూ సమానమేనని గుర్తు చేశారు. యలమంచిలి మున్సిపాలిటీ అచ్చుతాపురంకి పోటీగా అభివృద్ధికి పోటీ పడాలని ఎలమంచిలి పట్టణానికి బయటి నుండి రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా మంచినీటి సదుపాయం అంతంత మాత్రంగానే ఉందని దీనిని సత్వరం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే చెత్త మునిసిపాలిటీ వర్కర్లే కాదు ముఖ్యంగా ఆ వార్డులో గల కౌనసర్లు బాధ్యతలు తీసుకోవాలని చెత్త బండి వస్తుంది చెత్త తీసుకెళ్తాదని చూడకూడదని ప్రధానంగా చెత్త పైన దృష్టి సారించాలని సూచించారు. ప్రతి వార్డు కౌన్సిలర్ ఆ వార్డులోని ప్రజాప్రతినిధులుగా తమ కర్తవ్యాలను తూచా తప్పకుండా పాటించాలని ప్రజలకు ఏ సమస్య వచ్చినా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే సుందర విజయకుమార్ ను మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త కౌన్సిల్ సభ్యులు సన్మానించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు మున్సిపల్ అధికారులు ప్రభుత్వ అధికారులు యలమంచిలి పట్టణ ఎస్సై పాపి నాయుడు రూరల్ ఎస్సై సింహాచలం ట్రాఫిక్ ఎస్ఐ పాల్గొన్నారు.

## గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించాలి

### పోలీస్ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

యలమంచిలి, జూన్ 26, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సమావేశంలో తొలిసారిగా పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రత్యేకించి గంజాయిపై తన గళం విప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా యువత గంజాయికి బానిసై ఉన్నారని వీరికి సరియైన అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వీరిని ఆ గంజాయి మత్తు నుండి వీడే విధంగా ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేసి వారికి సూచనలు చేయాలని ఈ దిశగా మున్సిపల్ అధికారులు పోలీసు అధికారులు సమన్వయంతో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయిపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని పోలీసులకు సూచించారు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని పోలీసు అధికారులకు హెచ్చరించారు. ప్రత్యేకించి ఎలమంచిలి పట్టణంలో ప్రధానంగా రాత్రి సమయంలో యువకులు గంజాయి మత్తులో ఎక్కువగా ఉంటున్నారంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే టౌన్ ఎస్ఐ రూరల్ ఎస్సై ప్రత్యేకించి దృష్టి సారించాలని సూచించారు. గంజాయి మత్తులో ఉన్న యువకులను వేరే విధంగా చూడరాదని వారిని మంచిగా చేరదీసి వారికి కౌన్సిలింగ్ ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రత్యేకించి గంజాయిని రవాణా చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారిని గుర్తించి తక్షణమే వారిపై చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

యలమంచిలి, జూన్ 26, ప్రభాతవార్త



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద విద్యార్థులతో మానవ హారంగా ఏర్పడి మాదకద్రవ్యాలు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై పాపి నాయుడు రూరల్ ఎస్సై సింహాచలం ట్రాఫిక్ ఎస్ఐ పోలీస్ సిబ్బంది స్పెషల్ రిపోర్ట్స్ మెంట్ బ్యూరో సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 30న రక్తదాన శిబిరం



యలమంచిలి, జూన్26, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ బుజ్జి వెజిటేబుల్స్ ఆధ్వర్యంలో 30న ఆదివారం అఖిల హరిత సంకల్పం ద్వారా రక్తదాన శిబిరం, మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గొలుసు పూడి శ్రీనివాస బుజ్జి తెలిపారు, బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ రక్తదాన శిబిరాన్ని యలమంచిలి పట్టణంలో బుజ్జి కూరగాయలు షాప్ దగ్గర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కొక్కిరాపల్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు కిట్స్ పంపిణీ

యలమంచిలి, జూన్26, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ మధ్య రామకృష్ణ స్టూడెంట్ కిడ్స్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆకుల పాపాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ మజ్జి రాంబాబు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు పాఠశాలలో ఉపాధ్యాయులు సుజాత అనూష అమ్మాజీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పవన్‌ను కలిసేందుకు మంగళగిరికి ప్రశాంత్, జస్వంత్ పాదయాత్ర



యలమంచిలి, జూన్26, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో అడుగుపెట్టిన శుభ సందర్భంగా తమ నాయకుడు ను కలిసేందుకు తాము మధురవాడ నుండి మం గళగిరికి పాదయాత్రగా వెళ్తున్నామని ప్రశాంత్, జస్వంత్ తెలిపారు. మధురవాడకు చెందిన ప్రశాంత్ జస్వంత్ ఇద్దరు పవన్ కళ్యాణ్ వీర అభిమానులు వీరు రెండు రోజుల క్రితం మధురవాడలో బయలుదేరి నేడు బుధవారం రాత్రి యలమంచిలి చేరుకున్నారు. వీరికి స్థానిక నాయకులు గంధం శివ స్వాగతం పలికారు. జస్వంత్ ప్రశాంత్ ఇద్దరు పాదయాత్రగా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకుని తమ అధినేత పవన్ కళ్యాణ్‌ని కలుసుకుంటామని తెలిపారు.

## స్వర్గీయ పివి చలపతిరావు ఆదర్శనీయులు : కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక, జూన్ 26,ప్రభాతవార్త

గాజువాక పంతులు గారి మేడ బిజెపి కార్యాల యంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బిజెపి మాజీ ఎం.ఎల్.సి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు కీ.శే పి.వి చలపతిరావు జయంతి సందర్భంగ బుధవారం ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలో బిజెపి కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఎన్నో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి పార్టీ బలోపేతంకి పివి చలపతిరావు విశేషంగా కృషి చేశారని అన్నారు. నేటి యువతకు ఆయన ఆదర్శనీయులని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీ రావు, మండల అధ్యక్షులు పి.నాగేశ్వరావు, కోసూరు తాతారావు, పేర్ల అప్పారావు, టి.వెంకటరావు, అనిత, శిరీష, రామస్వామి, రాజశేఖర్, సంతోష్ పాటక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



గాజువాక,జూన్ 26,ప్రభాతవార్త

యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మత్తు పదార్థాలు, వాటి అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఒత్తిడి వల్ల, ఆకర్షణ వల్ల, వైఫల్యాలనుండి పారి పోవాలనే కాంక్ష వల్ల, యవ్వనంగా కనిపించాలని కోరిక వల్ల యువత మత్తు పదార్థాల బారిన పడుతున్నట్లు తెలిపారు. వీటిని వాడడం వల్ల ఆరోగ్యం పాడవుతుందని, చిన్న వయసులోనే మృత్యువాత పడతారని, హింస, అత్యాచారాలు, దొంగతనాలు సమాజంలో పెరుగుతాయని, తల్లితండ్రుల ఆశలు నీరు గారతాయని అన్నారు. యువత ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దాని సాధనకు జీవితాన్ని అంకితం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన,వక్తృత్వ పోటీలను ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, అంజలీదేవి, నదియా, సంధ్యారాణి నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లీన్ అభినందించారు.

## నా ఎదుగుదలకు కారణం మీరే

### -కార్యకర్తల సమావేశంలో ఏపీ తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా

గాజువాక,జూన్ 26,ప్రభాతవార్త



నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయికి చేరుకున్న తన రాజకీయ ప్రయాణంలో తన ఉన్నతికి కారణం కార్యకర్తలే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం గాజువాకలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా తనపై విశ్వాసంతో తన వెన్నంటి ఉండి ఇంతటి ఘన విజయాన్ని సాధించటంలో వెన్నుదన్నుగా నిలిచిన ప్రతీ కార్యకర్తకు రుణపడి ఉంటానని అన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా అన్ని నియోజకవర్గాలను చూడాల్సిన బాధ్యత తనపై ఉన్నందున నాయకులు, కార్యకర్తలు తమవద్దకు వివిధ పనులపై వచ్చేవారికి పార్టీలకతీతంగా తన మన బేధాలు చూడకుండా పనులను చేయటం ద్వారా వారి మన్ననలను కూడా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు అభినందనల వెల్లువ

### ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చుతాం : రాష్ట్ర తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

గాజువాక,జూన్ 26,ప్రభాతవార్త



టిడిపి అధ్యక్షులుగా నియమితులైన తర్వాత తొలిసారి నగరానికి వచ్చిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును సుఫద దిన పత్రిక అధినేత రాంజీ, ది నేషనల్ కన్స్యూ మర్ రైట్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్, సీనియర్ పాత్రికేయులు ఎంవిఎస్‌జి తిలక్‌లతో పాటు పలువురు ప్రముఖులు బుధవారం పుష్పగు చ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరిలో నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పల్లా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు ఇరువురు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందని అని అన్నారు. గాజువాకను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతా మని అన్నారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలో నడిపేందుకు కృషిచేయాలి


8లో

- కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసిన ఎంపిలు పురంధేశ్వరి, సిఎం రమేష్, తదితరులు

## సిఎంఆర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్-24


8లో



- సిఎంఆర్ గ్రూపు నుంచి 100 టీములు హాజరు
- విజేతలకు సీఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ బహుమతులు అందజేత

# విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేద్దాం

- డ్రగ్స్ నియంత్రణకు 100 రోజుల సత్వర ప్రణాళిక - యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ... భవితకు బంగారు బాటలు వేసుకోవాలి - హోం మంత్రి వంగలపూడి అనిత





8లో

## నా ఎదుగుదలకు.. మీరే కారణం

- కార్యకర్తల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు


6లో

## ఏయు విసి ప్రసాద్ రెడ్డి .. రాజీనామాకు ఆదేశం?



- అత్యంత వివాదాస్పద విసిగా ముద్ర

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

గత పాలన కాలంలో రాష్ట్రంలోనే అత్యంత వివాదాస్పద విసిగా పేరు పడ్డ ఆంధ్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డిని ఆ పదవి నుంచి దిగిపోవాల్సిందిగా రాష్ట్రప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. సంబంధిత అధికారి పోలా భాస్కర్ ద్వారా ఈ సమాచారం ప్రసాదరెడ్డికి అందినట్టు తెలిసింది. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి కుడిభుజంగా వ్యవహరిస్తూ విశ్వవిద్యాలయాన్ని వైసీపీ కార్యాలయంగా మార్చారనే ఆరోపణలు ప్రసాదరెడ్డిపై వచ్చాయి. దీంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అత్యంత విశ్వసనీయ సమాచారం.

## గత ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదల చేస్తాం

- విలేఖరులతో టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ


8లో

## అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలి

- ఎలమంచిలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు


6లో

## పల్లాకు అభినందనల వెల్లువ

పుష్పగుచ్ఛాలు అందజేసిన సీనియర్ పాత్రికేయులు, పలువురు ప్రముఖులు


6లో

## పోర్టుకు రెండు అగ్నిమాపక వాహనాలు

- జెండా ఊపి ప్రారంభించిన ఛైర్మన్ ఎం. అంగముత్తు


8లో

## ఓటేసి గెలిపించారు.. మీ బాగోగులు చూసుకుంటా

- దివ్యాంగుడికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ హామీ


8లో

## మాజీ గవర్నర్‌కు ఘన స్వాగతం


8లో


## గంజాయిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్


6లో

## స్వచ్ఛమైన రాజకీయవేత్త పివి చలపతిరావు

- జయంతి వేడుకలో మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు


8లో

## 100 రోజుల్లో గంజాయిని నిర్మూలించడమే లక్ష్యం

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో జాయింట్ సిపి ఫకీరప్ప


8లో

## షట్టర్ తాళాలు విరగొట్టి.. దొంగతనాలు

- ముగ్గురు నేరస్థుల అరెస్టు - రూ. 2,41,500 చోరీ సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన క్రైం డిసిపి వెంకటరత్నం




5లో

## అప్పన్నను దర్శించుకున్న అనిల్ రావిపూడి

సింహాచలం జూన్ 26, ప్రభాతవార్త :

శ్రీవరాహా లక్ష్మినృసింహ స్వామివారిని ప్రముఖ సినీ డైరెక్టర్ అనిల్ రావిపూడి బుధవారం దర్శించుకున్నారు. ముందుగా కప్పస్థంభాన్ని ఆలింగనం చేసుకుని అంతరాలయంలో తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు ఏఈఓ రాజేంద్రకుమార్ అందజేశారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమా వర్కింగ్ టైటిల్‌తో స్క్రిప్ట్ స్వామివారి పాదాల వద్ద ఉంచి సినిమాను ప్రారంభించడం ఆనవాయితీ అని తెలిపారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొం దిస్తున్నామన్నారు. నిర్మాతలుగా దిల్‌రాజ్ ,శిరీష్‌గా బీమ్స్ మ్యూజిక్ డైరెక్టర్‌గా తెరకెక్కుతోందన్నారు. హీరో వెంకటేష్ ,హిరోయిన్లుగా మీనాక్షి చౌదరి ,ఐశ్వర్య రాజేష్ నటిస్తున్నారని తెలిపారు. ఆగష్టులో ప్రారంభమై సంక్రాంతికి సినిమా విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. స్వామివారి యాగశాలకు దిల్‌రాజ్ , నేను తనవంతు ఆర్థికసాయం చేస్తామని చెప్పారు.



## ఏయూ వీసీ ప్రసాదరెడ్డి రాజీనామాకు ఆదేశం?

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

గత పాలన కాలంలో రాష్ట్రంలోనే అత్యంత వివాదాస్పద విసిగా పేరు పడ్డ ఆంధ్రావిశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ పివిజిడి ప్రసాదరెడ్డిని ఆ పదవినుంచి దిగిపోవాల్సిదిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం సంబంధిత అధికారి పోలా భాస్కర్ ద్వారా ఈ సమాచారం ప్రసాదరెడ్డికి ఇచ్చినట్లు తెలిసింది. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి కుడిభుజంగా వ్యవహరిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని వైసీపీ కార్యాలయంగా మార్చారనే ఆరోపణలు ప్రసాదరెడ్డిపై వచ్చాయి.

## స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలో నడిపేందుకు కృషిచేయాలి

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకుని వచ్చేందుకు ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రి కుమారస్వామికి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా పురందేశ్వరి నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందంతో ఢిల్లీలో ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఒక యాక్షన్‌ప్లాన్‌ను తయారుచేసి కుమారస్వామితో ఆమె సమావేశమై వినతిపత్రం సమర్పించారు.గతంలో ఇచ్చిన వినతుల ఆధారంగా కుమారస్వామి అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని ఎంపి పురందేశ్వరి ప్రతినిధి బృందానికి వివరించారు. 'విశాఖ ఉక్కు (వైజాగ్ స్టీల్‌ప్లాంట్) ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో నుండి వచ్చిన ఒక భారీ పరిశ్రమ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అని ఆమె కేంద్రమంత్రికి తెలిపారు. ఆంధ్రుల సెంటిమెంట్‌ను గౌరవిస్తూ నిర్ణయం ఉండాలన్న విషయాన్ని ప్రస్తావిస్తూ స్టీల్‌ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ లాభాల బాటలోకి తీసుకుని వచ్చే కోణంలో మాత్రమే విధానాలు ఉండాలన్న విషయాన్ని ఆయన వద్ద ప్రస్తావిస్తు సుదీర్ఘచర్చలు జరిపారు. స్టీల్‌ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకుని వచ్చేందుకు అవసరమైన అన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా పురందేశ్వరి కేంద్రమంత్రిని కోరారు. ఎంపి పురందేశ్వరి జరిపిన చర్చలతో కేంద్రమంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. అధికారులతో కూలంకుశంగా చర్చలు జరిపిన తర్వాత ఇదే విషయంపై రెండు నెలల్లో మరో మారు సమావేశం నిర్వహించుకుందామని ఎంపి పురందేశ్వరికి హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసిన వారిలో ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, ఏపికి చెందిన సాగి కాశీ విశ్వనాధరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదల చేస్తాం

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం పై శ్వేతపత్రం విడుదల చేస్తామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో రాక్షస ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలించారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన తప్పులు పై కూటమి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని నిర్ణయం తీసుకుంది అని తెలిపారు. శ్వేతపత్రం విడుదల చేయాలని నిర్ణయం తీసుకుంది అని తెలిపారు. శ్వేతపత్రాలు విడుదల అయితే జగన్మోహన్‌రెడ్డి అక్రమాలు ప్రజలకు తెలుస్తుయి అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ప్రభుత్వ స్థలాలల్లో ప్రజాధనంతో ఋషికొండా ప్యాలెస్ ను మించి వైసీపీ కార్యాలయాలు కట్టారు. ఒంగోలు మినహా రాష్ట్రంలో నిర్మించిన 25 వైసీపీ కార్యాలయాలకు అనుమతులు లేవని చెప్పారు. రాష్ట్రంలో ప్రైవేటు స్థలాలు కబ్జా చేసి మరి వైసీపీ కార్యాలయాలకు అనుమతులు లేవని చెప్పారు. రాష్ట్రంలో ప్రైవేటు స్థలాలు కబ్జా చేసి మరి వైసీపీ కార్యాలయాలు నిర్మించారు. జీవితకాలం నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని జగన్మోహన్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారు అని అన్నారు. అనకాపల్లిలో కాపు భవనం కోసం స్థలం కేటాయిస్తే ఆ స్థలం లో వైసీపీ కార్యాలయం నిర్మించారని చెప్పారు. గతం లో టీడీపీ నాయకుల భవనాలను కూల్చేశారు. అప్పుడు అనుమతులు లేకుండా పార్టీ కార్యాలయాలు నిర్మిస్తే ఎందుకు ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా కట్టిన వైసీపీ కార్యాలయాలను అధికారులు వెంటనే కూల్చి వేయాలి భూములు ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి ప్రైవేటు వ్యక్తులు దగ్గర వైసీపీ తీసుకున్నస్థలాలలను మరల వాళ్లకు అప్పగించాలి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో చంద్రబాబు ముందుకు వెళు్తన్నారన్నారు. 42,44 ఎకరాలు ప్రభుత్వ భూములను వైసీపీ కార్యాలయాలు కట్టడానికి వినియోగించారు. జగన్మోహన్‌రెడ్డి కి ప్రజలు బుద్ది చెప్పిన ఆయనకు తలపొగరు తగ్గలేదు అని అన్నారు. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడినవారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని చెప్పారు. దక్షిణ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి సీతంరాజు సుధాకర్ జివిఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విశాఖ పోర్టుకు రెండు అగ్నిమాపక వాహనాలు

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు ఆథారిటి చైర్‌పర్సన్ డాక్టర్ ఎం అంగముత్తు విశాఖ పోర్టు ఫైర్ సర్వీస్ స్టేషన్ అవసరాల నిమిత్తం రెండు కొత్త అగ్నిమాపక వాహనాలను బుధవారం ప్రారంభించారు. ఈ ఆధునిక అగ్నిమాపక వాహనాల ఏర్పాటు ద్వారా పోర్టు డాక్ , పరిసర ప్రాంతాలలో అగ్నిప్రమాద నివారణ చర్యలు మరింత మెరుగవతాయి. చెన్నైకు చెందిన ఎంఎస్ ఏబీఎస్ మెరైన్ సర్వీసెస్ లిమిటెడ్ నుంచి ఈ అగ్నిమాపక వాహనాలను 7,0092,000/-రూపాయల ఆర్డర్ విలువతో ఐదేళ్ల కాలానికి అద్దెకు తీసుకున్నారు.ప్రతి వాహనం యొక్క నెలవారీ అద్దె రేటు రూ. 5,84,100/- ఈ వాహనాలు వివిధ రకాల అగ్ని ప్రమాదాలను నివారించడానికి సర్వ సన్నద్ధంగా ఉంటాయి ఇవి పోర్టు అగ్నిమాపక సామర్థ్యాలను గణనీయంగా మెరుగుపరచడంలో దోహదపడతాయి. ఈ అగ్నిమాపక వాహనాలు కేవలం విశాఖపోర్టు అవసరాలకు మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం అత్యవసరపరిస్థితులలో తమ సేవలను అందిస్తాయి అగ్నిమాపకవాహనాల ఏర్పాటు ఫలం పోర్టులో మెరుగైన భద్రత ను కల్పించడంతోపాటు కార్యకలాపాల సామర్థ్యాన్ని గణనీయంగా పెంపొందిస్తుంది. ఈకార్యక్రమంలో పోర్టు విభాగాధిపతులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్ విడుదల చేశారు.

## సిఎంఆర్ క్రికెట్ ప్రీమియం లీగ్-2024

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

సిఎంఆర్ టెక్స్‌టైల్స్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం తమ ఉద్యోగులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించుటకు ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు ఈసంవత్సరం కూడా సిఎంఆర్ క్రికెట్ లీగ్ 2024 ను నిర్వహించారు. ఇందులో టీమ్ (గ్రూపు) అనుబంధ సంస్థలు అయిన సిఎంఆర్ షాపింగ్ మాల్ సీఎంఆర్ జ్యూయలర్ సిఎంఆర్ సెంట్రల్ సిఎంఆర్ ఫ్యాషన్స్ కంది కామాక్షి మావూరి షాపింగ్ మాల్స్ నుంచి 100టీములు సుమారు 1400మందికి పైగా ఎంప్లాయిస్ ఈ సిఎంఆర్ క్రికెట్ ప్రీమియం లీగ్ 2024 లో పాల్గొనటం జరిగింది ఈక్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను తిరుపతి, విజయవాడ, ఖమ్మం హైదరాబాద్ , ఒంగోలు రాజమహేంద్రవరం, విశాఖపట్నంలందు నిర్వహించారు. సీఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ విన్నర్స్ టీమ్ (గోపాలపట్నం ) కు షీల్డుతో పాటు రూ. 1,15,000/-నగదు బహుమతి రన్నర్ టీమ్ (ఉప్పులేకు షీల్డుతో పాటు రూ. 75000/-నగదు బహుమతి ప్రధానం చేయటం జరిగింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ.50,000/- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు రూ. 10,000/- నగదు బహుమతి అందజేయడం జరిగింది.

## స్వచ్ఛమైన రాజకీయవేత్త పివి చలపతిరావు

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

విలువలతో కూడిన రాజకీయ నాయకునిగా ప్రజాసేవే పరమావధిగా జీవించిన స్వర్గీయ పి వి చలపతిరావు స్వచ్ఛమైన రాజకీయవేత్తగా నిలిచారని మాజీ మంత్రి మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి బీజేపీ అధ్యక్షులు స్వర్గీయ పివిచలపతిరావు జయంతి వేడుకలు బుధవారం ఆంధ్రాయూనివర్సిటీ డా. వై వి ఎస్ మూర్తి ఆడిటోరియంలో పివి చలపతిరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ పివిచలపతిరావు తనయుడు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. తొలుత పివిచలపతిరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా తీర్పు సందేశం అనే అంశం పై ప్రసంగించారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఎన్డిఏ భాగస్వామ్య కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి రావడం సంతోషకరమని అన్నారు. నిజానికి భారతదేశం సెక్యులరిజానికి నిజమైన ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రధాని మోడీ పని విధానాన్ని చూస్తే తనకే ఆశ్చర్యమేసిందని ఒక్కరోజు కూడా కార్యాలయానికి రాని రోజు గాని లేక అనారోగ్యమైన సంఘటనలు కాని చూడలేదన్నారు. పార్లమెంట్లో జరిగిన చర్చల్లో కాంగ్రెస్ రాజ్యాంగం పైచేస్తున్నదుష్ప్రచారాన్ని చూస్తే ఆశ్చర్యం గా ఉందన్నారు. సెక్యులర్ అనే పేరుతో మోడీ ప్రభుత్వం పై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వగురువు స్థానంలో నిలబెట్టడమే ధ్యేయంగా అందరూ పనిచేయాలని కోరారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో అద్వానీ వాజ్‌పాయి లు వలే విశాఖలో ఎన్ ఎస్ ఎన్ రెడ్డి, పీవీ చలపతిరావు కలిసి విశాఖలో భాజాపా అభివృద్ధికి పాటుపడ్డారన్నారు.కేంద్రంలోనూ రాష్ట్రంలోను ఎన్‌డిఏ ప్రభుత్వాలు అధికారంలోకి రావడంతో విశాఖస్టీల్ ప్లాంట్ ను రక్షించుకోవడానికి మంచి అవకాశం వచ్చిందని త్యాగాల ఫలితంగా వచ్చిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రక్షించుకోవాలని అన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టులను కూడా పూర్తి చేయనున్నారు.రాష్ట్రంలో ట్రిబుల్ ఇంజిన్ సర్కారు ఉందన్నారు. కనుక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈప్రభుత్వం ఎంతగానో దోహదపడుతుందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జాగృతి ప్రతిక సంపాదకులు విష్ణుహేమచలపతిరెడ్డి మాట్లాడుతూ జాగృతి ప ప్రతి సంపాదకులుగా పనిచేసే కాలంలో భాజాపా లో పనిచేయాలన్నారు. ఆయినా సరే తనుతాన అవగాహన పెంచుకుని పనిచేసానన్నారు. సామాజిక రంగంలో 50సంవత్సరాల పాటు పనిచేసిన క్రమంలో పీవీ చలపతిరావు తో అనుబంధం ఏర్పడిందని ఆయన పనితీరు అద్భుతమని కొనియాడారు. పీవీ చలపతిరావు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండేవారన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్ జి ప్రకాష్ రెడ్డి, విజయానందరెడ్డి, మేడపాటి రవీంద్రరెడ్డి ఎన్నారామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ విద్యాసాగరరావుకు ఘన స్వాగతం

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

కేంద్రమాజీ మంత్రి మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగరరావుకు బుధవారం విశాఖ విమానాశ్రయం లో బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. విశాఖలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖపట్నం వచ్చిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ బీజేపీ శ్రేణులు విశాఖ ఎయిర్ పోర్టులో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వర్గీయ పీవీ చలపతిరావు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర నాయకులు ప్రకాష్ రెడ్డి, విజయానందరెడ్డి, వెన్నా శ్రీరామమూర్తి దామోదరయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

భార్యాభర్తల మధ్య మనస్పర్థలు నేపథ్యంలో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక 51వ వార్డు పరిధి భీమ్ నగర్ ప్రాంతానికి చెందిన నీరజ (28) తమ నివాసంలో వంటగది సీలింగ్ హుక్కుకి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. భార్యాభర్తల మధ్య మనస్పర్థల నేపథ్యంలో ఆమె ఆత్మకు పాల్పడినట్లు స్థానికులు అంటున్నారు. గతంలో నీరజ, ఆమె భర్త ఎం శ్యాంసుందర్ (38) చీటిల వ్యాపారం నిర్వహించే వారని అందులో నష్టం రావడంతో నిత్యం ఇరువురు మధ్య వాగ్వాదం జరిగేదని ఈ క్రమంలో ఇటీవలే నీరజ తన పుట్టింటికి వెళ్లిపోవడంతో భర్త శ్యాంసుందర్ మూడు నెలల క్రితం భార్య నీరజ ఇంటికి వెళ్లి బతిమాలి తీసుకుని వచ్చాడని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఆమె, పిల్లలను స్కూల్‌కి ఆటోలో పంపించి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ఆమె తల్లి చింతకాయల అచ్చయ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్ పోలీసులు తెలిపారు.

## యువత డ్రగ్స్ మాయలో పడొద్దు : డిసిపీ-2 మేకా సత్తిబాబు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




యువత డ్రగ్స్ మాయలో పడొద్దని డిసిపి-2 మేకా సత్తిబాబు సూచించారు. ఈ మేరకు మాధవదారలోని గ్రాండ్ మిలన్ ఫంక్షన్ హాల్‌లో యువకులతో కలిసి డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డీసీపీ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా విద్యార్థులు మత్తు పదార్థాలు సేవించడం వలన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల రోగాలు, ఇతరత్ర అనర్థాలు చేకూరే అవకాశం ఉందని తెలిపారు. యువత చెడు వైపుకు ఏ విధంగా పయనిస్తుందన్నది కూలంకుశంగా విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఈ సందర్భంగా ఆయన వివరించారు. రోజురోజుకి యువత సమాజ అభివృద్ధి కోసం ప్రయణించాల్సి ఉండగా, చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని, మత్తు పదార్థాలు, ఇతరత్ర డ్రగ్స్ కు అల వాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. సమాజానికి ఉపయోగపడే యువత చెడువైపు పయణిస్తే సమాజం అభివృద్ధి చెందకపోవడమే కాకుండా వారి కుటుంబాలు సైతం చిన్నాభిన్నం అవుతాయని, కాబట్టి విద్యార్థులు, యువకులు ఈ విషయాన్ని గమనించి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిసిపిలు నాగరత్నం, జి శ్రీనివాసరావు, వెస్ట్ ఎసిపి అన్నెపు నరసింహమూర్తి, సీఐలు ఎం శ్రీనివాసరావు, సిహెచ్ ప్రసాద్, ఎస్సైలు కే.రామకృష్ణ, విజయ్ కుమార్, సమీర్, ఏ. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో గంజాయిని నిర్మించినడమే ప్రధాన లక్ష్యం

### యువత మత్తుకు బానిస కావొద్దు.. సైబర్ నేరస్తుల ఉచ్చులో పడొద్దు

### -అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో జాయింట్ సీపీ ఫకీరప్ప

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మాదక ద్రవ్యాలు లేని జిల్లాగా విశాఖను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ ఇందుకు సహకరించాలని జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న వి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా మాదక దవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసుశాఖ పటిష్టమైన చర్యలు తీసుకుందన్నారు. వంద రోజుల్లో విశాఖ జిల్లాలో గంజాయిని నిర్మించినడమే ప్రధాన లక్ష్యం అన్నారు. విశాఖలో బైక్ రేసింగ్‌లు ఎక్కువగా జరుగుతుం డడంతో దృష్టి పెట్టి సుమారు 80 నుంచి 90 బైక్ లను సీజ్ చేశామన్నారు. ప్రశాంతమైన విశాఖ ఇలా ఎందుకు జరిగిందో అని ఆరా తీస్తే యువత గంజాయికి అలవాటు పడుతున్నారని తెలిసింద న్నారు. మాదక ద్రవ్యాలకు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాల అమ్మకం, రవాణా, వాటి మూలాలు గుర్తించి ఉక్కు పాదం మోపుతామన్నారు. మాదక ద్రవ్యా లు అమ్మినా, సరఫరా చేసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనను తమ బాధ్యతగా భావించి చదువుకునే యువత మత్తుకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. అలాగే యువత సైబర్ మోసాల బారిన పడుతున్నారని అన్నారు. ఫ్రీ వైఫైలో కూడా ఎక్కువ స్కాంలు జరుగుతు న్నాయ నీ, ఫ్రీ వైఫై ద్వారా ఆన్లైన్ ట్రాంజక్షన్లు చేయొద్దని సూచించారు. కాంబోడియా కేంద్రంగా ఇలాంటి స్కాం చేస్తున్న వారిని గుర్తించి బాధితులను ఇక్కడికి తీసుకొచ్చామన్నారు. సోషల్ మీడియాతో చాలా జాగ్రత్తతో ఉండాలన్నారు. నార్త్ ఏసీపీ సునీల్ కుమార్ మాట్లాడుతూ విశాఖను డ్రగ్ ఫ్రీ ఆంధ్రగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. దానికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎంతో అవసరం అన్నారు. ఎక్కువ శాతం విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారనీ, గంజాయినీ సరదాగా లైఫ్‌లో అలవాటు చేసుకోవడంతో అది వ్యాసనంలా మారిపోతుందన్నారు. గత కొద్ది రోజుల క్రితం తాను ఓ ప్రైవేట్ భవనంలో తనిఖీలు చేయగా భవనం మొత్తం కూడా గంజాయి దొరికిందని చెప్పారు. విలాసవంతమైన జీవితం కోసం విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలుగా అవుతున్నారన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువతకు కుటుంబ సభ్యులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంపాలెం సీఐ రామకృష్ణ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఓటేసి గెలిపించారు..

### మీ బాగోగులు చూసుకుంటా! -దివ్యాంగుడికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా హామీ -కాఫీ దుకాణం ప్రారంభించేందుకు సహకరిస్తామన్న "ఆప్ సబ్ కీ ఆవాజ్

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

ఓ దివ్యాంగుడి కష్టాన్ని చూసి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చలించిపోయారు. తాను కాఫీ దుకాణం తెరుచుకుంటానని, అందుకోసం కలెక్టరేట్, జీవీఎంసీ తీజ్ చుట్టూ తిరిగినా అధికారులు స్పందించలేదని చెప్పి చెప్పడంతోనే తనకు ఓటేసి గెలిపించారని, మీ బాగోగులు చూసుకునే బాధ్యత నాదంటూ పల్లా హామీ ఇచ్చారు. అంతేనా కాఫీ దుకాణం ప్రారంభించేందుకు తామ సహకరిస్తామని ఆప్ సబ్ కీ ఆవాజ్ అనే సంస్థ కూడా దివ్యాంగుడికి అభయమిచ్చింది. వివరాలిలా ఉన్నాయి. కర్రి దినేష్ విహార్ అనే దివ్యాంగుడు ఏడాదిగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ మంగళవారం పల్లా శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లాడు. దీంతో పల్లా ఇక్కడే ఇప్పుడే మీరు దుకాణం తెరుచుకోవచ్చు, మీకు నేనున్నానంటూ ధైర్యం కలిగించారు. దీంతో ఆ దివ్యాంగుడు ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఇదే విషయమై ఆప్ సబ్ కీ ఆవాజ్ సంస్థ జనరల్ సెక్రెటరీ, కో-ఫౌండర్ కిరణ్ కుమార్ పల్లా సేవల్ని కొనియాడారు. అలాంటి నాయకుడ్ని తానెప్పుడూ చూడలేదని ప్రశంసించారు. కాఫీ దుకాణం ప్రారంభించేందుకు వివరాలు పంపించాలని దివ్యాంగుడ్ని కోరారు. ఆ సంస్థ సభ్యులు మేడిద కృష్ణ, జోగీంద్రనాథ్, సాయి, భాస్కర్ కొండేటి, సూర్య ప్రకాష్ పోలిశెట్టి, న్యాయవాది కరణం కళావతి, నాని కొమిరిశెట్టి, సుబ్బు విశ్వనాథం తదితరులు కూడా ఆ సమయంలో అక్కడే ఉన్నారు.

## పొదుపుతో 'ఫ్రీ సేమ్‌డే డెలివరీ' ముందుకు వస్తుంది

జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త

'జాయ్ ఆఫ్ మోర్ యొక్క సారాన్ని కనుగొనడానికి ప్రత్యక్ష స్వరూపం అమెజాన్ ప్రైమ్. ఒక మెంబర్షిప్‌తో సభ్యులు పలు రకాల లాభాలను పొందగలుగుతారు. వాటిలో పఠనం,గేమింగ్, మ్యూజిక్ మొదలుకుని షాపింగ్ వరకు, షిప్పింగ్,వినోదం,ఇంకా ఎన్నో ఉన్నాయి. సర్వసమాగమమైన ఈ సభ్యత్వం, వారి జీవితాల్లో ప్రతి అంశాన్ని పరిపుష్టం చేసే అసమానమైన అనుభవాన్ని అందిస్తూ 'సచ్ మెయిన్ టూ మచ్'లో స్ఫూర్తిని చక్కగా ఇముడ్చుకుంటుంది.

## కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి గృహం బహూకరణ



విశాఖపట్నం,జూన్26, ప్రభాతవార్త

నగరంలోని బురుజుపేటలో వేంచేసియున్న శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి గంటి కుటుంబీకులు బహూకరించారు. గంటి కామేశ్వరరావు, గంటి ప్రభాకర్,గంటి అరుణ్‌కుమార్, కుమారి గంటి శ్యామల దేవి వార్లు పాతనగరంలో పల్లవారి వీధిలోగల డోర్‌నెంబరు 25-5-1 గల 83.33 చదరపుగజాల విస్తీర ణములో గౌండ్ ,మొదటి అంతస్తు కలిగిన గృహము అమ్మవారికి బహూకరించారు. గంటి లక్ష్మి నరస మ్మ వారసులైన వీరంతా బుధవారం అమ్మవారి దేవస్థానం పేరున జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో రిజిష్టర్ చేయించి ఇంటి తాళాలను కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసులు రెడ్డి అందజేశారు. అమ్మవారి దేవస్థానంనకు విచ్చేయు భక్తులకు మెరుగైన సౌకర్యములు కలగజేయుటకు సరిపడినంత స్థలము లేని కారణంగా స్థల సేకరణ చేయుచున్న ప్రస్తుత తరుణంలో ఇంత విలువైన గృహమును విరాళరూపంలో అమ్మవారికి సమర్పించడం చాలా ఆనందకరమని శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతలు భూరి విరాళములు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా ఆయన కోరారు. కార్యనిర్వహణాధికారి కె.తరుమలేశ్వరరావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.


## విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేద్దాం

విశాఖ క్రైం - ప్రభాతవార్త

రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నియంత్రించడానికి అడుగువేస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఆర్‌కె.బీచ్ వద్ద నిర్వహించిన అవేర్నెస్ మార్చ్‌కు ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి మాట్లాడుతూ విశాఖను అద్భుత నగరంగా అభివర్ణిస్తారని, అటువంటి విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటిగా చేద్దామన్నారు. దానికి పోపలీసులతో పాటుగా ప్రతి ఒక్కరిగా సహకరించాలన్నారు. పోలీసులకు టోల్ ఫ్రీ నెం.14500 ద్వారా తగు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచి యువతకు డ్రగ్స్ దుష్పరిణామాలు పట్ల పూర్తి అవగాహన చేయాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ వారి భవితకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఇప్పటికే డ్రగ్స్ నియంత్రణకు100 రోజుల సత్వర ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ మాట్లాడుతూ హోం మంత్రి ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో నగర వ్యాప్తంగా గంజాయి ఇతర డ్రగ్స్‌ను సమూలంగా అరికట్టి చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. అవేర్నెస్ మార్చ్ ప్రారంభ కార్యక్రమంలో వరుసగా ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, పల్లా శ్రీనివాసరావు తమ సందేశాలనుఅందజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ (ఇన్‌చార్జి) మయూర్ అశోక్, తమ సందేశం తెలిపారు. అనంతరం అవేర్నెస్ మార్చ్ చేయబోవు సుమారు 1000 మందితో హోం మంత్రి అనిత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి అవేర్నెస్ మార్చ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ ఈ కె.ఫకీరప్ప, డి.సిపి (క్రైమ్స్) పి.వెంకటరత్నం, డా.ఎస్.విజయకుమారి, ఎడి (డ్రగ్స్), నగర పోలీసు ఉన్నతాధికారులు, మహిళా పోలీసులు, హోం గార్డ్స్, పలు కళాశాల విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎపిఎస్సీపిసిఆర్ ప్రత్యేక దృష్టి

జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త



మాదర కనదవాకచలతో బాల్యం చిద్రం అవుతున్నట్టు అంశాలు రాష్ట్రంతోపాటు విశాఖ జిల్లాలో కోకొల్లలుగా వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో వీటిని నిర్మూలించేందుకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమిషన్ (ఎపిఎస్‌సిపిసిఆర్) ఈ జిల్లాతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు, ఎస్ఇఆ, ఇతర ప్రభుత్వ శాఖల అధికా రు లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమిషన్ సభ్యుడు గొందుసీతారాం పేర్కొన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాల్యంలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారి జీవితాలను ఛిద్రం చేసుకోవడమే కాకుండా వీరిలో వివిధ రకాల జబ్బులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు పీడిస్తున్నట్టు వైద్య నిపుణుల అభిప్రాయాలు వెల్లడిస్తున్నా యని అన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టితో గమనించాలన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు కృషి సల్పుతున్నప్పటికి మెరుగైన ఫలితాలపై మరింత సమరశంఖం పూరించాల్సి ఉందన్నారు. ఎపిఎస్సిపిసిఆర్ అన్ని జిల్లాల్లో అవగాహనా కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు సైకాలజిస్టులతో ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లల్లో మాదక ద్రవ్యాల అలవాటును విడనాడే విధంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తపరుస్తూనే ఉన్నామన్నారు. చక్కని ఫలితాల సాధనకు సమాజంలోని అందరూ చేయి,చేయి కలపాలని సీతారాం పిలుపునిచ్చారు.

## సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..





విశాఖపట్నం, ప్రభాతవార్త

దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రాక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని అంశ)కు అంకితం.

### ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రాక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం.108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం.ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రాక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహలను ప్రదక్షిణాల ద్వారా చేరుకొనవచ్చును.ఈ దేవాలయంలో విగ్రహాలకు కుల సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.



### చరిత్ర...

ఎన్.ప్రహ్లాద శాస్త్రి (అమృతఆనంద నాథ సరస్వతి), 2007లో దేవీపురాన్ని స్థాపించాడు. దేవీపురంలో సహ్రాక్షి మేరు ఆలయం నిర్మాణం 1985లో ప్రారంభమైంది. ఈ దేవాలయం పూర్తియై మొదటి కుంభాభిషేకం హిందూమత సంప్రదాయం ప్రకారం 1994లో జరిగింది. పన్నెండవ వార్షికోత్సవం ఫిబ్రవరి 2007లో జరిగింది. దేవీపురం స్థాపకుడు ప్రహ్లాద శాస్త్రి మాజీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, అణు భౌతిక శాస్త్రవేత్తగా ముంబైలో ఉన్న టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో 23 సంవత్సరాల కెరీర్ వదిలి 1983లో దేవీపురం ఆలయ పని ఆరంభించారు. అతను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాడుగుల, చోడవరం, కోటపాడు, స్టీల్‌ప్లాంట్, అక్కిరెడ్డిపాలెం, ఎంవిపి, వన్‌టౌన్, ఎన్ఎడి, పాయకరావుపేట, పెందుర్తి, అచ్యుతాపురం, కోటవురట్ల, ఎస్.రాయవరం, రావికమతం, రోలుగుంట, దేవరపల్లి,

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 01-07-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం : 9848306312



హోమ్‌మినిస్టర్ వంగలపూడి అనితను ఉత్తర నియోజకవర్గ టీడీపీ సీనియర్ నేత నాయుడుబాబు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

# అంగన్వాడీ కేంద్రాలకు భవనాల మంజూరు

ఆనందపురం, జూన్ 26, ప్రభాతవార్త



మండలంలోని ఎనిమిది గ్రామాలలో అద్దె భవనాలలో కొనసాగుతున్న అంగన్వాడి ఏంద్రాలకు భవనాల మంజూరయ్యాయని భీమిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం శ్రీదేవి తెలిపారు. సొంట్యాం పంచాయితీ గొంతినవాలిపాలెం, కణమాం పంచాయితీ గొంతినవాలిపాలెం కణమాం పంచాయితీ2 ఎర్రవాని పాలెం లొడగలవాని పాలెం పంచాయితీ ఈగలవానిపాలెం పందలపాక పెద్దిపాలెం పంచాయితీ పల్లి పేట బుంటుపల్లి, వారి కల్లాలు వేములవలస 2 పాలవలస పంచాయితీ గుడిలోవ కుశులువాడ పంయితీ గొల్లలపాలెం గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరయ్యాని తెలిపారు.ఈ మేరకు ప్రతి భవనానికి ఐదు సెంట్లు స్థలం అవసరంగా కాగా స్థల మంజూరు కొరకు తహసిల్దార్‌కు లేఖ రాశామన్నారు. ఈమేరకు అదికారులు స్థల పరిశీలన జరిపి తొందరలోనే అప్పగించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎన్ ఆర్‌జి ఎస్ నిదులతో భవనాలను నిర్మిస్తామనేఇ పీవో శ్రీదేవి ఈసంద్భంగా వెల్లడించారు.

# నిబంధనలు ఉల్లంఘించిన బస్సులు, ఆటోలపై కేసులు

ఆనందపురం/ మాధవదార, జూన్ 26, ప్రభాతవార్త



రోడ్డు రవాణా శాఖ ప్రత్యేక అధికారుల బృందాలు భీమిలి ఆనంద పురం సింహాచలం , తదితర ప్రాంతాలలో బుధవారం పర్యటించి పాఠశా లలు కాలేజీల బస్సులను ఆటోలను తనిఖీ చేశారు. ఈమేరకు వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించినట్టు బయటపడడంతో రెండు బస్సు లు రెండు ఆటోలపై కేసులు నమోదు చేశారు. ఇంతరవరకు 34బస్సుల పైన కేసులు నమోదు చేసి ఒకబస్సును సీజ్ చేశా మని అలాగే 24ఆటోలపై కేసులు నమోదు చేసి రెండు ఆటోలను సీజ్ చేసామని అధికారులు వెల్ల డించారు. ఈ తనిఖీలలో రవాణా శాఖ తనిఖీ అధికారులు వేణుగోపాలరావు, బాలాజీరావు ప్రకాష్ రావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి యాక్సిస్ నిఫ్టీ 500 ఇండెక్స్ ఫండ్

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

భారత్‌లో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ య్యుచువల్ ఫండ్ కొత్తగా యాక్సిస్ నిఫ్టీ 500 ఇండెక్స్ పేరిట న్యూ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు తెలియజేయడానికి సంతోషిస్తోంది. నిఫ్టీ 500టోటల్ రిటర్న్ ఇండెక్స్ పనితీరు ను అనుకరించడం నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ లో లిస్టయిన భారతదేశపు టాప్ 500కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసే అవకాశాన్ని మదువర్లకు అందించడం ఈ ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్ లక్ష్యం ఈ న్యూఫండ్ ఆఫర్ 2024 జూన్ 26న ప్రారంభమై 2024 జూలై 9న ముగుస్తుంది. కార్తీక్ కుమార్ సచిన్ రేలేకర్ ఈ ఫండ్‌నను నిర్వహిస్తారు. కాబట్టి ఈ వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకునే ఇన్వెస్టర్లు ఈ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టడానికి పరిశీలించవచ్చు ఎల్లవేళలా ఇన్వెస్టర్లకు వినూతన్నమైన అత్యంత నాణ్యమైన పెట్టుబడి సొల్యూషన్స్ అందించాలనేది యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ లక్ష్యం యాక్సిస్ నిఫ్టీ 500ఇండెక్స్ ఫండ్ అనేది వివిధ భారతీయ కంపెనీల వృద్ధి అవకాశాలను అదిపుచ్చుకోవాలనుకునే ఇన్వెస్టర్లు ఈ ఫండ్ లో పెట్టుబడులు పెట్టడాన్ని పరిశీలించివచు ్చ ఎల్లవేళలా ఇన్వెస్టర్లకు వినూత్నమైన, అత్యంత నాణ్యమైన పెట్టుబడి సొల్యూషన్ ్స అందించాలనేది యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ లక్ష్యం యాక్సిస్ నిఫ్టీ 500ఇండెక్స్ ఫండ్ అనేది వివిధ భారతీయ కంపెనీల వృద్ధి గాథలో పాలుపంచుకునేందుకు ఇన్వెస్టర్లుకు ఒక సరళతరమైన సమర్ధ వంతమైన మార్గాన్ని అందించేలా రూపొందించబడిన ఒక సరళమైన ప్యాసివ్ పండ్ విస్తృతమైన విధా నం నిలకడగా దీర్ఘకాలికంగా మంచి రాబడులను ఇచ్చే సామర్థ్యాలు కలిగి ఉండటం కారణంగా దీర్ఘకాలం లో సంపద సృష్టికి ఒక పటిష్టమైన సాధనంగా ఈఫండ్ నిలవగలదని మేము విశ్వసిస్తున్నాం.

# హాయర్ నూతన ఆవిష్కరణ

ఆరిలోవ, జూన్ 26, ప్రభాతవార్త

హాయర్ ఇండియా అప్లయన్సెస్ నుంచి ఇప్పుడు మరో ఉత్పత్తి వస్తోందని, అదే కొత్త కినౌచి డార్క్ ఎడిషన్ ఎయిర్ కండిషనర్ అని మీడియా ప్రతనిధి తెలిపారు. వినూత్న సాంకేతికత, ప్రీమయం సౌందర్యాల సంపూర్ణ కలయికతో ఈ ఉత్పత్తిని హాయర్ ఇండియా ప్రారంభించిందని వినియోగదారులకు అత్యుత్తమ కమ్ఫర్ట్ అనుభవాన్ని అందించడానికి ఈ కూలెక్టివ్, కొత్త ఎయిర్ కండిషనర్‌ను రూపొందించారన్నారు. 10 సెక్షన్లలో సూపర్‌సోనిక్ కూలింగ్, ఫ్రాస్ట్ సెల్ఫ్-క్లీన్ టెక్నాలజీ, హెక్సా ఇన్వర్టర్ టెక్నాలజీ, ఇంటెల్లి కన్వర్టిబుల్ 7-ఇన్-1 లాంటి అధునాతన సాంకేతికతలు ఇందులో ఉన్నాయని ఈ ఎయిర్ కండీషనర్ 1.6. 1.0టన్‌లలో లభిస్తుందని ఇది అన్ని రిటైల్ ఫార్మెట్లలో అందుబాటులో ఉంటుందన్నారు. సరికొత్త ఈ తాజా మోడల్ టర్బోమోడ్ కలిగి ఉందని ఇది భారతీయ గృహాలకు స్థిరమైన శక్తివంతమైన శీతలీకరణను అందిస్తుందన్నారు.

# యువత మత్తుపదార్థాల జోలికి పోవద్దు

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



విద్యార్థులు మాదకద్రవ్యాల వాడకం చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిసిపి యు సుబ్బారావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై డా. వియస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాలకు చెడువ్యసనాలకు బానిసగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సివిల్ జడ్జ్ డిప్యూటి లీగల్ సెల్ అథారిటి యం వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చినా యువత అవగాహన లోపంతో చెడువ్యవాట్లకు బానిసలుగా మారుతున్నారని గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం చాలా ప్రమాదకరమని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి వి ఏ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ డా.పి జయ అన్నారు. మాదక ద్రవ్యాలతో కలిగే దుష్పరిణామాలను జాతీయ సేవా పథకం ప్రధానాధికారి డా. పోలా ఉమామహేశ్వరరావు, డా. బి లక్ష్మి, యుబిఏ కోఆర్డినేటర్ డా. ఎస్ వి రామారావు, రెడ్‌రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ సాయికృష్ణ, వై ఆర్ సి కోఆర్డినేటర్ డా. జి లక్ష్మణరావు, మాదకద్రవ్యాల వినియోగం అక్రమంగా రవాణా నేరమని మాదకద్రవ్యాలతో పోలీసులకు పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయని చెప్పారు.

# నావెల్ సివిల్ ఎంప్లాయిస్ సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత

అగనంపూడి, జూన్ 26, ప్రభాతవార్త

నావెల్ సివిల్ ఎంప్లాయిస్ సమస్యల పరిష్కరించాలని గాజువాక ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. కార్మికుల హక్కులు కాపాడాలని ఉద్యోగస్తులు వేలాది మంది 104ఏరియా రైల్వే మార్గాల వల్ల ఇబ్బందులు పడుతున్నారని అండర్ గ్రౌండ్ రైల్వే క్రాసింగ్ ఏర్పాటు కు కృషి చేయాలని అగనంపూడి, సిందియ టోల్గేట్ ల వల్ల ఉద్యోగులు ఇబ్బందులు కురవతున్నారని సమస్య పరిష్కరించాలని వినతి పత్రం లో కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారించాలని గాజువాక ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. కార్మికుల హక్కులు కాపాడాలని ఉద్యోగస్తులు వేలాది మంది 104ఏరియా రైల్వే మార్గాల వల్ల ఇబ్బందులు పడుతున్నారని అండర్ గ్రౌండ్ రైల్వే క్రాసింగ్ ఏర్పాటు కృషి చేయాలని అగనంపూడి, సిందియా టోల్గేట్ వల్ల అధిక భారం పడుతుందని తక్షణమే టోల్గేట్ తొలగించాలని కోరారు. సింధియా నుంచి లంకెలపాలెం వరకు ట్రాఫిక్ సమస్య వల్ల ఉద్యోగులు ఇబ్బంది గురవుతున్నారని సమస్య పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు.

## కూనవరంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో

# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

- ఘనంగా ర్యాలీ

కూనవరం, జూన్ 26, ప్రభాతవార్త :



ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లా కూనవరంలో బుధ వారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పి, బిఎస్‌డి ఆదేశాల మేరకు గంజాయి మరియు మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. సామాజిక సమస్యగా మారిన మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలను తెలిపి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో ఎస్సై శ్రీనివాస్, ఎఎస్సై సత్యనారాయణ, స్టేషన్ రైటర్ రామకృష్ణ, సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# 'గంజాయి' జోళికెళ్లొద్దు..'ఎంజాయి'కి దూరం కావద్దు!

-అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినంలో సిఐ, ఎస్ఐలు



కొయ్యూరు, జూన్26, ప్రభాతవార్త

తాత్కాళిక ఆనందంకోసం, ఆర్థిక అవసరాలకోసం గంజాయివంటి మత్తుపదార్థాల జోళికివెళ్లి, జీవితంలో నిజమైన ఎంజాయికి దూరంకావద్దని కొయ్యూరు సిఐ వెంకటరమణ, కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ యువతకు హితబోధచేసారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేకదినం సంధర్భంగా కొయ్యూరు మండలకేంద్రంలో సిఐ వెంకటరమణ, ఎస్ఐ రామకృష్ణ నేతృత్వంలో సిబ్బంది విద్యార్థులతో కలిసి అవగాహనార్యాలీ నిర్వహించగా, మంపలో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది స్థానిక ప్రజలు, గిరిజనసంక్షేమశాఖ పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహనార్యాలీ, మానవహారం నిర్వహించారు. వేర్వేరుచోట్ల జరిగిన ఈ కార్యక్రమాల్లో సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ-గంజాయి వంటి మత్తుపదార్థాల జోళికి వెళ్లడంవలన జీవితాలు జైలుపాలై, జీవితంలో సర్వస్వం కోల్పోతామని, దీనికి గుర్తించి యువత మత్తుపదార్థాల జోళికి వెళ్లవద్దన్నారు. అలాగే గంజాయి సాగును పూర్తిగా విడనాడి రైతులు ప్రత్యమ్నాయపంటలవైపు మొగ్గుచూపాలన్నారు. నాటుసారా తయారుచేసినా, విక్రయించినా చట్టపరమైన కఠినచర్యలుంటాయన్నారు. గంజాయి జోళికివెళ్తే జీవితంలో యువత ఎంజాయిని కోల్పోవడం ఖచ్చితమని, దీనిని గుర్తించి యువత సన్మార్గాన్ని ఎన్నుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది, స్థానికప్రజలు పాల్గొన్నారు.

# పిల్లలను చేర్పించుట,తరలించుటపై ప్రత్యేక దృష్టి

-అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఒ విజయకుమారి

కొయ్యూరు, జూన్26, ప్రభాతవార్త



అయిదు సంవత్సరాల వయస్సు దాటిని అంగన్వాడికేంద్రాల్లోని పిల్లలను స్థానిక ప్రాధమిక పాఠశా లలకు తరలించుట, అలాగే 3సం.లు దాటిన పిల్లలను అంగన్వాడికేంద్రాల్లోని ఫ్రీస్కూళ్లలో చేర్పింటపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరించినట్టు కొయ్యూరు సిడిపిఒ విజయకుమారి తెలిపారు. బుధవారం మండ లంలోని అంతాడ, రాజుపేట, బంగారంపేట, కొత్తబంగారంపేట, కొత్తపల్లి అంగన్వాడికేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఒ విజయకుమారి కేంద్రాల్లోని పోషణవాటికలు, ఆర్‌ఓప్లాంట్స్ పరిశీలించారు. అలాగే పౌష్టి కాహారం యొక్క ప్రాముఖ్యత, వాటి విలువ గూర్చి నిత్యం గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించాలని సిడిపిఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

# ఎండియు ఆపరేటర్ల తొలగింపుపై పునరాలోచన చేయాలి



-వైసిపి జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ విజ్ఞప్తి

గూడెంకొత్తవీధి, జూన్26, ప్రభాతవార్త

గిరిజనప్రాంతాల ఎండియు ఆపరేటర్ల తొలగింపుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని జిల్లా వైసిపి ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలిలక్ష్మణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గిరిజనప్రాంతంలో ఎండియు వాహనాలద్వారా ఇప్పటివరకు రేషన్ పంపిణీ కార్యక్రమం సజావుగా సాగిందని, ఎండియు ఆపరేటర్లను రద్దుచేయడంవల్ల గిరిజనులు రేషన్‌షాపులవద్దకు వెళ్లి రేషన్ తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గిరిజనప్రాంతంలో కొన్నిగ్రామాలు రేషన్‌డిపోలకు సుదూరప్రాంతాల్లో ఉన్నాయని, దానివల్ల ప్రజలు రేషన్ తీసుకోవడానికి ప్రయాస పడాల్సి వస్తుందని, ఎండియు వాహనాల ద్వారా నేరుగా లబ్ధిదారులవద్దకు రేషన్ చేరవేసే ఎండియు వ్యవస్థను కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# ఎటిడబ్ల్యుఓను కలిసిన వెల్ఫేర్ అసిస్టెంట్లు

-ఎస్ఆర్ ఎంట్రీ కొరకు మర్యాదపూర్వక విజ్ఞప్తి

కొయ్యూరు, జూన్26, ప్రభాతవార్త



కొయ్యూరు సహాయ గిరిజన సంక్షేమశాఖాధికారి క్రాంతికుమార్‌ను మండలంలోని 23గ్రామసచివాలయాల పరిధిలోని వెల్ఫేర్‌అసిస్టెంట్లు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా తమ సర్వీసుకు సంభంధించి ఎస్ఆర్ ఎంట్రీని సకాలంలోపూర్తి చేయాలంటూ మర్యాదపూర్వకంగా విజ్ఞప్తి చేసారు. కార్యక్ర మంలో వెల్ఫేర్‌అసిస్టెంట్లు పద్మనాభం, జగదీష్, కృష్ణ, సత్యవతి, శ్రీలక్ష్మి, శరణ్య, రాజుబాబు పాల్గొన్నారు.

# దుర్గంధాన్ని తట్టుకోలేక వాంతులు చేసుకుంటున్న ప్రజలు

-పట్టించుకున్న నాధుడు లేడు

-చింతూరులో ప్రధాన రహదారిపై ఇది దుస్థితి



చింతూరు జూన్ 24 ప్రభాతవార్త

చింతూరు ప్రధాన రహదారిపై మురుగు కాలువ వెదజల్లే దుర్గంధాన్ని తట్టుకోలేక అటువెళ్ళుతున్న జనాలు వాంతులు చేసుకుంటున్నారు. ఇది ఎక్కడో మారుమూల కాదు. ప్రధాన రహదారిపై యస్.బి.ఐ. ముందు,ఒక ప్రధాన కిరాణాషాపు ముందు డ్రైనేజి పరిస్థితి. అక్కడ ఎవరు మురుగు కాలువను ఆక్రమిం చలేదు. పుష్కలమైన స్థలం ఉంది. అక్కడ ఖాళీ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి,హోటళ్ళ నుంచి వచ్చే మురు గునీరు ఆగిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. తాజా పరిస్థితిని ఫోటో తీయటానికి వెళ్ళి వాంతి చేసుకోవటం విలేఖరి వంతు అయ్యింది.ఇది ఇక్కడి తాజా పరిస్థితి.

# ఆరోగ్యకార్యకర్తలుగా పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

చింతూరు జూన్ 24 ప్రభాతవార్త



ఆశ్రమ పాఠశాలలు,గురుకుల పాఠశాలల్లో గతంలో పనిచేసిన ఆరోగ్యకార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య కార్యకర్తలు చింతూరు ఐటిడిఎ ఎవోకు వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర మంత్రి వర్యు లు గుమ్మడి.సంధారాణి ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ఎయన్ యంల నియమకంపై మొదటి సంతకాన్ని పెట్టడం హర్షనీయం అని, గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో డివిజన్ హెల్త్ యూనియన్ అధ్యక్షురాలు మహేశ్వరీ పాల్గొన్నారు.

# తోటగరువు పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం




ఆరిలోవ, జూన్ 26, ప్రభాతవార్త

యువత వ్యసనాల బారినపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్స వం సందర్భంగా తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి కే డి భవాని ఆధ్వర్యంలో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ, విశాఖ జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటి అధ్యక్షురాలు, న్యాయమూర్తి వెంకటశేషమ్మ, పాఠశాల విద్య ఆర్జెడి బి. విజయభాస్కర్, ఉప విద్యాశాఖాధికారి సువర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు ఏ విధంగా మత్తుపదార్థాలకు ఆకర్షింపబడి అలవాటు పడతారు, మత్తు పదార్థాలు తీసుకున్న వ్యక్తి ప్రవర్తన ఏ విధంగా ఉంటుంది, మత్తులో ఎటువంటి నేరాలకు పాల్పడతారు ముఖ్యంగా విద్యార్థునుల పట్ల లైంగిక వేధింపులు ఏ విధంగా చేస్తారు అనే అంశాలను అవగాహన కార్యక్రమంలో వివరించారు.

# ఎమ్మెల్యే శిరీషాదేవి విజయోత్సవ ర్యాలీ

రాజవొమ్మంగి, జూన్ 26, ప్రభాతవార్త



వర్షంలో కూడా కిక్కిరిసిన జనసమూహంతో టిడిపి ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ విజయోత్సవ ర్యాలీ రాజవొమ్మంగి మండలంలో బుధవారం రాత్రి ఘనంగా సాగింది. రంపచోడవరం, గంగవరం, అడ్డతీగల మండలాల మీదుగా సాగిన ఈవిజయోత్సవ ర్యాలీ జెడ్డంగి గ్రామానికి రాత్రి ఏడు గంటలకు చేరింది. ప్రధ్ధాన సెంటర్ వద్ద స్థానిక టిడిపి పెద్దలు ఎమ్మెల్యే దంపతులకు హారతులు ఇచ్చి శాలువాలను కప్పి పూలమాలలు వేసారు. బాణసంచా, డప్పులు, కోయనృత్యాలతో ప్రధాన సెంటర్‌నుండి వాల్మీకిపేటకు ర్యాలీ చేరింది. అక్కడ వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే దంపతులు పూలమాలలను వేసారు. అడుగడుగునా పార్టీ శ్రేణులు, ప్రజలు ఎమ్మెల్యే దంపతులకు హారులు ఇచ్చి స్వాగతంతో ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామ చంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, మండల టిడిపి కార్యదర్శి ముప్పన కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, యంపిటిసిలు మీనవల్లి సుబ్బారావు, నల్లా సత్యనారాయణ, లోతా లక్ష్మణరావు, బొరంగి అనుదీప్, చెక్క పండుబాబు, బొరంగి ప్రకాశం, ముప్పన సావిత్రి, రెడ్డి రమణ, కుప్పిలి శ్రీనివాస్‌రెడ్డి, వాశంశెట్టి గంగాధర్, గురుజు ప్రతాప్, బారీ ఎత్తున పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల జోలికి వెళితే జీవితం అంధకారమే



## సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, జూన్ 26, ప్రభాతవార్త

మాదకద్రవ్యాల జోలికి వెళ్ళితే జీవితం అంధకారంగా మారుతుందని రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలలో హెచ్‌ఎం గోపాలకృష్ణ అధ్యక్షతన రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాలు, కేసులు వంటిఅంశాలను సిఐ వివరించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఎస్ఐ వెంకయ్య ఆకాక్షించారు. అనంతరం అల్లూరి జంక్షన్‌వద్ద ర్యాలీ, మానవహారాన్ని నిర్వహించారు. గంజాయి మత్తు..చేస్తుంది జీవితాన్ని చిత్తు, గంజాయి మానుకో భవిష్యత్తును చక్కదిద్దుకో అంటూ నినాదాలు చేసారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్య, ఎఎస్ఐ చిన్నబ్బాయిరెడ్డి, హెచ్‌ఎం గోపాలకృష్ణ, నానాజీ, వెంకటరమణ, కోసుబాబు, అప్పారావు, రాజమ్మ, యస్‌బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, హెడ్‌కానిస్టేబుల్ మధన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాథగా మారిన ఆనందపురం జూనియర్ కళాశాల

-ఏర్పాటులో శ్రద్ధ ..నిర్వహణలో అశ్రద్ధ

-స్కూలు గదులలోనే కళాశాల నిర్వహణ

-అయోమయంగా కళాశాల భవితవ్యం



ఆనందపురం, జూన్ 26, ప్రభాతవార్త

ఆనందపురం జూనియర్ కళాశాల పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారయింది ఇక్కడ విదా ్యర్థులకు ఉన్నత విద్య అందించాలని తలంపుతో ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల బాగోగులను ఎవరూ పట్టించుకోకపోవడంతో అనాధగా మారి నామమాత్రంగా నడుస్తోంది ఇక్కడ జూనియర్ కళాశాల ఉన్నట్టు మండలంలో చాలామందికి తెలియకపోవడం విచిత్రం 2019విద్యాసంవత్సరం చివరలో ఆనందపురం హైస్కూల్లో జూనియర్ కళాశాలను తాత్కాలికంగా ప్రారంభించారు. హైస్కూల్ కి చెందిన రెండు గదులను తీసుకున్నారు. హైస్కూల్ కి సమీపంలోనే రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయంచి తొందరలోనే శాశ్వత భవనాలు నిర్మించి అందుబాటులోకి తెస్తామని అధికారులు ప్రకటించారు. ఈమేరకు జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ తోపాటు ఒకేషనల్ గ్రూప్ ని కూడా ప్రారంభించారు. అయితే వసతులు లేకపోవడం , శాశ్వత ప్రాతపదికన బోధన సిబ్బందిని నియమించకపోవడంతో కళాశాల లో చేరడానికి ఎవరు ఆసక్తి కనబరచలేదు కళాశాలను ప్రారంబించిన అధికారులు ప్రజాప్రతినిధుల కు ఈ విషయం తెలిసినా ఊసీ చూడనట్టు వ్యవహరించడంతో కళాశాల పరిస్దితి అమోమయంగా మారింది నాలుగేళ్ల కాలంలో పట్టుమని పదిమంది కూడా ఇక్కడ ఉత్తీర్ణత కాలేదు హైస్కూల్ ప్రాంగణంలోనే కళాశాల ఉన్నా అక్కడ పదోతరగతి ఉత్తీర్ణులైన వారు కూడా కళాశాలలో చేరకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఆనందపుపరం హైస్కూల్ లో 238మంది పదో తరగతి ఉత్తీర్ణులయ్యారు. కానీ అక్కడ కళాశాలలో చేరిన వారు మాత్రం 12మంది విదా ్యర్థులే అందులో ఉత్తీర్ణులైన వారు ఇద్దరు మాత్రమే దీంతో కళాశాల నిర్వహణ ఎలా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. మొదట్లో ప్రవేశపెట్టిన ఐదు గ్రూపులలో మూడింటిని ఇప్పటికే ఎత్తివేశారు. ప్రస్తుతం ఎంపీసీ, సీఈసీ గ్రూపులు మాత్రమే మిగిలాయి కాగా కళాశాల ప్రారంభమై కొనసాగుతున్న ఇంతవరకు పదిమంది మాత్రమే కళాశాలలో చేరారు. గతేడాది చివర్లో పదిమందిని గెస్ట్ ఫ్యాకల్టీ గా నియమించినా ఉపయోగం లేకుండా పోయింది స్థలం ఉన్నా భవనాలు నిర్మించకపోడం కనీసం సౌకర్యాలు వసతులు లేకపోవడంతో విద్యార్థులు కళాశాల వైపు కనీసం కన్నెత్తయిన చూడడం లేదు పాలకులు ఆదికారులు నిర్లక్ష్యం వలన కళాశాల మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది ఇప్పటికైనా పాలకులు స్పందించి భవనాలు నిర్మించి కళాశాలలో అన్ని సౌకర్యాలు కలి ్పస్తే పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఈ విషయమై ఇంచార్జి ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ కళాశాలలో ప్రస్తుతం రెండే గ్రూపులు ఉన్నాయని కళాశాలలో ఎక్కువ ప్రవేశాలు కల్పించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

# టెలివిజన్ ప్రీమియర్‌గా 'ఊరు పేరు భైరవకోన'

ఆరిలోవ, జూన్ 26, ప్రభాతవార్త

అసక్తికరమైన కధాంశంతో మిస్టరీ, అడ్వెంచర్‌బీ హారర్ మూవీగా రూపొందిన 'ఊరు పేరు భైరవకోన' ఈ నెల 30, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రదర్శన కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఊరు పేరు భైరవకోన సినిమా కథ బసవపాత్ర చుట్టూ తిరుగుతుంది ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన, ఆకట్టుకునే కధంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు ఊరు పేరు భైరవకోన సిద్ధమైందని విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్‌కిషన్, వర్షబొల్లమ్మ, కావ్యదాపర్ ప్రదాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెనెల కిషోర్, పి.రవి ఇతర కీలకపాత్రలు పోషించారన్నారు.

# వెల్లంకిలో బాలిక అదృశ్యం

ఆనందపురం , జూన్ 26, ప్రభాతవార్త




మండలంలోని వెల్లంకి పంచాయితీ బొద్ద పాలెం గ్రామానికి చెందిన ఓ బాలిక అదృశ్య మైనట్టు స్దానిక పోలీసులకు బుధవారం ఫిర్యాదు అందగా కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నారు. బత్తుల దివ్య, నాగరాజు దంపతుల కుమార్తె అయిన నికిత (13) ను ఈనెల 24న వెల్లంకి ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలో చేర్పించారు. కాగా సాయంత్రం వరకు నికిత ఇంటికి చేరకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పాఠశాలలకు వెళ్లి ఆరా తీసారు.అక్కడ కూడా లిఖిత లేకపోవడంతో గ్రామంలోను బంధు వుల ఇళ్ళలోనూ వెదికినా ఆచూకి లభ్యం కాలేదు దీంతో బుధవారం నిఖిత తల్లి దివ్యచేసిన ఫిర్యాదు మేరకు సీఐ టీవీ తిరుపతి రావు ఆధ్వర్యంలో ఎస్సై శివకేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నారు.

# మత్తు వద్దు.. బంగారు భవిష్యత్ ముద్దు

-పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త



అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక దినం ఈనెల 26 సందర్భంగా యువతరం మత్తులో చిత్తు కావద్దని బంగారు భవిష్యత్ ముద్దు అంటూ రూపొం దించిన గోడ పత్రిక ఆవిష్కరణ బుధవారం ఉదయం ఎవివిపి కాలనీలో ఉన్న ఎస్‌వివి పివిఎంసి డిగ్రీ కాలేజీ ప్రిన్సి పల్ చాంబర్‌లో ప్రిన్సిపాల్ డా.కె. జగదీశ్వరరావు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు ఆవి ష్కరించి మాట్లాడారు. యువతను జాగృతం చేయడానికి విశ్రుతప్రచారానికి శ్రీకారం ఉట్టింది. మత్తు పదార్థాలకు బానిసలవుతున్న యువత ప్రవర్తన గురించి గమనించాలని..యువత చెడు మార్గాలకు గురి కాకుండా ఉన్నత లక్ష్యాలతో విద్యలో రాణించి, ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అలాగే డ్రగ్స వాడుతున్నట్టుగా ఎవ్వరికైనా తెలిస్తే పోలీస్‌ల దృష్టికి తేవాలి.వ్యసనాలపై యువత అప్ర మత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా.అప్పారావు, ప్రియాంక,రమణి పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన విరేశ్‌దేవ్



కురుపాం, జూన్ 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ని వారి నివాసంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్‌చంద్రదేవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మంగళగిరిలో గల మంత్రి లోకేష్ నివాసంలో కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కురుపాం నియోజకవర్గం విషయాలను చర్చించుకున్నారు. కురుపాం ఎమ్మెల్యేని గెలిపించినందుకు విరేశ్‌దేవ్‌ను అభినందించినట్లు తెలిసింది.

## ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టుకు ఆర్థిక సాయం

కొత్తవలస, జూన్ 26, ప్రభాతవార్త




కొత్తవలస మండల కేంద్రంలో పర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టులో ఉన్న 42 మంది ఒంటరి వృద్ధులకు దెందేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. వందల సంఖ్యలో వస్త్రదానం చేశారు. హెచ్.ఎం.బి. సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సేవా దృక్పథంతో ముందుకు పోవాలని ఒకే ఒక్క ఉద్దేశంతో పిల్లల ప్రతి ఇంటికి వెళ్ళి వస్త్రాలు కొంత డబ్బులు సేకరించి ఐదు వేల రూపాయలు వస్త్రదానం సేకరించారు. దాంతో పాటు ఉపాధ్యాయులు ఏడు వేల రూపాయలు వేసుకుని మొత్తం 12 వేల రూపాయలు, వస్త్రాలు ఫర ది పీపుల్ చారిటబుల్ ట్రస్టుకు ఇవ్వడం జరగిందన్నారు. ట్రస్టు 42 మంఇ ఒంటరి వృద్ధులకు ప్రి నెల 12 రకాల సరుకులు ఇస్తున్నారని తెలియడంతో వెంటనే ఉపాధ్యాయులందరూ ఒక మాట ఆనుకుని ట్రస్టుకి ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి కృష్ణరాజు, గణిత ఉపాధ్యాయులు వి.కమలావాణి, ఎస్.ఎస్.ఎస్.శర్మ, భౌతిక శాస్త్రం ఉపాధ ఆయయులు పి.ఎస్.ఎన్.మూర్తి, ఇంగ్లీషు అద్యాపకులు టి.వి కామేశ్వరి, పి.చిన్నంనాయుడు, తెలుగు అధ్యాపకులు జి.శ్రీనివాసరావు, ట్రస్టు చైర్మన్ సంతోష్‌కుమార్, ట్రెజరర్ శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు : సిఐ

సాలూరు, జూన్ 26, ప్రభాతవార్త

భారతదేశం భవిష్యత్ యువత చేతిలో ఉందని అందువలన మాదక ద్రవ్యాలకు బానిసైతే జీవితం నాశనం అవ్వడమే కాకుండా దేశ పురోగతి కుంటు పడుతుందని టౌన్ సిఐ వాసునాయుడు స్పష్టం చేశారు. బుధవారం ఉదయం పట్టణ సి.ఐ వాసునాయుడు, రూరల్ సిఐ బాలకృష్ణ అలాగే ఎస్ఈబి సిఐ ఎం.వెంకట్రావు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువతకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఈ ర్యాలీ టౌన్ పోలీస్టేషన్ నుంచి బయలుదేరి బోసుబొమ్మ జంక్షన్ గుండా డీలక్స్ సెంటర్‌రకు చేరుకుని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మద్యకాలంలో మాదక ద్రవ్యాల వాడుకం బాగా పెరిగిపోతుందని ముఖ్యంగా యువత దీనికి బానిస అవుతున్నారన్నారు. యువత జీవితాలు నాశనం అవడం కాకుండా సమాజానికి, కుటుంబ సభ్యులకు బారమవుతున్నారన్నారు. అందువల్ల డ్రగ్స్ జోలికి వెళ్లకుండా బాగా చదువుకుని దేశానికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. టౌన్ ఎస్.ఐలు సీతారాం, సురేస్, ఎస్ఈబి ఎస్.ఐ జె.సంద్యారాణి, సిబ్బంది ఇంకా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశ్రమ తెరిపించేందుకు సహకారం అందించండి..

గరివిడి, జూన్ 26, ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో గల గర్భాం ఆంధ్రాఫెర్రోఅల్లాయిస్ పరిశ్రమ తెరిపించేందుకు సహకారం అందివ్వాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావుకే పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ బాబు బాబు ఖండేల్ వాల్, జనర్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు కోరారు. ఆంధ్రా ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమ యాజమాన్యం, ప్రతినిధులు, చీపురుపల్లి ఎమ్మెల్యేని కలిసి పరిశ్రమ ఇబ్బందులు, తదితర అంశాలను ఎమ్మెల్యేను కలిసి వివరించారు. పరిశ్రమ తెరించేందుకు ప్రభుత్వ పరంగా తన సహకారం అందిస్తానని ఎమ్మల్యే కళా హామీ ఇచ్చారు. పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమలు తెరిపించేందుకు గాను ప్రభుత్వం కట్టుబడి ఉందని కిమిడి పేర్కొన్నారు. తొలుత ఎమ్మెల్యేకి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆంధ్రా ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమ 2018 అక్టోబర్‌లో మూత పడింది. పరిశ్రమపై ఆధారపడ్డ కార్మికులు ఉద్యోగులు వీధిన పడ్డారు. పరిశ్రమ ఆర్థిక సంక్షోభం, ఆపై విద్యుత్ బారానికి తోడు ఇతరత్రా కారణాలు నేపథ్యంలో పరిశ్రమ మూత పడింది. పరిశ్రమ తెరిపించేందుకు ప్రస్తుత ప్రభుత్వం ముందుకు వస్తుందని గంపడాశతో కార్మిక వర్గం నిరీక్షిస్తుంది.

## సమీకృత వసతి గృహంలో అనేక సమస్యలు

చీపురుపల్లి, జూన్ 26, ప్రభాతవార్త



పట్టణంలో ఉన్న సమీకృత వసతి గృహంలో అనేక సమస్యలు ఉన్నాయని స్థానిక జడ్పీటీసీ వలిరెడ్డి శిరిష, వెస్సార్ పార్టీ నాయకులు గతంలో జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్లగా హాస్టల్‌లో మౌళిక సదుపాయాలు కోసం సుమారు జడ్పీ నిధులు పది లక్షలు రూపాయలు మంజూరు చేయగా బుధవారం చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరిష, జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పంచాయతీరాజ్ జెఈ రమేష్ హాస్టల్‌కి వెళ్ళి పనులు పరిశీలించారు. జడ్పీ నిధులు పది లక్షల రూపాయలతో హాస్టల్ చుట్టూ బౌండరీవాల్, టాయిలెట్స్ నిర్మాణం, అన్ని రూములకు ఎలక్ట్రిఫికేషణ్ వర్క్, డోర్స్ అలాగే బోర్, మోటారు కూడా వేయడం జరిగింది. హాస్టల్ విద్యార్థులతో కూడా మాట్లాడి వారికి ఇంకేమైనా సమస్యలు ఉంటే తెలియజేసినట్లయితే వెంటనే జిల్లాపరిషత్ చైర్మన్ దృష్టిలో పెట్టి మంజూరు చేస్తామని తెలిపారు. హాస్టల్‌లో మౌళిక సదుపాయాలు కల్పించడం వల్ల ఈ విద్యా సంవత్సరంలో సుమారు 60 మంది వరకు విద్యార్థులు కొత్తగా జాయిన్ అయ్యారని వార్డెన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరిష, జిల్లా వైఎస్సార్ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జెఈ రమేష్, వార్డెన్ సత్యనారాయణ, స్కూల్ ఉపాధ్యాయులు కందిగోపి, రాజు మాస్టర్, ప్రభాత్, మురళి, నాగచైతన్య, ఆనంద్, వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలి

### భోగాపురం రూరల్ సిఐ వెంకటేశ్వరరావు




నెల్లిమర్ల, జూన్ 26, ప్రభాతవార్త

మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని భోగాపురం రూరల్ సిఐ బివి వెంకటేశ్వరరావు అన్నారు. నెల్లిమర్లలో బుధవారం సికెఎం జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్లలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి భోగాపురం రూరల్ సిఐ వెంకటేశ్వరరావు, నెల్లిమర్ల ఎస్ఐ డి.రామగణేష్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు సిఐ పిటివి కుమార్, ఎస్ఐ కె.కళ్యాణి తదితరులు హాజరయ్యారు. ర్యాలీ స్తానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రారంభమై మిమ్స్ గేట్, ప్లైఓవర్ వంతెన ,రామతీర్థం జంక్షన్ ప్రాంతాల మీదుగా స్థానిక పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తు స్థానిక మిమ్స్ కూడలి వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ వెంకటే శ్వరరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను వినియోగించినా ,రవాణా చేసినా, అమ్మకాలు,కొనుగోళ్లు చేసినా చట్టపరంగా శిక్ష తప్పదని ఈ విషయాన్ని విద్యార్దులు గమనించాలని సూచించారు. అలాగే మానవ అక్రమ రవాణా చట్ట రీత్యా నేరమని అన్నారు. మోసపు మాటలను నమ్మి తెలియని వ్యక్తులను అనుసరించరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ,ఎన్ఎస్ఎస్ పిఒలు లెంక సంధ్య, అప్పారావు,అధ్యాపకులు , విద్యార్దులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి




ప్రస్తుత వర్షకాలంలో మలేరియా, అతిసార, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సంబంధిత ప్రభుత్వ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందు జాత్రగ్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర చిన్న పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కాలానుగుణ వ్యాధుల నియంత్రణపై బుధవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో వర్షకాలంలో జనావాసాల మధ్య నీటి నిల వ్వలు లేకుండా చూడటం, తాగునీటి వనరులు కలుషితం కాకుండా చర్యలు చేపట్టడం, నీటి వనరులు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయడం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి చర్యలపై దృష్టి సారించి వ్యాధుల నియంత్రణకు సంబందిత అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలన్నారు. డెంగీ కేసులు పెరగకుండా దోమల నిర్మూలన చర్యలను పెద్దఎత్తున చేపట్టాలని మంత్రి ఆదేశించారు. పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు నిధులు అందుబాటులో ఉన్నాయని డిపిఒ వివరించారు. ఈ సందర్భంగా తాగునీటిలో వ్యాధుల వ్యాప్తికి కారక దోమలను గుర్తించి వాటిని నిర్మూలించే విధానాన్ని వివరిస్తూ ప్రజలకు అవగాహన కలిగించే విధంగా జిల్లా మలేరియా విభాగం ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో చేపడుతున్న దోమల నియంత్రణ చర్యలపై మున్సిపల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, రామప్పలనాయుడు, బాలాజీ ప్రసాద్, రామలక్ష్మి వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విజయనగరం, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి



అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం, రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విజయనగరం పట్టణంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో యువత, విద్యార్థులతో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సిఎంఆర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి యువత, విద్యార్థులు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎం. దీపిక పిలుపు నిచ్చారు. జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయనగరం 1,2 పట్టణ, రూరల్, ఆర్ మ్డ్ రిజర్వ్ పోలీసులు వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు, విజయనగరం పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సీఎంఆర్ వరకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు, యువతకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణా వినియోగించే వారి సమాచారాన్ని డయల్ 100 టాస్క్‌ఫోర్స్ సిఐ 9121109416కు అందించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా కేసుల్లో ఎవరైనా యువత ఒకసారి చిక్కుఉని, అరెస్టు అయినట్లయితే పది సంవత్సరాలు పైబడి జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుదన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల విద్యార్థులు, ప్రజలు, యువతకు వివరిస్తూ స్థానిక కార్యాక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అన్నారు. విజయనగరం పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రైల్వే స్టేషన్ మీదుగా సిఎంఆర్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్ళి, మానవ హారంగా ఏర్పడి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రతిజ్ఞ చేశారు.

## అశోకగజపతిరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

విజయనగరం జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు పుట్టిన రోజు సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సింహాచలం దేశంస్థానం, పైడితల్లి అమ్మవారి దేవస్థానం వేదపండితులు ఆశీర్వదించారు. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు పతివాడనారాయణస్వామినాయుడు, ఆర్.పి.భంజ్‌దేవ్‌త పాటు, పార్టీ నాయకులు కంది చంద్రశేఖర్, అవనాపు విజయ్ బార్గవి దంపతులు, తదితరులు అశోక్‌గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా అశోక్‌గజపతిరాజు పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అవనాపు విజయ్, బార్గవి దంపతులు ఆధ్వర్యంలో పూల్‌బాగ్ కాలనీలో గల ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల యాజమాన్యానికి అశోక్‌గజపతిరాజు చేతుల మీదుగా వాషింగ్‌మిషన్, విద్యార్థులకు స్వీట్స్ పంపణీ చేశారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

శృంగవరపుకోట, జూన్ 26, ప్రభాతవార్త

ఎస్.కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.కోట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి మత్తులో పడి వారి భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని వీటికి దూరంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా మాదకద్రవ్యాలు దుర్వినియోగం చట్టాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఇటువంటి నేరాలకు పాల్పడినట్లు తెలిస్తే టోల్‌ఫ్రీ నెంబర్ 14,500కు కాల చేయాలన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలను అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పోగ్రాం అధికారి డాక్టర్ జి.ఈరన్న, పి.బాస్కరరావు, ఎన్‌సిసి అధికారి ఎస్.కె.వలీఖాన్, అద్యాపకులు డాక్టర్ లక్ష్మి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్తు పదార్థాల వినియోగ వ్యతిరేక దినోత్సవం

రామభద్రపురం, జూన్ 26, ప్రభాతవార్త



రామభద్రపురం మండలంలో బుధవారం స్థానిక శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఎస్.ఐ జ్ఞాన ప్రసాద్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడి జీవితాన్ని నాశనం చేసుకోకూడదన్నారు. అనంతరం ఎవరైనా గంజాయితో పట్టుపడితే శిక్ష తప్పదన్నారు. మత్తు భూతాన్ని తరిమి కొట్టాలని విద్యార్థులు నినదించారు.

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ర్యాలీ

పాచిపెంట, జూన్ 26, ప్రభాతవార్త



మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని పాచిపెంట ఎస్.ఐ పి.నారాయణరావు యువతకు హితవు పలికారు. మండల కేంద్రమైన పాచిపెంటలో బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాదక ద్రవ్యాలు వినియోగంపై వాటి వల్ల యువతకు జరిగే నష్టాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా జూనియర్ కళాశాల విద్యార్థుల, ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ప్రదాన వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ర్యాలీలో నినాదాలు విద్యార్థులు చేశారు. ఈ ర్యాలీ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభించి హైస్కూల్ మీదుగా ఎగివీధి చిన్న బజార్ సెంటర్ పాత బస్టాండ్ మీదుగా చర్చి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర ్భంగా ఎస్.ఐ నారాయణరావు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా తమ బంగారు భవిష్యత్‌ను కాపాడుకోవాలని ఆయన కోరారు. మాదక ద్రవ్యాలు అమ్మిన కొనుగోలు చేసిన వాడిని చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ఎస్.ఐ నారాయణరావు తెలిపారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన దళిత సంఘాల ప్రతినిధులు



గరివిడి, జూన్ 26, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు బుధవారం జిలా జైబీం ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కలెక్టర్‌ఇన కలిసిన వారిలో బసవ సూర్యనారాయణ, గుంటబారికి లక్ష్మణ్, ఎత్తుల ఈశ్వరరావు, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## యువత మత్తు బారిన పడవద్దు : ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్

దత్తిరాజేరు, జూన్ 26, ప్రభాతవార్త



యువత మత్తు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ లక్ష్మిప్రసన్న కుమార్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య అక్రమ సరఫరా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా బుధవారం షికారుగంజి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్.ఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి మంచి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా సరఫరా అరికట్టడంలో యువత తమ పాత్రను పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ డ్రగ్స్ నిరోధక దినోత్సవం

బొబ్బిలి, జూన్ 26, ప్రభాతవార్త



యువత మాదకద్రవ్యాలకు దూరంగాఉండాలని సీనియర్ సివిల్‌జడ్జిమండలలీగల్ సెల్ చైర్మన్ ఈరుణశ్రీ తెలియ జేసారు. నేడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోదక దినోత్సవం బొబ్బిలి కోర్టు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ఈ కార్యక్రమంలో పి మోహన మురలీకుమార్ బార్‌ఆశోషియేషన్ కమిటి బొబ్బిలి వారు పాల్గొన్నారు. బొబ్బిలి పోలీస్ స్టేషన్ సిఐ ఎం నాగేశ్వరరావు ఆద్వర్యంలో బారీర్యాలీ చేసి విద్యార్దులతో సమావేశం అయ్యారు.

## ఘనంగా పైడి మారమ్మ అనుపు పండుగ

కురుపాం, జూన్ 26, ప్రభాతవార్త



కురుపాంలో రెండు రోజుల పాటు జరిగిన శ్రీ పైడిమారమ్మ పడుగ ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం ఆలయ దర్మకర్త బురుపు నారాయణరావు ఆధ్వర్యంలో కాపు సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శిలు బలద రామకృష్ణ, నెల్లి శ్రీనివాస్ నిర్వహణలో పైడి మారమ్మ అనుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అత్యధికంగా పాల్గొని వారి మొక్కులను చెల్లించుకున్నారు. పైడి మారమ్మ గుడి నుంచి మెయిన్ రోడ్డు గుండా ఘటాన్ని నూతనంగా నిర్మించిన గుడికి ఘటాన్ని తీసుకుని వెళ్ళి అమ్మవారి ఘటాన్ని అనుపు కార్యక్రమం నిర్వహించారు. అక్కడ మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కురుపాం గ్రామ పంచాయతీ ప్రజలే కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మత్తులో భవిష్యత్ చిత్తు కాకూడదు : సిఐ

చీపురుపల్లి, జూన్ 26, ప్రభాతవార్త

మత్తుతో భవిష్యత్ చిత్తు కాకూడదని చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దామోదరరావు పిలుపునిచ్చారు. జిలా పోలీసు అధికారుల పిలుపు మేరకు బుధవారం నాడు చీపురుపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద ప్రపంచ మాదకద్రవ్య నిరోధన దినోత్సవ సందర్భంగా చీపురుపల్లి సర్కిల్ పరిధిలో పోలీసు అధికారులు సిబ్బంది బుధవారం నాడు ర్యాలీ నిర్వహించి స్థానిక మూడు రోడ్ల కూడళ్లలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి యువత మత్తు వ్యసనాలకు బానిసలు కాకుండా భవిష్యత్‌లో సాధించబోయే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి షణ్ముఖరావు, ఎస్.ఐ కిరణ్‌కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా, డెంగీ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

కొత్తవలస, జూన్ 26, ప్రభాతవార్త

పిహెచ్‌సి వియ్యంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులుకి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురకుల బాలికల స్కూల్ విద్యార్థులుకి ప్రిన్సిపాల్ టి.జయశ్రీ, హెచ్.ఎం జి.సాంబశివరావు ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ మలేరియా, డెంగీ జ్వరాలపై అవగాహన కల్పించినట్లు హెచ్.ఎస్.ఈశ్వరరావు తెలిపారు. వర్షకాలంలో కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి అందరూ దోమ తెరలు వాడాలని, ఇంటి ముందు నీరు నిల్వ లేకుండా చూడాలని, ప్రతి వారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహరావు, హెచ్.ఎస్. ఈశ్వరరావు, అప్తాలమిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, హెల్త్ సిబ్బంది సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి...

గుర్ల, జూన్ 26, ప్రభాతవార్త



మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎస్.ఐ బాస్కరరావు యువతకు పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులచే మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి, హైరైన్, కోకైన్ వంటి మాదక ద్రవ్యాలు వాడటం వలన వచ్చే నష్టాలు దుష్ప్రభావాలు గురించి వివరిస్తూ యువతను గంజాయి కోకైన్ తదితర మత్తు పదార్థాలు సమాజానికి మహమ్మారి వంటివని వాటి బారిన పడవద్దని సూచించారు. జూనియర్ కళాశాల నుంచి ర్యాలీగా ప్రారంభమైన సినో టు డ్రగ్స్ అని నినాదాలు చేస్తూ గుర్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ పి.ఒ ప్రసాద్, కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చందలూరు గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ రూపేష్

లక్కవరపుకోట, జూన్ 26, ప్రభాతవార్త



చందులూరు గ్రామాన్ని బుధవారం ఎల్.కోట ఎంపిడిఒ సందర్శించి అక్కడి పారిశుద్ధ్య పరిస్థితిని తాగునీరు నాణ్యతను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నీటి ద్వాఆర దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి అన్ని పంచాయతీలకు, పంచాయతీ కార్యదర్శులకు తీసుకోవాల్సిన చర్యలు వివరంగా తెలియజేయడమైందని అలాగే క్షేత్రస్థాయిలో ఈ రోజు ఫీల్డ్ విజిట్‌లో భాగంగా చందులూరును సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఎంపిడిఒతో పాటు ఇవోపిఆర్‌డి జ్ఞానేశ్వరరావుతో కలిసి చందులూరిలో పారిశుద్ధ్యం, మంచినీరు సరఫరా నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎప్పటికప్పుడు ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరిచేలా చర్యలు తీసకుంటున్నట్లు అలాగే తగిన మోతాదులో బ్లీచింగ్ పౌడర్ కలుపుతున్నట్లు గమనించినట్లు ఎంపిడిఒ తెలిపారు. ట్యాంకు వద్ద నీరు నిల్వ ఉండటం అలాగే మెయిన్ రోడ్డుపై డ్రైనేజి బ్లాక్ గమనించిన వెంటనే వాటిపై చర్యలు తీసుకుని సరిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. గనివాడ వీధిలో ఉన్న దీర్ఘకాలిక డ్రైనేజి సమస్యను కూడా పరిశీలించారు. ఈ సమస్యలన్నీ సత్వరమే పరిశీలించి వాటిపై వారం రోజుల్లో నివేదిక, యాక్షన్ టికెన్ రిపోర్ట్ ఇవ్వమని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినట్లు ఎంపిడిఒ తెలిపారు. వర్షకాలం సమీపంచిన తరునంలో పరిసరాల పరిశుభ్రత ప్రజలు అధికారులు దృష్టిపెట్టకపోతే రోగాల బారిన పడతామని ఇది అందరి బాద్యత అని ఎంపిడిఒ అన్నారు.

## టెలివిజన్ ప్రీమియర్‌గా ఊరు పేరు భైరవకోన

అరసవల్లి, జూన్ 26, ప్రభాతవార్త

ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్, ఫాంటసీ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన జూన్ 30, ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో ప్రదర్శన కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఊరు పేరు భైరవకోన సినిమా కథ బసవ పాత్ర మట్టూ తిరుగుతుంది. ప్రధాన నటీనటులు అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు ఊరు పేరు భైరవకోన సిద్ధమైందని విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాల సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య థాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్ పి.రవిశంకర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

## పలాస నియోజకవర్గంను డ్రగ్స్ ఫ్రీగా మార్చాలి

శ్రీకాకుళం, జూన్ 26, ప్రభాతవార్త

పలాస నియోజకవర్గం డ్రగ్స్ ఫ్రీగా మార్చాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అవగాహన కల్పించారు. పలాస మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ ఫ్రీగా మార్చాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నివారణ (నార్కొటిక్స్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ పదార్థాలు, ఎన్డీపీఎస్)పై డీఎస్పీ నాగేశ్వరరెడ్డితో కలిసి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ నియోజకవర్గంలోకి మత్తు పదార్థాలు రాకుండా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న సరిహద్దు మండలాల పరిధిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు వినియోగించే అవకాశం ఉంటుందని, జిల్లాలో కొత్తగా కేసులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత అవసరమన్నారు. మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రతి పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు ఎలా తయారు చేస్తారు. వాటిని వాడితే ఏమవుతుందని దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో వారానికి ఒకటి రెండు సార్లు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో మేజర్ జంక్షన్లు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారులు ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పంటలు సాగు చేస్తే సమాచారం అందించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పని చేసి డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి దొరికితే ఎక్కడి నుంచి తెస్తున్నారు, ఎవరికి సరఫరా చేస్తున్నారు, ఎవరు వాడుతున్నారు లాంటి పూర్తి సమాచారం సేకరిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలు అరికట్టడంపై ప్రభుత్వం గైడ్‌లైన్స్‌ను పాటించాలన్నారు. మత్తు పదార్థాల వాడకం ప్రాంతాలపై దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎవరైనా గంజాయి సాగు చేసిన తమకు సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాల వాడకంపై గ్రామాల్లో పోలీసుల ద్వారా పోస్టర్లు అతికించాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆదేశాల మేరకు జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నా డి అడిక్షన్ సెంటర్‌కు వెళ్లాలని 14500 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏదూరి నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం

కంచిలి, జూన్ 26, ప్రభాతవార్త



మండలంలోని పెద్దం పురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏదూరి నారాయణ కుటుంబానికి స్థానిక ట్రూ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు 10వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు తన ఇద్దరి పిల్లలకు 10వ తరగతి పూర్తయినంత వరకు ప్రతి సంవత్సరం పుస్తకాలు అందించే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంపీయుపి స్కూల్ పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే మంచి చెడులను గుర్తించి భవిష్యత్తుకు పునాది వేయాలి

### జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత

కోటబొమ్మాళి, జూన్ 26, ప్రభాతవార్త



విద్యార్థి దశలోనే మంచి చెడులు నిర్ణయించుకుని భవిష్యత్తుకు పునాదులు వేయాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవ సంఘం ఆధ్వర్యంలో వంశధార విద్యా సంస్థల విద్యార్థులకు అవగాహన సదస్సు, న్యాయవిజ్ఞాన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఇంటర్మీడియెట్, డిగ్రీస్థాయిలో మంచి ఆలోచన విధానాన్ని రూపొందించుకోవడం ద్వారా వారి భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవచ్చని, అదే విధంగా డ్రగ్స్ అనగా మాదక ద్రవ్యాలు ఏ మందులైన ఎకు ౖవ శాతం తీసుకున్న మాదక ద్రవ్యాలే అవుతాయని గంజాయి లేదా హెరాయిన్ వంటివే కాకుండా ఎటువంటి మత్తు పదార్థాలను స్వీకరించకూడదని, కొంత మంది దాన్ని వ్యసనంగా కొంత మంది ఆనందం కోసమని లేదా క్షణికానందం కోసమని లేదా రకరకాల పరిస్థితులను తట్టుకోలేక ఇటువంటి వ్యసనాలకు లోబడతారని, ఇటువంటి పరిస్థితులకు లోబడకూడదని, అదే విధంగా ఎవరైనా ఇటువంటి మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేయడం కూడా నేరమని ఆమె తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎమైనా ప్యాకెట్లు గానీ డబ్బాలు గాని ఇంకొకరికి ఇమ్మని ఇచ్చినప్పుడు విద్యార్థులు వాటిని పుచ్చుకోకూడదని అటువంటి వాటిల్లో మాదక ద్రవ్యాలు లేదా మత్తు పదార్థాలు ఉండవచ్చని తద్వారా విద్యార్థుల భవిష్యత్తు పాడవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాది వెలమల అప్పలనాయుడు, కళాశాల డైరెక్టర్ సిహెచ్.అనిరుద్ధుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డుకిరువైపులా పెరిగిన ముళ్లపొదలతో వాహనదారులకు ఇబ్బందులు

ఆముదాలవలస, జూన్ 26, ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండ లంలో పురు షోత్తపురం గ్రామం నుంచి రొట్ట వలస గ్రామానికి వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారికి ఇరువైపులా ముళ్ల పొదలు ఏపుగా పెరగడంతో ప్రయా ణీకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. రహదారి మలుపుల వద్ద ముళ్ల పొదల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు కిరువైపులా ముళ్లపొదలను తొల గించడానికి ఆర్‌అండ్‌బి శాఖ తగు నివారణ చర్యలు చేపట్టాల్సినా అవేవీ పట్టించు కోవడం లేదని ప్రయా ణీకులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే ఈ రహదారి పరిస్థితి గురించి ఆర్‌అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదే మార్గంలో గత ఏడాది రహదారి మలుపు వద్ద వాహ నాలు కనిపించకపోడంతో స్కూలు బస్సు ప్రమాదానికి గురైంది. ఈప్రమాదం జరిగి ఏడాది గడుస్తున్నా ఆర అండ్‌బి అధికారులకు చలనం లేకుండా పోయింది. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా నివా రించాలంటే తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ రహదారి మార్గాన పురుషో త్తపురం, అలమాజీపేట, పాలవలస, పెద్దవెంకటాపురం, చిన్న వెంకటాపురం, రావివలస, పెద్ద పాలెం, చిన్నపాలెం, ఉండవలస గ్రామాలకు చెందిన ప్రయాణీకులు నిత్యం ప్రయాణీలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించి ప్రయాణీకులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో

## స్వర్ణభారతి విద్యార్థుల ప్రతిభ

ఇచ్ఛాపురం, జూన్ 26, ప్రభాతవార్త



ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్వర్ణభారతి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాల స్నేహ ఎంపీసీలో 465 మార్కులు సాధించారు. అంకిత నంద బైపీసీలో 434 మార్కులు సాధించారు. అన్వేష్ త్రిపాఠి 463, పి.శ్రావణ్ కుమార్ 461, పి.లావణ్య 460 సాధించారు. విద్యార్థులను విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ఏఓ చాట్ల రాముడ్డి, కోఆర్డినేటర్ చాట్ల నీలిమ, ప్రిన్సిపాల్ జయప్రకాష్ అభినందించారు.

## రుణాలన్నింటికి డాక్యుమెంటేషన్ తప్పనిసరి

### ఏరియా కో-ఆర్డినేటర్ రవికుమార్

ఆముదాలవలస, జూన్ 26, ప్రభాతవార్త



మహిళా స్వయం శక్తి సంఘాలకు గ్రామ సంఘాల ద్వారా ఇప్పిస్తున్న అన్ని రకాల రుణాలకు కూడా మైక్రో క్రెడిట్ ప్లాన్‌తో సహా సరైన డాక్యుమెంటేషన్ ఉండేటట్లు చూడాలని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ పి.రవి కుమార్ సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ సంఘాల ద్వారా అందిస్తున్న సిఐఎఫ్ రుణాలకు శ్రీనిధి, ఉన్నతి రునాలకు సభ్యురాలి సంఘం, వారి వివరాలతో డాక్యుమెంటేషన్ తయారు చేసి మండల సమాఖ్యలో భద్రపర్చాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపిఎం పైడి కూర్మారావుతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, లీగల్ కోఆర్డినేటర్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు పంపించే విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ఆముదాలవలస, జూన్ 26, ప్రభాతవార్త



వివిధ పాఠశాలలో ఆటోల్లో వెళ్తున్న విద్యార్థుల పట్ల తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వాయునందన్ దివాకర్ అన్నారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాల ల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆటోలు నడుపుతున్న డ్రైవర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆటో డ్రైవర్ మంచివాడా లేదా వారి ప్రవర్తనపై దృష్టి పెట్టాలని అన్నారు. ఆటోలో విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించరాదని అన్నారు. వెనుక కూర్చోబెట్టరాదని అలాంటి వారిపై పోలీసులు నిఘా పెంచి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థినిలకు చదువుల నిమిత్తం ఆటోలు పెట్టుకుంటున్నారని అలాంటి వారిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైవర్ ఎలాంటివాడు వయస్సు అన్నీ తెలుసుకుని ఆటో డ్రైవర్లను ఎంపిక చేసుకోవాలని అన్నారు. పరిమితికి మించి పిల్లలను ఎక్కిస్తే అలాంటి వారిప చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు హెచ్చరించారు. పాఠశాలలో పునఃప్రారంభమయ్యాయి కాబట్టి విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## పశువులకు గొంతు, జబ్బవాపు నివారణ టీకాలు తప్పనిసరి

కోటబొమ్మాళి, జూన్ 26, ప్రభాతవార్త



పశువులకు వర్షాకాలం ఎక్కువ గా వ్యాప్తి చెందే గొంతు, జబ్బవాపు వ్యాధికి పాడి రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నివారణ టీకాలు తప్పనిసరిగా పశువులకు కేటాయించాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండ లంలోని ఊడికలపాడు, సాలిపేట గ్రామాల్లో ఉచితంగా గొంతువాపు మరియు జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలను 213 పశువులకు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవ్వడంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ వ్యాధి నివారణ టీకాలు మండలంలో వేయడం జరుగుతుందని కావున రైతులందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. చూడి చివరి మాసాలలో ఉన్న పశువులకు మరియు మూడు మాసాలోపు దూడలకు గాను ఈ టీకాలు వేయకూడదన్నారు. మిగిలిన అన్ని పశువులకు వేయవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రజ్ఞ చైతన్య, జెవిఓ లక్ష్మినరసమ్మ, ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు.

## రాజాం ప్రభుత్వ ఐటిఐలో మెగా జాబ్‌మేళా

రాంబిల్లి, జూన్ 26, ప్రభాతవార్త

రాజాం ప్రభుత్వ ఐటిఐలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బండారు భాస్కరరావు తెలిపారు. ఈ జాబ్‌మేళాలలో 6 కంపెనీలు పాల్గొంటున్నాయని, ఈ జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఐటిఐ డిప్లొమో, డిగ్రీ పూర్తి చేసి ఉండాలని 18 నుంచి 28 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు 14వేలు నుంచి 17వేలు రూపాయలు వేతనంతో పాటు ఇతర అలవెన్సులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లుతో స్థానిక ప్రభుత్వ ఐటిఐలో జరిగే జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 8121450657, 9573574643 నెంబర్లుకు ఫోన్ చేసి సంప్రదించాలని తెలిపారు.

## జెసిఐ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు

ఇచ్ఛాపురం, జూన్ 26, ప్రభాతవార్త



స్థానిక జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నాలుగు చోట్ల ఫస్ట్‌ఎయిడ్ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ఎలక్ట్రికల్ ఆఫీస్, రవీంద్రభారతి స్కూల్‌లో వీటిని ఏర్పాటు చేశారు. స్థానిక కిషోర్ మెడికల్ స్టోర్ మూడు ఫస్ట్‌ఎయిడ్ బాక్స్‌లను, రామకృష్ణ మెడికల్ స్టోర్ ఒక ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో షన్ముఖరావు, పవన్‌కుమార్, ఢిల్లేష్, స్వరూప్‌కుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్‌లో మిగిలిన సీట్లు భర్తీకి సిద్ధం

బూర్జ, జూన్ 26, ప్రభాతవార్త

బూర్జ మండలం ఓవిపేట ఆదర్శపాఠశాలలో 7, 8, 9 తరగతుల్లో మిగిలి ఉన్న రెండేసి సీట్లు భర్తీ కోసం ఈ నెల 27వ తేదీ వరకు ధరఖాస్తులు స్వీకరించబడతాయని ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 29వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రవేశ పరీక్షకు మోడల్ స్కూల్‌కి హాజరు కావాలని ప్రతి విద్యార్థి ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికేట్ తీసుకు రావాలని ఆయన కోరారు.

## మేఘవరం హెచరీ ఆక్రమణలు తొలగించండి

### తహాశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన తెదేపా నాయకుడు

సంతబొమ్మాళి, జూన్ 26, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మేఘవరంలో ప్రభుత్వ భూమలు ఆక్రమించుకుని అక్రమంగా నిర్వహిస్తున్న హెచరీపై దర్యాప్తు జరిపి చర్యలు చేపట్టాలని మేఘవరం పంచాయతీకి చెందిన తెదేపా నాయకలు సూరాడ ధనరాజు మంగళవారం తహాశీల్దార్ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. హెచరీకి సొంత భూమి కొంత ఉన్నా చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమి, అటవీ భూమలు హెచరీ యాజమాన్యం ఆక్రమించి అక్రమంగా రొయ్యపిల్లల వ్యాపారం నిర్వహిస్తున్నారని తహాశీల్దార్‌కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. ఈ హెచరీ రొయ్య పిల్లలు పెంపకం కోసం అటవీ భూములు మీదుగా సముద్రం నీటిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ హెచరీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని తహాశీల్దార్‌ను కోరారు.

## మద్యం మత్తులో కొట్లాట

సంతకవిటి/రాజాం, జూన్ 26, ప్రభాతవార్త



మంగళవారం రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో రాజాం పట్టణంలో గల గొల్లవీధిలో గ్రామస్తుల యొక్క ఫంక్షన్ నిమిత్తం శ్రీకాకుళంలోని గుజరాతీపేట నుంచి కొంతమంది యువకులు రాగా అక్కడికి వచ్చిన గౌతమ్, గొల్లవీధిలోని స్నేహితులతో కలిసి సంతకవిటి మండలం డొంకలమిల్లు వద్దకు వెళ్లగా అక్కడ అప్పటికే బార్ దగ్గరల్లో మద్యం మత్తులో ఉన్న కుప్పిలి నవీన్ మరియు అతని స్నేహితులు శ్రీకాకుళం నుంచి వచ్చిన గౌతమ్ మరియు గొల్లవీధి గ్రామస్తులతో మద్యం మత్తులో గొడవ పడగా గొల్లవీధి గ్రామస్తులు పారిపోయిన తర్వాత సదరు గౌతమ్‌ను కుప్పిలి నవీన్ మరియు అతని స్నేహితులు అతడి హోండా డియో స్కూటీతో పాటు గురవాం గ్రామ శివారులో కొర్లాం జంక్షన్ వద్దకు బలవంతంగా తీసుకుని వెళ్లి కర్రలతో, బెల్టుతో కుప్పిలి నవీన్ మరియు స్నేహితులు గౌతమ్‌ను శరీరంపై కొట్టగా పలుచోట్ల రక్తగాయాలయ్యాయి. పిమ్మట పోలీసులకు సమాచారం రాగా పోలీస్ వారు అక్కడికి వెళ్లగా సదరు గౌతమ్‌ను రోడ్డుపై వదిలి వేయగా తన స్నేహితుడు సహాయంతో రాజాం కేర్ ఆసుపత్రిలో చికిత్స కోసం జాయిన్ చేసి బాధితుడు యొక్క ఫిర్యాదు మేరకు సంతకవిటి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకాకుళం వార్త



## చిన్న తుంగాం సచివాలయం సందర్శించిన డిఎల్‌పిఓ

సంతబొమ్మాళి, జూన్ 26, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో గల చిన్నతుంగాం గ్రామ పంచాయతీలో టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ బుధవారం సందర్శించారు. స్థానిక సర్పంచ్ శిమ్మ గోవిందరావు అధ్యక్షతన ముందుగా సచివాలయంను సంద ర్శించి, సిబ్బంది హాజరు పరిశీలిం చారు. తదుపరి చిన్నతుంగాం, తాళ్లవలస, కాపు గోదాయవలస పం చాయతీల రికార్డుల తనిఖీ చేశారు. అనంతరం గ్రామాల్లో గల ఆరోగ్య అవగాహన సర్వే సచివాలయం సిబ్బంది ద్వారా చేస్తున్న సర్వేపై పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీలో త్రాగునీటి వసతి పరి శీలించారు. చిన్నతుంగాం, కృష్ణచంద్రపురం, తాళ్లవలసలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ కార్యక్రమం పరి శీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎ.గోపాలరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, తాళ్లవలస, కె.జి.వలస పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చాలీచాలని పంచాయితీ కొళాయి నీళ్లు... స్పందించని అధికారులు

### పేటలో చోద్యం చూస్తున్న పంచాయితీ అధికారులు

నరసన్నపేట, జూన్ 26, ప్రభాతవార్త



స్థానిక గాంధీనగర్ వాసులు త్రాగునీటి సమస్యతో అరకొర కొళాయి నీళ్లతో చాలా అవస్థలు పడుతున్నామని, పలుమార్లు ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా కంటి తుడుపు చర్యలు కూడా లేవని గాంధీనగర్ వాసులు మరోకమారు లిఖితపూర్వకంగా పంచాయతీ ఈఓను కలిసి తమ సమస్యను తీర్చాలని విజ్ఞప్తిని అందజేశారు. కొళాయి బిల్లులు సక్రమంగా వసూలు చేసే వీధికి కొళాయి నీటి అవస్థలు రావడం, అధికారులు స్పందించకపోవడం చూసి వాపోతున్నారు. ఉచిత కొళాయిల పేరుతో ఇంటింటికి కనెక్షన్లు ఇచ్చిన నుంచి కొళాయి నీటి నిర్వహణను అధికారులు గాలికి వదిలేశారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి గాంధీనగర్ యొక్క తాగునీటి కష్టాలను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని దీనికై ఈఓ స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

### ఎంఈఓలు అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్

కోటబొమ్మాళి, జూన్ 26, ప్రభాతవార్త




బడిబయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలని బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని మండల విద్యా శాఖాధి కారులు ఎస్. అప్పల రాజు, ఎల్.వి. ప్రతాప్‌లు అన్నారు. ప్రభుత్వం బాలల భవిష్యత్తు కోసం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బిసి కాలనీ) ఉపాధ్యాయులు, స్థానిక కెజిబివి పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రభుత్వం నేను బడికి పోతా అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని 6-14 ఏళ్ల పిల్లలందరూ బడుల్లోనే ఉండాలని, డ్రాపౌట్ పిల్లలను తిరిగి స్కూళ్లలో చేర్పించాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ద్వారా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని ఇందుకు తల్లిదండ్రులందరూ సహకరించాలని కోరారు. బడి బయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని మనబడి చదువుల గుడి కావాలని, తదితర నినాదాలతో ఆ ప్రాంతమంతా ర్యాలీ నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బి.సి) ప్రధానోపాధ్యాఉయలు హెచ్.ఆనందరావు, కెజిబివి ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రశాంతి, సిఆర్‌ఎంటిలు, పిఐటిలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
మహారాణిపేట బ్రాంచ్
డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020
ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ వరలక్ష్మి మోడర్న్ రైస్ మిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీమతి ఇజ్జు వరలక్ష్మి, భర్త. శ్రీ రాజ గోపాల రావు, సర్వే నెం.37, దుర్గా గుడి దగ్గర, మెయిన్ రోడ్డు, లావేరు, శ్రీకాకుళం-532407.
2) శ్రీమతి ఇజ్జు వరలక్ష్మి, భర్త. శ్రీ రాజ గోపాల్ రావు, 1-62, లావేరు పెద్ద వీధి, గోవిందపురం, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532407.
హామీదారులు : 1) శ్రీమతి లంకపల్లి ఉమామహేశ్వరి, తండ్రి. శ్రీ గోవింద రావు, డి.నెం.2-121, పెద్ద వీధి, లావేరు, శ్రీకాకుళం-532407.
2) శ్రీ ఇజ్జు పృధ్వి రాజ్, తండ్రి. శ్రీ రాజ గోపాల్ రావు, డి.నెం.1-62, పెద్ద వీధి, గోవిందపురం, లావేరు మండలం, శ్రీకాకుళం-532407.

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్ విశాఖపట్నం నుండి మంజూరు చేయబడిన వర్కింగ్ క్యాపిటల్ ఖాతా నెం.75550500000384 & టర్మ్‌లోన్ ఖాతానెంలు.75550600001307, 75550600001013, 75550600002848.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.21.05.2024 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.03.05.2024 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము రూ.75,82,435.73 పై (అక్షరాల డెబ్బై ఐదు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల ముప్పై ఐదు రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే) మీరు చెల్లింపు చేయు తేది వరకుపైన పేరా 1లో పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తుల వివరములు

ప్రాథమిక ఆస్తి : ఆం.ప్ర, శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, లావేరు గ్రామం నందు సర్వే నెం.37/3 వద్ద గల 2032.80 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్లాబ్డ్ రూమ్ 344.43 చ॥అ॥లు, ఎసిసి రూఫ్ బాల్కనీ : 980.40 చ॥అ॥లు, ఎసిసి రైస్ మిల్ గోడౌన్ 4796.09 చ॥అ॥లుతో గల మిషనరీ మరియు ప్లాంట్, పుస్తక ఋణములు, నిల్వలు తనఖా ఉంచబడినవి.
కొలేటరల్ ఆస్తి : మొత్తం భూమి మరియు భవనం ఇప్పటికే ఉన్న మరియు / లేదా దాని పై ఈజిమెంటరీ మరియు సులభంగా నిర్మించబడినవి దిగువ చూపబడిన ఎ-షెడ్యూల్ నందు చూపబడినవి.
షెడ్యూల్-ఎ : ఆం.ప్ర, శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, లావేరు గ్రామం వద్ద గల సర్వే నెం.37/3 నందు విస్తీర్ణం 2032.80 చ॥గ॥లులోని స్లాబ్డ్ రూమ్ 344.43 చ॥అ॥లు, ఎసిసి రూఫ్ బాల్కనీ 980.40 చ॥అ॥లు, ఎసిసి రైస్ మిల్ గోడౌన్ 4796.09 చ॥అ॥లు శ్రీమతి ఇజ్జు వరలక్ష్మి గారికి చెందినది. స్థలం హద్దులు : ఉత్తరం : రాస్తా, దక్షిణం : లంకపల్లి సత్యం గారి భూమి, తూర్పు : ఇనకోటి చిన్న గారి భూమి, పడమర : రాస్తా.

తేది : 26.06.2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

27-6pg10exHMNWJQE.qxd OK:27-6pg10exHMNWJQE.qxd 1/1/02 6:02 AM Page 1



# పాక్‌తో భారత్ ఢీ

## జులై 19న రెంటి మధ్య తొలి పోరు
## 26న సెమీ ఫైనల్స్
## 28న ఫైనల్ మ్యాచ్
## మహిళల టి 20 ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ విడుదల



**ఢిల్లీ:** చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ మహిళా జట్టు తొలిసారి తలపడనుంది. మహిళల టీ 20 ఆసియా కప్ టోర్నీ టైటిల్ మ్యాచ్‌ల్లో భాగంగా పాక్, భారతన మధ్య పోరు జరగనుంది. ఈ మ్యాచ్‌తో డిఫెండింగ్ ఛాంపియన్ భారత మహిళల జట్టు ఆసియా కప్ టీ 20 టైటిల్ వేటను ఆరంభించనుంది. దీనికి సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. జూలై 19వ తేదీ నుండి 28వ తేదీ వరకూ శ్రీలంకలోని దంబుల్లా నగరంలో ఈ టోర్నీ జగరనుంది. ఈ టోర్నీలో మొత్తం 8 దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో భారత్, పాకిస్తాన్, యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్, నేపాల్, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, మలేషియా జట్లు ఉన్నాయి. జూలై 19వ తేదీన పాకిస్థాన్‌తో మ్యాచ్ అనంతరం భారత్ జట్టు 21వ తేదీన యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్‌తో, 23వ తేదీన నేపాల్‌తో ఆడతాయి. రెండు గ్రూప్‌ల్లో తొలి రెండు స్తానాల్లో నిలిచిన జట్టు సెమీ ఫైనల్‌కు చేరతాయి. ఈ టోర్నీలో భాగంగా జూలై 19వ తేదీన ఇండియా-పాకిస్థాన్ మధ్య రాత్రి 7 గంటలకు తొలిపోరు ప్రారంభం కానుండగా, 20వ తేదీన మలేషియా-థాయల్‌లాండ్ మధ్య రెండో మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు, 20వ తేదీన శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య రాత్రి 7 గంటలకు, 21న ఇండియా-యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్‌తో మధ్యాహ్నం 2 గంటలకు, అదే రోజు రాత్రి 7 గంటలకు పాకిస్థాన్-నేపాల్ మధ్య, 22వ తేదీన శ్రీలంక-మలేషియా మధ్య మధ్యాహ్నం 2 గంటలకు, రాత్రి 7 గంటలకు బంగ్లాదేవ్-థాయ్‌లాండ్ మధ్య, 23వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పాకిస్థాన్-యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్ మధ్య, రాత్రి 7 గంటలకు ఇండియా-నేపాల్ మధ్య, 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బంగ్లాదేశ్-మలేషియా మధ్య, రాత్రి 7 గంటలకు శ్రీలంక-థాయ్‌లాండ్ మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సెమీఫైనల్-1, రాత్రి 7 గంటలకు సెమీ ఫైనల్-2 జరుగనుండగా, 28వ తేదీ రాత్రి 7 గంటలకు ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

# సెంచరీలు లేని టి 20

### ఈ సీజన్‌లో బౌలర్లదే ఆధిపత్యం
### నిస్సాహాయంగా బ్యాటర్లు
### గత వరల్డ్ కప్పుల్లో శతకాలు నమోదు



**ఢిల్లీ:** ఈ ఏడాది ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ బ్యాటర్లు ఎవరూ సెంచరీలు చేయలేకపోయారు. ఇంకో మూడు మ్యాచ్‌లతో ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9 ముగియనుంది. ఈ నెల 29న బార్బడోస్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్‌తో విశ్వ విజేత ఎవరో తేలిపోనుంది. సాధారణంగా టీ 20 అనగానే బ్యాటర్ల ఆధిపత్యం కనిపిస్తుంది. కానీ ఈ ఎడిషన్‌లో బ్యాటర్ల ఆధిపత్యం ఎక్కడా కనిపించడం లేదు. కేవలం బౌలర్లదే పై చేయి అయింది. ఇప్పటి వరకూ వరకూ ఒక్క బ్యాటరు కూడా సెంచరీ చేయలేదంటే ఈ వరల్డ్ కప్ టోర్నీలో బ్యాటర్ల నిస్సాహాయత ఏపాటిదో అర్థమవుతోంది. అసలు ఈ ఎడిషనల్‌లో ఎవరైనా ఒక్క సెంచరీ అయినా కొడతారా అనేదానిపై ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. గతంలో జరిగిన ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో పలువురు బ్యాటర్లు శతకాలు నమోదు చేశారు. 2007లో తొలిసారి జరిగిన టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో 117 పరుగులతో మొదటి సెంచరీని బ్యాట్స్‌మెన్ క్రిస్ గేల్ నమోదు చేశాడు. ఈ టోర్నీ మొత్తంగా 2 మ్యాచ్‌ల్లో 117 పరుగులు చేసి టీ ప్రపంచ కప్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా రికార్డుకెక్కాడు. అలాగే 2009లో జరిగిన రెండో ఎడిషన్‌లో ఏ బ్యాట్స్‌మెన్ కూడా సెంచరీ చేయలేదు. కేవలం 96 పరుగులు చసి అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా శ్రీలంకకు చెందిన దిల్షాన్ ఉన్నాడు. 2010 మూడో ఎడిషనల్‌లో భారత్ ప్లేయర్ సురేశ్ రైనా 101 పరుగులు, శ్రీలంక ఓపెనర్ మహేల జయవర్ధనే 100 పరుగులతో సెంచరీ చేశారు. ఇక 2012 నాల్గవ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బ్రెండన్ మెక్లమ్ 123 పరుగులతో శతకం బాదాడు. 2014 వరల్డ్ కప్‌లో 5వ ఎడిషనల్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ అలెక్స్ హెల్స్ 116 పరుగులు, పాకిస్థాన్ ప్లేయర్ షాజాద్ అహ్మద్ 111 పరుగులతో సెంచరీ చేశారు. 2016, 6వ ఎడిషన్‌లో బంగ్లాదేవ్‌కు చెందిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ 103 పరుగులు, వెస్టిండీస్ ఓపెనర్ క్రిస్ గేల్ 100 పరుగులు బాదారు. 2021లో జరిగిన 7వ ఎడిషన్ వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ కెప్టెన్, వికెట్ కీపర్ జోస్ బట్లర్ 101 పరుగులు చేసి సెంచరీ కొట్టాడు. ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2022, ఎడిషన్ 8లో న్యూజిలాండ్‌కు చెందిన గ్లెన్ ఫిలిఫ్స్ 104 పరుగులు చేసి సెంచరీ బాదాడు. అయితే ఈ 9వ ఎడిషన్‌లో ఇప్పటి వరకూ ఏ బ్యాటర్ కూడా సెంచరీ చేయ లేదు. ఇంకా ఈ ఎడిషన్‌లో మిగిలి ఉన్న 3 మ్యాచ్‌ల్లో అయినా ఒక్కరైనా సెంచరీ చేస్తారేమో వేచి చూడాల్సిందే.



## వన్డే బ్యాటింగ్స్‌లో టాప్ 10లో మంధాన, హార్మన్ ప్రీత్

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే బ్యాటింగ్ రాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ స్టార్ స్మృతి మంధాన, హార్మన్ ప్రీత్ కౌర్ టాప్-10లో ఉన్నారు. గత వారం మూడో స్థానంలో ఉన్న స్మృతి ఒక స్థానం పడిపోయి నాలుగో ర్యాంక్‌లో నిలువగా, హార్మన్ ప్రీత్ రెండు స్థానాలు ఎగబాకి తొమ్మిదో ర్యాంక్‌కు చేరుకుంది. కాగా అగ్రస్థానంలో ఇంగ్లండ్‌కు చెందిన నటాలీ స్కివర్ బ్రంట్ 772 రేటింగ్‌లో కొనసాగుతోంది. రెండో స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన లారా వోల్వార్ట్ 756 రేటింగ్‌తో, మూడో స్థానంలో శ్రీలంకు చెందిన చమారీ ఆటపట్టు 755 రేటింగ్‌తోను, 738 రేటింగ్‌తో ఇండియ బ్యాటర్ స్మృతి మంధాన నాల్గవ స్థానంలో, 704 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన బెత్ మూనీ 5వ స్థానంలో, 689 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన ఇలేసే ప్రే 6వ స్థానంలో, 683 రేటింగ్‌తో దక్షిణాఫ్రికాకు చెందిన మారిజానే కాప్ 7వ స్థానంలో, 663 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన అల్సా హెలే 8వ స్థానంలో, 648 రేటింగ్‌తో ఇండియాకు చెందిన హార్మన్ ప్రీత్ కౌర్ 9వ స్థానంలో, 647 రేటింగ్‌తో వెస్టిండీస్‌కు చెందని హెలే మాథ్యూస్ 10 స్థానంలో ఉన్నారు.




## ఆసియా ఛాంపియన్‌కు భారత్ జట్టు ఖరారు

**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్-2024 టోర్నీలో ఆడేందుకు భారత్ తన జట్టును ఎంపిక చేసింది. ఈ నెల 28వ తేదీ నుండి ఇండోనేషియా వేదికగా ఈ బ్యాడ్మింటన్ టోర్నీలు జరుగనున్నాయి. దీనికి సంబంధించి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తన జట్టును ప్రకటించింది. సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి 18 మందితో కూడిన జట్టును వెల్లడించింది. సీనియర్ షట్లర్ తన్వి శర్మ ఈ జట్టుకు నాయకత్వం వహించనుంది. సింగిల్స్‌లో ప్రణయ్ శెట్టిగార్, అలీషా నాయకర్, ధ్రువ్ నెగి, నవ్య కందేరీలపై అంచనాలు ఉన్నాయి. ఈ టోర్నీలో మిక్స్‌డ్ టీమ్ కేటగిరిలో భారత్ ఆతిథ్య ఇండోనేషియా, వియత్నాం, ఫిలిఫ్పీన్స్ జట్లతో కలిసి గ్రూప్-సిలో ఉంది. తొలి మ్యాచ్‌లో వియత్నాంతో భారత్ షట్లర్లు తలపడనున్నారు. టీమ్ ఈవెంట్ తర్వాత వ్యక్తిగత ఈవెంట్ ప్రారంభం కానుంది. అసోసియేషన్ ప్రకటించిన జట్లలో గర్ల్స్ సింగిల్స్ టీమ్‌లో తన్వి శర్మ, నవ్య, అలీషా నాయక్, ఆదర్శని శ్రీ, మిక్స్‌డ్ డబుల్స్‌లో భార్గవ్ రామ్-వెన్నెల, వంశ్ దేవ్-శ్రావణి, బాయ్స్ సింగిల్స్‌లో ప్రణయ్, ధ్రువ్, రౌనక్ చౌహాన్, ప్రణవ్ రామ్, బాయ్స్ డబుల్స్‌లో అర్ష్ మహ్మద్-సంస్కర్ సరస్వత్, భార్గవ్ రామ్-విశ్వ తేజ ఉన్నారు.

## దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు భారత్ రెడీ



**ఢిల్లీ:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో మహిళల వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ మహిళా జట్టు మరో మ్యాచ్ కోసం రెడీ అవుతోంది. అదే జట్టుతో ఏకైక టెస్ట్‌మ్యాచ్‌కోసం సిద్ధమవుతోంది. ఈ చారిత్రా త్మక టెస్టు మ్యాచ్ భారత్-దక్షిణాఫ్రికా మహిళల మధ్య ఈ నెల 28వ తేదీన చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదిక కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్-దక్షిణాఫ్రికా మ్యాచ్‌ను వీక్షించేందుకు ఫ్యాన్స్‌కు ఉచితంగా ఎంట్రీ ఇవ్వనుంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. మహిళా క్రికెట్ పట్ల ఆదరణ పెంచేందుకు ఈ నిర్ణం తీసుకున్నట్లు తెలిపింది. అదే విధంగా దక్షిణాఫ్రికా-భారత్ మహిళా జట్ల మధ్య మూడు టీ 20ల సిరీస్ కూడా ఇదే వేదికలో జరగనుంది. ఈ సిరీస్ జూలై 1 నుండి ప్రారంభం కానుంది.

# టోల్ వసూళ్లపై గడ్కరీ కీలక వ్యాఖ్యలు..




**న్యూఢిల్లీ, జూన్ 26:** టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్య లు చేశారు. 'మీరు మంచి సేవలు అందించ లేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొ ద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించారు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్ల పై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయ కులుగా మేం ప్రజల ఆగ్రహా నికి గురికావాల్సి వస్తుంది అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద ఆల స్యం కాకుండా చూడాలని నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్లకు సూచించారు. శాటిలైట్ ఆధా రిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవ త్సరంలోనే ప్రారంభించ నున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అనుమతిస్తారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉం టుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సి న అవసరం ఉండదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకు రానున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి 10 వేల కోట్ల రూపాయలు అదనపు ఆదాయం సమకూర నుందని గడ్కరీ తెలిపారు.

## డిఇఇ డెవలప్‌మెంట్ లిస్టింగ్ భేష్

**ముంబై, జూన్ 26:** డిఇఇ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ ఐపిఒ మార్కెట్లో బుధవారం ఎంట్రీ ఇచ్చింది. ఎన్ఎస్ఇలో 67శాతం ప్రీమియం ధర రూ.339 వద్ద అడుగుపెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును రూ.203కి విక్రయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దర ఖాస్తులో షేర్లను పొందిన వ్యక్తులు బుధవారం లిస్టింగ్‌తో భారీ లాభాలను అందుకున్నారు. ఇదే క్రమంలో డిఇఇ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ షేర్లు బిఎస్ఇలో ఒక్కోటి 60.10 శాతం ప్రీమియం రేటు రూ.325 వద్ద జాబితా చేయబడ్డాయి. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో కంపెనీ షేర్లు మరో 7శాతానికిపైగా పెరిగి రూ.365.70కి చేరుకున్నాయి. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం జూన్ 19న ప్రారంభమై జూన్ 21న ముగిసింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా 418.01 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి 1988లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా పైపింగ్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశంలో 7 తయారీ యూనిట్లున్నాయి. డిఇఇ




డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ మొత్తం 103.03 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 23.66 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో 149.38 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 206.54రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 73 షేర్లుగా నిర్ణయించింది.

## బిలియనీర్లపై 'సంపద పన్ను'?

**న్యూఢిల్లీ, జూన్ 26:** దేశంలో అత్యంత ధనవంతులపై 'సంపద పన్ను'విధించాలంటే మనం అయితే ఒకే అంటాం. త్వరలో ఈ అంశంపై స్పష్టత రానుంది. వచ్చే నెలలో జి20 కూటమి దేశాల ఆర్థిక మంత్రులు సమావేశం కానున్నారు. అందులో కోటీశ్వరుల ఆదాయంపై విధించే 'సంపద పన్ను'పై చర్చించడానికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జి20 సభ్యదేశాల్లోని 68శాతం మంది సంపద పన్ను ప్రతిపాదనకు మద్దతిస్తున్నారని సర్వేలో వెల్లడైంది. భారత్‌లో ఏకంగా 74శాతం మంది దీనిపై సానుకూలంగా స్పందించారు. ఎర్త్4ఆల్, గ్లోబల్ కామన్స్ అలయన్స్ సంయుక్తంగా ఈ సర్వే నిర్వహించాయి. జి20 సభ్యదేశాల్లోని దాదాపు 22వేల మంది నుంచి అభిప్రాయాలను సేకరించారు. అత్యంత సంపనులపై విధించే ఈ పన్నుకు సంబంధించిన ప్రతిపాదన 2013 నుంచి చర్చలో ఉంది. ప్రస్తుతం జి20 కూటమికి బ్రెజిల్ అధ్యక్షత వహిస్తోంది. ఈ కూటమి సంపద పన్నుపై ఏకాభిప్రాయానికి కృషి చేస్తోంది. జులైలో జరిగే ఆర్థిక మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటన వెలువడేలా ప్రయత్నిస్తోంది. సర్వేలోని వివరాల ప్రకారం, భారతీయుల్లో చాలా మంది వాతావరణ మార్పులు, ప్రకృతి సంరక్షణకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంపన్నులపై విధించే పన్నును అందుకోసం ఉపయోగించాలని సూచిస్తున్నారు. అంతర్జాతీయ సమస్యల్లో కర్బన ఉద్గారాల నివారణకు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు ఈ పన్నును వినియోగించాలని 74శాతం మంది చెప్పారు.




మెరుగైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు ఉపయోగించాలని 76శాతం మంది తెలిపారు. విద్యుదుత్పత్తి, రవాణా, నిర్మాణం, పరిశ్రమలు, ఆహారం ఇలా అన్ని రంగాల్లో మార్పులు చేసేలా సంపద పన్నును వెచ్చించాలని 68శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలో కీలకపాత్ర పోషిసునతన్న ఫ్రెంచ్ ఆర్థికవేత్త గాబ్రియేల్ జక్మాన్ మాట్లాడుతూ, 'సాధారణ ప్రజలతో పోలిస్తే సంపన్నులు చాలా తక్కువ పన్ను చెల్లిస్తారు. సంపద పన్ను వల్ల అంతర్జాతీయంగా ఓ ప్రమాణం ఏర్పడుతుంది. ప్రతి దేశంలోని బిలియనీర్లు తమ సంపదలో కనీసం రెండు శాతం వార్షికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.ఆకలి, ఆర్థిక అసమానతలు, వాతావరణ మార్పులు వంటి సమస్యల పరిష్కారానికి సంపద పన్ను సరైంది అని అభిప్రాయపడ్డారు.

## రెండ్రోజులకే ముగిసిన స్పెక్ట్రమ్ వేలం

**న్యూఢిల్లీ, జూన్ 26:** మొబైల్ వాయిస్ కాల్స్, డేటా కోసం కేంద్రం నిర్వహించిన టెలికం స్పెక్ట్రమ్‌వేలంముగిసింది. మొత్తం రూ.96,238 కోట్ల విలువైన 10 జిహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను వేలానికి ఉం చగా, కేవలం రెండ్రోజు ల్లోనే వేలం ముగిసిం ది. 12శాతం స్పెక్ట్రానికి మాత్రమే బిడ్డిం గులు వచ్చా యి. తొలిరోజు ఐదు రౌండ్ల బిడ్డింగ్‌లో రూ.11,340 విలువైన బిడ్లను టెలి కం కంపెనీలు సమర్పించగా, బుధవారం ఎలాంటి బిడ్లు లేకపోవడంతో ఉదయం 11.30 గంటలకే వేలం ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. జియో, భారతీఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా ఈ వేలంలో పాల్గొన్నాయి. బుధవారం వేలం ముగిసే సమయా నికి కేవలం 140-150 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రానికే బిడ్లు దాఖలై నట్లు తెలుస్తోంది. దీంతో రూ.11వేల కోట్లు మాత్రమే ప్రభు త్వానికి ఆదాయం సమకూరనుంది. 2022లో చివరిసారిగా నిర్వహించిన స్పెక్ట్రమ్ వేలం ఏడు రోజుల పాటు సాగింది. మొత్తం రూ.1.5 లక్షల కోట్ల విలువైన 5జి స్పెక్ట్రమ్‌ను టెలికం కంపెనీలు కొనుగోలు చేశాయి. ఇందులో జియో టాప్ బిడ్డర్‌గా నిలిచింది. సుమారు రూ.88,078 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను ఆ కంపెనీ దక్కిం చుకుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.